ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 130, పేజీలు : 12 వెల : 6.50

మణిపూర్ బిజెపి ఎమ్మెల్యే ఇంటిపై బాంబు దాడి
అక్రమ బొగ్గు గని కూలి ముగ్గురు మృతి
9లో



## అమరావతే ఏకైక రాజధాని

### అధికారంలోకి రాగానే నిర్మాణ పనులు: చంద్రబాబు

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఏకైక రాజధానిగానే కొన సాగుతుందని విషయంలో ఎవ్వరు ఆం దోళన పడనవసంలేదని ఏపీ విపక్షనేత నారా చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం అధికా రంలోకి వస్తోందన్నారు. అధికారం రాగానే రాజధాని నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగిస్తామని స్పష్టం చేసారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఐటీడీపీ కార్యకర్త సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ప్రతి విషయం చాలా విలు వైందన్నారు. ప్రతి ఒక్కరికి వీటిని చేరువ చేయాలని ఐటీడీపీ కార్యకర్తలకు సూచిం చారు. ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను చేర వేసే విధానం మారుతోందన్నారు. ఐ-టీడీపీ ఆర్గనైజేషన్ పనితీరు బాగుందని కితాబిచ్చారు. ఏ సందేశమైనా కార్యక ర్తలకు వెంటనే చేరిపోతుందన్నారు. పార్టీ సభ్యత్వ నమోద కార్యక్రమాన్ని పక డ్బందీగా నిర్వహించారన్నారు. ఐటిడీపీ కృషి వల్ల 21లక్షల మంది సభ్యత్వం నమోదైందని ప్రశంసించారు. ఏ కంటెంట్ ఎవ్వరికి పంపాలో వారికి చేరేలా కృషి చేస్తున్నారన్నారు. 18నుంచి 59యేళ్ళ మహిళలకు ఆడబిడ్డ నిధి ప్రకటించామ న్నారు. అమ్మకు వందనం పథ కం కింద రూ.15000లు ≫2

## మరింత ముందుకు నైరుతి

### మూడు రోజుల పాటు వర్ష సూచన

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుప వనాలు మరింత ముందుకు కదులు తున్నాయి. రాబోయే 12 గంటల్లో దేశం లోని పలు ప్రాంతాల్లోకి రుతుపవనాలు ముందుకు సాగడానికి పరిస్థితులు అను కూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. మరో నాలుగు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ≫2



శుక్రవారం గుంటూరులో అల్ట్రా, టిఫా స్కానింగ్ సేవలను ప్రారంభించిన మంత్రి రజని

## 'ఆరోగ్యశ్రీ' ద్వారా గర్భిణులకు అల్ట్రా స్కానింగ్ ఉచితం

### గుంటూరు నుంచి ప్రారంభించిన ఆరోగ్య మంత్రి రజని

**గుంటూరు, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో గర్భిణీలకు అల్ట్రా, టిఫా స్కానింగ్ సేవలు ఉచితంగా అందిస్తున్నామని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి విడదల రజని అన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చబడిన రెండు అల్ట్రాసౌండ్, ఒక టిఫా స్కాన్ గర్భిణీలకు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని శుక్రవా రం రాష్ట్రవ్యాప్తంగా గుంటూరులోని వేదాంత ఆసుపత్రి నుంచి మంత్రి రజనీ, జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ నివాస్, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హరిం ధర్ ప్రసాద్,ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్‌తో కలిసి ప్రారంభించారు. తొలుత మంత్రి గర్భి ణీలకు, అల్ట్రా,టిఫా స్కానింగ్ సేవలను అధికారికంగా ప్రారంభించారు. స్కానింగ్‌లు చేస్తున్న తీరును దగ్గరుండి పరిశీలించారు.గర్భిణీలతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారికి పౌష్టికాహార కిట్‌లను అం దిం చారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రజని మాట్లాడారు. ఎంతో ఖరీదైన ఈ సేవలను ఇప్పటి వరకు రోగులు డబ్బులు చెల్లించి చేయించుకోవాల్సి ఉండేదని, ఇపుడు ప్రభుత్వమే ఈ ఖర్చును భరి స్తుందని తెలిపారు. యేటా 64వేల మందికిపైగా టిఫా స్కానింగ్ అవసరం ఉంటుందని భావిస్తున్నా మన్నారు.అందుకు దాదాపు రూ.7కోట్లు ఖర్చవుతుందని, ఆ మొత్తాన్ని ఇకపై ప్రభుత్వంమే భరిస్తుందని అన్నారు.. ఈ రాష్ట్రంలో పేద రోగులకుసిఎం జగన్ ఎంతో మేలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలోకాన్పులకు ఆరోగ్యశ్రీ వర్తించేదికాదని, ఇపుడు ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని ≫2

# ఉద్యోగులే కీలకం

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం సంక్షేమ పథకాలను విజ యవంతంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామంటే అందుకు ఉద్యోగులు అం దిస్తున్న సహకారమే కీలకంగా నిలిచిందని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రభుత్వ నిర్వహణలో ఉద్యోగులు భాగస్వాములన్న విషయాన్ని గు ర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వంనుంచి జరగాల్సిన మంచి ఏదైనా ఉద్యో అన్ని పరిస్థితుల్లోను అండగా నిలుస్తున్నారన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అడ్డంకులు లేకుండా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. వారికి ప్రభు త్వం అభినందనలు తెలుపుతుందన్నారు. వారి సమస్యలు పరిష్కరించడం తమ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎన్నికల సమయంలో తాను వాగ్దానం చేసినట్లు ఉద్యోగుల సమస్యలపై పూర్తి దృష్టి పెట్టామన్నారు. సీపీఎస్ పెన్షన్



## వారు ప్రభుత్వంలో భాగస్వాములు

## వారి సహకారంతోనే ప్రజలకు సంక్షేమం

## ఉద్యోగులతో భేటీలో సిఎం జగన్

గులకు చేస్తామన్నారు. ఉద్యోగులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని విశ్వ సించిన ప్రభుత్వం తమదన్నారు.మీ మనసులో కష్టం ఉండకుండా చూడా లన్నదే తమ ఉద్దేశం ఉన్నారు. ప్రతి ఉద్యోగి చిరునవ్వుతో ఉండాలన్నారు. తాడేపల్లిలోని సీఎం జగన్ మజిలీ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ సం ఘాల ప్రతినిధులు ఆయనను కలుసుకున్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యు లరైజేషన్, జీపీఎస్ ప్రకటించడం పట్ల వారు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలి పారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులతో సీఎం జగన్ సమా వేశమయ్యారు.వారితో ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను 60రోజుల్లోగా అమ లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. తమ ప్రభు త్వం అందరి సంక్షేమానికి కృషిస్తోందన్నారు.ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వం కీలక లక్ష్యమన్నారు.ఉద్యోగుల ప్రభుత్వాన్ని విధానం వలన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ పాదయాత్ర సందర్భంలో తాను విన్నానన్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీని ఇచ్చానన్నారు.సీపీఎస్‌ను రద్దు చేస్తే,పాత పెన్షన్ విధానానికి సమాంతరమైన విధానాన్ని అమల చేయాలని భావించామన్నారు.అందుకే పెన్షన్‌తో సహా కొన్ని సమస్యలు పరిష్కారాల కోసం రెండేళ్ళుగా తపన పడ్డామన్నారు.గతంలో ఎవ్వరు కుడా ఈ సమస్యలకు పరిష్కారం చూపిం చడానికి తపనపడ్డ సందర్భాలు లేవన్నారు. ఉద్యోగులకు పరిష్కారం దొర కాలి,అంతే కాకుండా భావితరాలకు కుడా దృష్టిలో ఉంచుకుని ఆ పరిష్కారం ఉండాలనుకున్నామన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకుని జీపీఎస్ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల జీవన ప్రమాణాలను కుడా నిలబెట్టేదిగా జీపీఎస్‌ను రూపొందిం చా మన్నారు. 62 యేళ్ళకు రిటైర్ అయితే 82 యేళ్లలో కూడా అదే ≫2

# విద్యార్థులపైనే దేశభవిష్యత్

### టెక్నాలజీకి అనుగుణంగా ముందున్న సవాళ్లను అధిగమించాలి

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపు



శుక్రవారం గుంటూరు ఆర్వీఆర్ అండ్ జెసి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**గుంటూరు విద్య, జూన్9, ప్రభాతవార్త:** దేశ భవి ష్యత్ విద్యార్థుల మీదనే ఆధారపడి ఉందని, అం దుకు విద్యార్థులు మారుతున్న టెక్నాలజీకి అను గుణంగా తమ ముందున్న సవాళ్లను అధిగమిం చాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనా యుడు అన్నారు. శుక్రవారం ఆర్‌విఆర్ అండ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కళాశాల 8వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పాల్గొన్నారు. కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయ పాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, అంకుర పరి శ్రమల స్థాపనలో ప్రపంచంలోనే భారతదేశం 3వ స్థానంలో నిలవటం ఆనందదాయక మ న్నారు. ప్రథమ స్థానానికి చేరే విధంగా విద్యా ర్థులు కృషిచేయాలన్నారు. ప్రపంచం వేగంగా ముందుకు దూసుకుపోతున్న తరుణంలో భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటే విధంగా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిం చాలన్నారు. విద్యార్థులు మాతృభాషను ≫2

## వివేకానంద రెడ్డి హత్య కేసు

## భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి సిబిఐ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు సిబిఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత ఏప్రిల్ నెల 16వ తేదీన భాస్కర్ రెడ్డిని సిబిఐ అధి కారులు కడపలో అరెస్టు చేయడం తెలిసిందే. అంతకు ముందు పలుమార్లు ఆయనను సిబిఐ విచారించడం విదితమే. అప్పటి నుంచి చం చల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా వున్న భాస్కర్ రెడ్డి వివేకా హత్య కేసులో ఏ7గా వున్నారు. విచారణ తరువాత భాస్కర్ రెడ్డిని ఎ8గా మా ర్చారు. అయితే తనను అకారణంగా సిబిఐ అరెస్టు చేసిందని, తన ఆరోగ్య కారణాల రీత్యా బెయిల్ మంజూరు చేయాలని భాస్కర్ రెడ్డి గత వారం సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే భాస్కర్ రెడ్డి బెయిల్ పిటి షన్‌ను సిబిఐ తరపు న్యాయవాదులు విబేధించారు. ఈ కేసు లో భాస్కర్ రెడ్డి కీలక నిందితుడని, ఆయనకు అన్ని విషయాలు తెలుసునని, కేసు విచారణ కీలకదశలో వున్న తరుణంలో భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇవ్వడం మంచిది కాదని, ఒకవేళ బెయి ల్ లభిస్తే సాక్ష్యాలు తారుమారయ్యే ప్రమాదం వుందని సిబిఐ తరపు న్యాయవాదులు వా దించారు. ఇదే అభిప్రాయాన్ని వివేకా తనయ డాక్టర్ సునీతారెడ్డి తరపు న్యాయవాదులు కూడా వెల్లడించారు. దీనిపై భాస్కర్ రెడ్డి, సిబిఐ, సునీతా రెడ్డి తరపు న్యాయ వాదుల వాదనలు గత వారం విన్న సిబిఐ కోర్టు తీర్పును శుక్రవా రానికి వాయిదా వేయడం తెలిసిందే. కాగా భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై తీర్పు విష యమై శుక్రవారం ఉదయం నుంచి ఉత్కంఠ నెలకొంది. ఈ పిటిషన్‌పై సిబిఐ కోర్టు సిబిఐ తరపు న్యాయవాదుల వాదనలు, వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాదుల వాదు లతో ఏకీభవించి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటి షన్‌ను డిస్మిస్ చేసింది. భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇవ్వరాదన్న సిబిఐ వాదనలతో పాటు సునీతా రెడ్డి తరపు న్యాయవాదు ల వాదనలతో ఏకీభవిం చినట్లు సిబిఐ కోర్టు స్పష్టం చేసింది.

**అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్‌పై సుప్రీం కోర్టులో సునీతా రెడ్డి సవాల్: మంగళవారా నికి విచారణ వాయిదా:** ఇదిలావుండగా వివేకా హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని ≫2

## రూ.8వేల కోట్లతో వైద్య కళాశాలలు

### అందుబాటులోకి రానున్న 750 ఎంబిబిఎస్ సీట్లు: ఎం.టి.కృష్ణబాబు

**విజయనగరం, జూన్ 9 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలల్లో అన్ని రకాల ఆధునిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు చెప్పారు. రాష్ట్రంలో సుమారు రూ.8వేల కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలలను దశలవారీగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణ యించిందని వెల్లడించారు. తొలివిడతగా నిర్మిస్తున్న విజయనగరం, రాజ మండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలలను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలకు అనుగుణంగా జులై 15 నాటికే ఈ కళాశాల తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి, ఆగస్టు నాటికి విద్యార్థులకు అందు బాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎపిఎం ఎస్ఐడిసి ఎండి మురళీధరరెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఇతర అధికారు లతో కలిసి, విజయనగరం గాజులరేగ వద్ద నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా కృష్ణబాబు మీడియాతో మాట్లాడుతూ వైద్య,ఆరోగ్య రంగంలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని చెప్పారు. ప్రతీ పార్లమెంటు నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ వైద్య కళాశాల ఉండాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. దీనిలో భాగంగా తొలివిడత ఐదు కళాశాలలను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తున్నామని చెప్పారు. వీటిలో నాలుగు కళా శాలలకు ఇప్పటికే అనుమతి లభించిందని, రాజమండ్రి వైద్య కళాశాలకు మాత్రం కొద్ది రోజుల్లో అనుమతులు రానున్నాయని తెలిపారు. పాడేరు, పులి వెందుల, ఆదోని వైద్య కళాశాలలు 2024-25 విద్యా సంవత్స రంలో, మరో 9వైద్య ప్రభుత్వ వైద్య కళాశాలలు 2025-26లో ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రతీ ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల వసతులతో పాటుగా, లక్షా, 20వేల చదరపు అడుగుల విస్తీర్ణం గల భవన సముదాయం, 330 పడకలతో నిర్వహణలో ఉన్న ఆసుపత్రి కావాలన్నారు. కొత్తగా ప్రారంభం కానున్న ఐదు వైద్య కళాశాలల వల్లరాష్ట్రంలో అదనంగా 750ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులోకి ≫2




సమయానికి పేమెంట్ | ఇంటి వద్దే ఇవేల్యూయేషన్ | ఇబ్బందులు లేని డాక్యుమెంటేషన్
వివరాల కోసం 1800 102 1800కి కాల్ చేయండి | www.marutisuzukitruevalue.com ని సందర్శించండి.
*Black glass on the vehicle is due to lighting effect. Creative visualization. Terms and condition apply.
ఇతర వివరాల కోసం స్కాన్ చేయండి
**VIJAYAWADA:** MITHRA AUTO AGENCY: 8886063544 | VARUN MOTORS: 9885701729 | **ENIKEPADU:** VARUN MOTORS: 9885104222 | **KANURU:** SANTOSH AUTO: 7799787944, 7799787956 | 7799787967 | **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | **NELLORE:** VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9248788999 | **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.



శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగుల సంఘ నాయకులతో సమావేశమైన సీఎం జగన్

# ఉద్యోగులే కీలకం

≫ స్థాయిలో జీవన ప్రమాణాలు ఉండాలన్నారు.అందుకే ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని డీఆర్లు ఇచ్చేలా జీపీఎస్ పొందుపరిచామన్నారు.ఉద్యోగులకు న్యాయం జరగాలన్నారు. మరో వైపు నడవలేని పరిస్థితులు కుడా రాకుండా ఉండాలన్నారు. సీపీఎస్‌లో లేనివి జీపీఎస్‌లో ఉన్నాయన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపైన కుడా మంచి ఆలోచన చేసామన్నారు. సుప్రీం కోర్టు తీర్పులను కుడా పరిగణనలోకి తీసుకున్నామన్నారు.ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతో అడుగులు ముందుకేసామన్నారు.వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను కుడా ప్రభుత్వంలో విలీనం చేసామన్నారు.వారి మనం మంచి పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.సుదీర్ఘకాలం నుంచి పర్మినెంట్ కోసం ఎదురు చూస్తున్న 10వేల మందికిపైగా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించామన్నారు. క్రమం తప్పకూడదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని 12 పీఆర్సీకి అమలుకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఉద్యోగులు వైద్య ఆరోగ్య సేవలను విస్తృతం చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయాల ఉద్యోగుల విషయంలోను ప్రభుత్వం ఒక క్రమ విధానాన్ని అమలు చేసో్తందన్నారు.ఈ సమావేశంలో సీఎం జగన్ ఉద్యోగుల సమస్యల పట్ల తీసుకుంటున్న శ్రద్ధకు పలు ఉద్యోగ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.ఆయా శాఖల్లో ముఖ్యంగా వైద్య ఆరోగ్య రంగంలో సీఎం జగన్ తీసుకున్న సంస్కరణలు గత నాలుగు దశాబ్దాలుగా ఎవ్వరు తీసుకోలేదన్నారు.డీపీ పెంపు తదితరంశాల్లో సీఎం తీసుకున్న చర్యలు హర్షణీయం అన్నారు.ఆర్థికంగా సంక్షోభ పరిస్థితులున్నాయనుకున్న దశలో సంక్షేమ పథకాలను సీఎం అమలు చేస్తున్న విధానం అద్భుతమన్నారు.ప్రభుత్వరంగ వ్యవస్థలంటే ఒక గౌరవ భావాన్ని సీఎం జగన్ ప్రజల్లో కలిగించారన్నారు.దీని వలన తమకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాల మద్దతు ఉంటుందన్నారు.ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంలో సీఎం జగన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కొన్ని విషయాల్లో లోతైన అధ్యయనం చేయాల్సి వచ్చిం దన్నారు.ఈ ప్రభుత్వానికి వాగ్దానం చేసి, అమలు చేయకుండా వదిలి వేయడం ఇష్టంలేదన్నారు.అందుకే ఆయా అంశాల అమలుపై ఒక స్పష్టతకు వచ్చిన తరువాత కార ్యచరణ చేపడతామన్నారు.ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లు-2023 కొత్త పెన్షన్ విధానం ఉద్యోగులకు మేలు చేకూరుస్తుందన్నారు. ఉద్యో గుల సమస్యలన్నింటిని ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామనే వాగ్దానానికి కట్టుబడి సమస్యలను లేకుండా చేసామన్నారు.ఇతర సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

≫ వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కో ర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు ఆమె తరపు న్యాయవాదులు శుక్రవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. అనేక విషయాల ను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని, ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని వారు కోరారు. అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ లభించడంపై సిబిఐ కూడా వ్యతిరేకిస్తోందని వారు సుప్రీం కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వాదనలను మంగళవారం వింటామని ప్రకటించిన ధర్మాసనం కేసు విచారణను ఆ రోజుకు వాయిదా వేసింది.

# అల్ట్రా స్కానింగ్ ఉచితం

≫ ఆసుపత్రుల్లో ఉచితంగా కాన్పులు చేస్తున్నారని తెలిపారు. ఇపుడు వైద్యుడు సిఫార్సు చేసిన ప్రతి ఒక్కరికీ టిఫా స్కానింగ్ కూడ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేస్తారని చెప్పారు. ఈస్కానింగ్ కోసం ఒక్కొక్కరికి రూ.3వేలకు పైగా ఖర్చవుతుందని అన్నారు. పేద గర్భిణీలకు ఇకపై ప్రభుతమే ఉచితంగా చేస్తుందని తెలిపారు. ఈ టిఫా స్కానింగ్ ద్వారా జన్యు లోపాలు, శిశువు ఆవయవ లోపాలు, పిండంలో లోపాలు, పిండం ఎదుగుదల వంటి వాటిని పూర్తిస్థాయిలో తెలుసుకుంటారని పేర్కొన్నారు. పిండం ఎదుగుదలలో ఏవైనా అనుమానాలు ఉన్నా, గర్భిణీల కుటుంబ నేపథ్యం, వారి మెడికల్ హిస్టరీ ఇలా పలు అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ టిఫా స్కానింగ్‌ను వైద్యులు సిఫార్సు చేస్తూ ఉంటారని వెల్లడించారు. అల్ట్రా స్కానింగ్ ప్రతి గర్భిణీలకు రెండు సార్లు చేయాల్సిన అవసరం ఉంటుందని , ఈ స్కానింగ్‌లను కూడ పూర్తి ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా ఆందించేలా సిఎం జగన్‌నిర్ణయం తీసుకున్నారని మంత్రి రజనీ తెలిపారు. ఇవాల్టి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో గర్భిణీలకు ఉచితంగా ఈ సేవలు అందుతాయని తెలిపారు. సిఎం జగన్ పాలనలో ఆరోగ్యశ్రీ పూర్తిగా బలోపేతం అయ్యిందని అన్నారు. 2019కి ముందు తెదేపా పాలనలో కేవలం 1,059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందేదని, ఇపుడు ఆసేవలను సిఎం జగన్ ఏకంగా 3,257కు పెంచారని అన్నారు. ఆరోగ్యశ్రీద్వారా 2022-23 సంవత్సరంలో ఏకంగా రూ.3,400 కోట్ల రూపాయాలకు పైగా ఖర్చు చేశామని తెలిపారు. 2022-23 లో ఆరోగ్యశ్రీ కింద ఏకంగా 2.32 లక్షల కాన్పులు ఉచితంగా చేశామని, కేవలం గర్భిణీలకు చికిత్స అందించేందుకే రూ.247 కోట్లు వెచ్చించామని తెలిపారు.. సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ లాంటి పథకాల ద్వారా గర్భిణీలకు నాణ్యమైన ఆహారాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.. ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని సిఎం జగన్ తీసుకొచ్చారని, ఈ విధానం ద్వారా ప్రతి గ్రామంలో గర్భిణీలకు ప్రత్యేకంగా వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ వైద్యులు గ్రామాలకు వెళ్లి చికిత్స అందించే సమయంలో గర్భిణీలను పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తారని వెల్లడించారు. ఏదో ఒక రోజు ఈ దేశం మొత్తం ఆరోగ్యశ్రీ ఆసరా పథకాన్ని అమలు చేయటం ఖాయమని అన్నారు. దివంగత సిఎం వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, 104, 108 వాహనాలు ఇపుడు దేశవ్యాప్తంగా ఎలా అమలవుతున్నాయో,అలాగే ఆరోగ్య ఆసరా పథకం కూడ ప్రభుత్వాలు అమలు చేసి తీరుతాయని వెల్లడించారు. ఈ పథకం కింద రోగి కోలుకునే సమయంలో ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని చెప్పారు. ఈపథకం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటి వరకు 17,54,000 మందికి పైగా ఆర్థిక ఆసరా అమలు చేశామని తెలిపారు. అందుకోసం ఏకంగా రూ.1075 కోట్లు వెచ్చించామని తెలిపారు. గుంటూరు సర్వజన ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెలే ముస్తఫా అభ్యర్థన మేరకు క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. నాడు-నేడు కింద జిజిహెచ్‌కు రూ.500 కోట్లు కేటాయించామన్నారు. ఇప్పటికే రూ.40కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. జిజిహెచ్‌లో ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి అనుమతి ఇచ్చామని,శరవేగంగా భవన నిర్మాణం జరుగుతోందన్నారు. త్వరలోనే ఈబ్లాక్‌ను ప్రారంభించుకోబోతున్నామని తెలిపారు. రాష్ట్రకుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్ మాట్లాడుతూ దేశంలోఎక్కడా లేని విధంగా గర్భిణీలకు అత్యంత అవసరమైన అల్ట్రా, టిఫా స్కాన్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా అందించి దీనికి అయ్యే ఖర్చు నుంచి పేదలకు విముక్తిని ప్రభుత్వం కల్గించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సిఇఒ హరింధరప్రసాద్, గుంటూరు తూరు, పశ్చిమఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్, జిడిసిసి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, నగరపాలకసంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, వైద్యఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్‌కుమార్, సంయుక్త సంచాలకులు డాక్టర్ హనుమంతరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రావణబాబు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జయరామకృష్ణ, డిసిఎం డాక్టర్ చుక్క రత్నమన్మోహన్, వేదాంత ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రామకృష్ణ, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా అల్ట్రాసౌండ్, టిఫా స్కాన్ గర్భిణీలకు ఉచితంగా అందించే కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను మంత్రి రజనీ విడుదల చేశారు.

## రూ. 8వేల కోట్లతో వైద్య కళాశాలలు

≫ రానున్నాయని చెప్పారు. సుమారు రూ.500 కోట్లతో నిర్మితమవుతున్న ఒక్కో వైద్య కళాశాలలో మొత్తం 722 మంది ఉద్యోగులను నియమిస్తామని, వీరే కాకుండా మరో 280 అదనపు సిబ్బందిని నియమించేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని తెలిపారు.



ఇంటర్నేషనల్ ఆర్కివ్స్‌డే సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి మీనాక్షి లేఖి

# అమరావతే ఏకైక రాజధాని

≫ అందిస్తామన్నారు.దక్షిణ భారతంలో జనభా తగ్గిపోయే పరిస్థితి ఉందన్నారు.స్థానిక సంస్థల్లో పోటీ చేసే వారికి ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ మంది ఉంటే వారు పోటీకి అనర్హులు అని తెలిపారు, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ చట్టాన్ని తొలిగిస్తామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామన్నారు.సంపద సృష్టించి ఉద్యోగాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.పేదలకు సంపద పంచడం తెలిసిన పార్టీ అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి అందిస్తామన్నారు.రూ.20లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.బీసీల కోసం భద్రత చట్టం తీసుకుని వస్తామన్నారు. ప్రతిఇంటికి సురక్షితంగా మంచినీరు అందిస్తామన్నారు.ఏపీ సీఎం జగన్‌కు కోర్టులో మేలు జరగాలని దేవాదాయశాఖ మంత్రి పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి మతానికి కొన్ని సంప్రదాయాలుంటాయని,వాటిని దెబ్బతీసేలా ప్రవర్తించడం మంచిది కాదన్నారు. వైకాంగ్రెస్‌లో అంతాజోకర్లు అన్నారు.ఎన్నికలకు కార్యకర్తలు అస్త్రాలు సిద్ధంచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి శక్తివంతమైన ఐటి సాధనంగా మారాలన్నారు.కార్యకర్తలు సొంత ఊరిలోంచే పని చేసేందుకు వారికి ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తామన్నారు.ప్రతి కార్యకర్త ఐటిడీపీలో క్రియాశీలకం కావాలన్నారు.

# విద్యార్థులపైనే దేశభవిష్యత్

≫ ప్రేమించాలని, భారతదేశంలో నూతనంగా 14 కళాశాలల్లో మాతృభాషలో విద్యా కోర్సులను ప్రవేశ పెట్టటం జరిగిందన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులను ఇష్టంగా కష్టపడాలని అపుడే విజయాలు సులభతరం అవుతాయన్నారు.. భారతదేశ కుటుంబ వ్యవస్థకు సంస్కృతీ సంప్రదాయాలకు విదేశాల్లో ఒ క ప్రత్యేక గౌరవస్థానం కలిగి ఉందని తెలిపారు. తానూ విద్యార్థి దశ నుంచే కష్టపడుతూ సమాజంలో ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లటం వలనే దేశంలో అత్యున్నత స్థానాలకు చేరుకోగలిగామన్నారు.. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున వర్సిటీ విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక రగంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన ఆవిష్కరణలు చేయాలని, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల 2019-23 సంవత్సరంలో 35వ బ్యాచ్‌కు చెందిన 1177 మంది విద్యార్థుల్లో డిగ్రీ పూర్తిచేసుకున్న 991 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, సివిల్, మెకానికల్, కెమికల్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగాల్లో అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను అతిథుల చేతులమీదుగా అందజేశారు.

**ఐటిబిఐ ప్రాజెక్టు ప్రారంభం:** కళాశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన 'ఇంక్లూసివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యూబేటర్' ప్రాజెక్టును వెంకయ్యనాయుడు ప్రారంభించారు. నూతన ఆలోచనల ఆవిష్కరణలకు, అవసరమైన అవగాహన సదస్సులు, శిక్షణను అందించటం జరుగుతుందని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ తెలిపారు. కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్‌మాట్లాడుతూ, డిగ్రీ పట్టాలు చేపట్టిన విద్యార్థులు తలిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా వచ్చిన అవకాశాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు.. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్,. డాక్టర్ జగదీష్ కుమార్, మద్దినేని కళాశాల పాలక మండలి సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, గద్దె మంగయ్య, పి.గోపీచంద్, వి.కుప్పుస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, కళాశాల అకాడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్‌వి శ్రీనివాసరావు, కళాశాల డీన్స్, వివిధ శాఖల విభాగాధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈటలకు బిజెపి హైకమాండ్ నుంచి పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్9:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై బిజెపి ఫోకస్ చేయనుంది. బిజెపి నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఢిల్లీకి బయలుదేరారు. ఈటల రాజేందర్‌కు బిజెపి హైకమాండ్ నుంచి పిలుపు వచ్చింది. రాజేందర్‌కు ప్రచార కమిటీ చైర్మన్ పదవి ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం చేరికల కమిటీ చైర్మన్‌గా ఆయన ఉన్నారు. ఈటలతో పాటు డికె అరుణకు కూడా కీలక పదవి దక్కనున్నట్లు సమాచారం. మొత్తంగా తెలంగాణ బిజెపిలో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/06/23

| DAY - SINGAM SERIES Dr No:190 | DAY - KUIL SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 132459 | 1st Prize Rs.100000/- 836836 |
| 2nd Prize Rs.7000/- 36490 | 2nd Prize Rs.7000/- 78997 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10076 14097 24629 25630 26715 | 04206 11851 23360 26939 29470 |
| 38203 47981 59569 77953 83111 | 35797 70184 70737 74100 98394 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0562 0605 2812 4180 5192 5632 8387 | 0324 0664 2186 2783 6269 7364 7571 |
| 8548 9647 9924 | 8279 8909 9912 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1562 2674 3026 3171 4367 6077 7374 | 0797 1249 2168 3107 3658 4887 5199 |
| 8730 9266 9672 | 7253 7368 9287 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1463 3251 4262 5498 6973 8805 | 0008 1636 3759 4508 5800 7324 9033 |
| 0491 1532 3345 4417 5743 7109 8878 | 0080 1797 3773 4514 5920 7633 9039 |
| 0644 1578 3405 4454 5813 7226 9163 | 0172 2264 3943 4576 6028 8029 9063 |
| 0743 1755 3408 4635 5882 7299 9256 | 0393 2343 3982 4592 6030 8095 9106 |
| 0762 1884 3432 4817 5883 7609 9297 | 0425 2349 3988 4652 6053 8154 9331 |
| 0899 1907 3602 4850 6004 7794 9467 | 0445 2414 4053 4695 6063 8250 9402 |
| 0956 2271 3651 4890 6018 8052 9543 | 0515 2434 4086 4745 6274 8319 9459 |
| 1015 2403 3729 4917 6131 8152 9878 | 0704 2492 4212 4772 6306 8341 9582 |
| 1008 2450 3776 4982 6218 8404 9920 | 0747 2609 4286 4803 6370 8440 9638 |
| 1061 2561 3811 5055 6546 8454 9948 | 0761 2742 4326 5257 6443 8545 9986 |
| 1136 2729 3903 5144 6598 8455 | 0886 2749 4358 5472 6725 8588 |
| 1141 2770 3942 5176 6617 8508 | 1047 3096 4369 5525 6776 8590 |
| 1159 3000 3976 5248 6760 8527 | 1359 3263 4396 5734 6790 8804 |
| 1221 3219 4118 5415 6938 8766 | 1427 3282 4409 5827 6918 8840 |
| 1236 3249 4168 5481 6955 8790 | 1629 3676 4440 5870 7214 8854 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:09/06/23

| DAY - ROSA SERIES Dr No:190 | DAY - DEAR SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 717767 | 1st Prize Rs.100000/- 485321 |
| 2nd Prize Rs.7000/- 66470 | 2nd Prize Rs.7000/- 08886 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28913 38813 48926 49460 54705 | 07488 33096 35578 40928 54814 |
| 62326 63630 77456 82838 97464 | 72385 77381 91692 97326 98270 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0276 0729 1121 1628 3386 4905 4926 | 0903 2698 3361 4436 4714 7098 7525 |
| 5452 8154 9596 | 7642 9646 9760 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1003 1230 1669 1818 2379 3675 4280 | 0130 0186 2394 3912 4115 4467 5598 |
| 7226 8451 9811 | 6595 7820 8900 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 2140 3678 4949 6553 7530 9005 | 0018 1614 3371 4645 6017 7409 8679 |
| 0100 2191 3784 4970 6587 7608 9036 | 0346 1881 3392 4996 6094 7480 9101 |
| 0306 2277 3786 5280 6678 7678 9271 | 0349 1916 3433 5021 6157 7503 9233 |
| 0602 2278 3873 5344 6813 7681 9416 | 0552 2291 3437 5074 6302 7583 9422 |
| 0622 2289 3915 5346 6866 7808 9604 | 0575 2369 3547 5084 6310 7604 9434 |
| 0861 2314 3948 5356 6903 7844 9767 | 0601 2568 3622 5647 6489 7786 9717 |
| 0988 2647 3982 5608 6988 8304 9767 | 0605 2647 3727 5425 6523 7826 9860 |
| 0994 3017 4150 5680 7007 8338 9781 | 0835 2735 3985 5450 6600 7927 9926 |
| 1083 3094 4421 5815 7069 8488 9980 | 1073 2796 4057 5502 6649 7985 9936 |
| 1097 3180 4489 5850 7072 8538 9952 | 1134 2984 4187 5559 6661 7989 9960 |
| 1266 3220 4512 5871 7082 8585 | 1197 3053 4309 5711 6718 8115 |
| 1361 3455 4545 5941 7164 8804 | 1258 3165 4325 5738 6805 8380 |
| 1627 3501 4680 5972 7212 8953 | 1283 3254 4425 5744 6934 8514 |
| 1927 3538 4743 6381 7373 8987 | 1293 3308 4430 5791 7235 8575 |
| 2088 3669 4899 6427 7529 8998 | 1466 3345 4497 5806 7402 8587 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/06/23

| DAY - THANGAM SERIES Dr No:190 | DAY - VAIRAM SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.100000/- 597487 | 1st Prize Rs.50000/- 229548 |
| 2nd Prize Rs.7000/- 15428 | 2nd Prize Rs.7000/- 75990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25083 29219 34895 44223 55902 | 07462 08235 16310 22966 24636 |
| 56642 56878 64691 76951 90628 | 49690 53581 68101 74098 83219 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0770 1101 1152 1735 2157 2720 3138 | 0187 1922 2494 3306 3957 4591 5787 |
| 3958 8573 9937 | 6537 6777 7945 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2614 3139 3974 4355 4922 4945 5800 | 0238 0952 1008 1412 4416 4502 4739 |
| 6534 7683 8729 | 7025 7101 9481 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1221 2721 4870 6111 7521 8935 | 0010 1249 2927 4642 6482 7656 8925 |
| 0105 1258 2793 5073 6117 7791 9186 | 0030 1281 2946 4772 6507 7827 8959 |
| 0220 1418 3137 5132 6368 7832 9194 | 0121 1293 3147 5009 6565 7861 8979 |
| 0280 1525 3241 5212 6587 7841 9265 | 0231 1563 3712 5014 6596 7962 9079 |
| 0284 1637 3308 5270 6614 7920 9293 | 0367 1775 3727 5379 6625 7985 9310 |
| 0414 1667 3537 5285 6630 8054 9328 | 0382 1938 3810 5404 6651 8144 9382 |
| 0467 1716 3551 5346 6707 8251 9349 | 0569 1965 3837 5580 6946 8158 9388 |
| 0479 1736 3955 5697 6947 8291 9386 | 0600 1985 3846 5606 7024 8248 9405 |
| 0490 1871 4179 5701 6963 8500 9772 | 0687 2001 4059 5704 7112 8304 9468 |
| 0517 1982 4198 5771 7037 8523 9889 | 0767 2155 4173 5830 7373 8393 9748 |
| 0565 2207 4228 5779 7131 8547 | 0822 2187 4182 5925 7392 8394 |
| 0590 2318 4325 5781 7157 8621 | 0903 2554 4260 5963 7465 8472 |
| 1127 2340 4594 5812 7207 8657 | 1099 2644 4287 6240 7527 8623 |
| 1142 2375 4674 5911 7375 8801 | 1176 2645 4457 6343 7596 8670 |
| 1157 2443 4740 6000 7519 8859 | 1207 2751 4625 6478 7612 8679 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:09/06/23

| DAY - NALLANERAM SERIES Dr No:190 | DAY - MANI SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.100000/- 719267 | 1st Prize Rs.50000/- 536346 |
| 2nd Prize Rs.7000/- 13391 | 2nd Prize Rs.7000/- 91785 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20120 25194 34891 37957 62240 | 08633 10501 21113 37401 47088 |
| 75858 80957 89764 92820 94109 | 54967 68523 97037 99337 99424 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1062 3532 4552 5512 5575 5648 6318 | 0543 1977 2340 3477 3700 4604 5693 |
| 8259 8492 8790 | 8158 8313 9225 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2654 2735 5735 6695 7752 8194 8981 | 1516 2190 3871 4740 5280 5397 7811 |
| 9345 9852 9998 | 7880 9214 9892 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 2031 3333 4681 6326 7645 8474 | 0024 2119 3352 4928 6115 7339 9054 |
| 0161 2227 3605 4696 6366 7668 8710 | 0110 2139 3438 5206 6195 7371 9124 |
| 0567 2283 3715 4831 6430 7734 8756 | 0170 2184 3621 5229 6323 7381 9293 |
| 0582 2336 3720 4929 6443 7770 8786 | 0219 2336 3706 5265 6327 7397 9446 |
| 0665 2369 3749 5063 6454 7771 8868 | 0281 2391 3738 5320 6435 7408 9538 |
| 0829 2605 4010 5129 6680 7846 9107 | 0868 2582 3930 5357 6568 7595 9568 |
| 0863 2659 4033 5301 6844 7931 9119 | 0936 2778 4138 5443 6378 7711 9643 |
| 0969 2726 4097 5459 7109 7954 9236 | 1036 2837 4166 5617 6402 7882 9667 |
| 1009 2770 4122 5678 7132 8241 9628 | 1064 2900 4212 5650 6488 7935 9843 |
| 1025 2871 4331 5809 7205 8260 9989 | 1111 3068 4305 5683 6710 8006 9967 |
| 1159 2915 4335 5959 7211 8344 | 1125 3086 4439 5760 6933 8330 |
| 1468 3093 4416 6030 7227 8364 | 1173 3223 4573 5791 6961 8860 |
| 1621 3160 4525 6214 7343 8375 | 1701 3228 4601 5885 7108 8984 |
| 1746 3224 4651 6222 7484 8402 | 1733 3256 4823 5915 7170 8997 |
| 1864 3256 4659 6272 7528 8456 | 1932 3262 4828 6071 7292 9041 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/06/23

| DAY - KUMARAN SERIES Dr No:190 | DAY - VISHNU SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 538626 | 1st Prize Rs.50000/- 667714 |
| 2nd Prize Rs.7000/- 49407 | 2nd Prize Rs.7000/- 38645 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14121 27673 30113 39589 39930 | 00914 01353 16226 23227 32197 |
| 43288 43315 68835 75260 94348 | 35107 37546 51546 74831 89262 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0555 0807 1177 1671 3586 5699 5706 | 1106 1413 1936 2653 3402 4095 6317 |
| 6331 6485 7747 | 6285 7142 8021 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2444 2522 2816 4132 4293 4931 6468 | 0745 2293 3116 4241 5072 6105 7101 |
| 6573 6997 8759 | 7855 8065 8280 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1273 3244 4735 6516 8143 9302 | 0111 1573 2599 3911 5196 6680 8751 |
| 0436 1379 3329 4840 6628 8203 9548 | 0262 1664 2603 3919 5202 6726 8777 |
| 0440 1514 3425 4847 6649 8253 9613 | 0269 1704 2836 4059 5287 6974 9058 |
| 0446 1625 3445 5066 6734 8304 9636 | 0273 1719 2923 4150 5681 7061 9070 |
| 0572 1778 3529 5163 6985 8335 9674 | 0294 1823 3123 4380 5742 7067 9166 |
| 0624 1799 3657 5179 7023 8433 9703 | 0296 1828 3126 4464 5951 7155 9322 |
| 0690 1824 3844 5281 7175 8475 9824 | 0785 1837 3246 4571 5978 7442 9476 |
| 0709 1892 3860 5334 7199 8536 9851 | 0802 1844 3389 4681 6056 7667 9557 |
| 0710 1992 4094 5447 7369 8544 9854 | 1226 1954 3432 4691 6096 7747 9798 |
| 0785 2104 4147 5553 7518 8580 9859 | 1277 2036 3487 4711 6117 8020 9976 |
| 0832 2273 4327 5689 7589 9079 | 1340 2084 3518 4719 6153 8060 |
| 0875 2416 4382 5904 7833 9103 | 1390 2117 3722 4812 6161 8165 |
| 0964 3054 4418 5918 7975 9155 | 1403 2141 3753 4851 6232 8253 |
| 0988 3068 4478 6232 7933 9185 | 1497 2226 3806 4861 6399 8434 |
| 1088 3111 4557 6314 8041 9245 | 1508 2363 3819 5044 6674 8640 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/06/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:190 | DAY - LION SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 417907 | 1st Prize Rs.50000/- 351326 |
| 2nd Prize Rs.7000/- 52993 | 2nd Prize Rs.7000/- 62437 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17609 28429 28898 39806 41337 | 16304 27256 38189 49820 51894 |
| 52417 63504 74791 85452 96560 | 62657 73275 84495 95320 95987 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0706 2259 3116 3711 5027 5635 6097 | 1750 2476 2642 3014 4548 4963 5233 |
| 6417 6720 8895 | 5502 8513 8585 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0320 0374 2788 3478 4132 4711 4893 | 1638 2159 2708 3639 4282 6224 6962 |
| 5430 7315 9486 | 7693 8557 9071 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0038 2152 3271 4654 5656 7343 8876 | 0077 0909 2554 4397 5628 7341 8727 |
| 0046 2254 3339 4842 5853 7438 8922 | 0104 1093 2732 4463 5761 7412 8745 |
| 0241 2307 3387 4899 5877 7569 9085 | 0230 1142 2842 4541 5962 7583 8909 |
| 0510 2355 3410 4931 5918 7573 9378 | 0271 1261 2973 4946 6056 7723 8984 |
| 0603 2386 3584 5026 6115 7925 9426 | 0358 1331 3053 5003 6140 7910 9036 |
| 0850 2412 3653 5030 6420 8021 9498 | 0394 1404 3292 5082 6268 7975 9189 |
| 0929 2497 3762 5074 6460 8066 9567 | 0409 1668 3495 5278 6290 7993 9290 |
| 1130 2523 3846 5138 6832 8206 9621 | 0414 1713 3540 5283 6629 8030 9757 |
| 1176 2566 3865 5185 6863 8368 9837 | 0419 1885 3963 5286 6697 8122 9930 |
| 1183 2699 3874 5246 6912 8403 9898 | 0463 1946 3987 5305 6732 8309 9993 |
| 1282 2810 4030 5284 6982 8584 | 0470 2015 4195 5321 6749 8455 |
| 1412 2811 4044 5429 7052 8772 | 0506 2336 4261 5404 6788 8534 |
| 1442 3018 4116 5431 7153 8820 | 0542 2469 4285 5408 6887 8579 |
| 1443 3043 4144 5501 7160 8909 | 0785 2505 4314 5465 6987 8586 |
| 1520 3171 4227 5554 7258 8814 | 0860 2469 4328 5466 7108 8660 |

## మరింత ముందుకు నైరుతి

≫ రాష్ట్రాల్లోకి నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. కాగా తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకావం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో రెండు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదే సమయంలో గంటలకు 30 నుండి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్సు ఉందని తెలియచేసింది. మరోపక్క దక్షిణ చత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లోని ఒడిశాలో ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుండి 1.5 కిలో మీటర్ల ఎత్తు వరకూ వ్యాపించి ఉంది. దిగువ స్థాయిలోని గాలులు ముఖ్యంగా వాయువ్య మరియు పశ్చిమ దిశల నుండి తెలంగాణ రాష్ట్రం వైపునకు వీస్తున్నాయని వివరించింది. దీంతో తెలంగాణలో అక్కడక్కడ రేపు, ఎల్లుండి కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

# ప్రియురాలిని హత్య చేసిన పూజారి

### పెళ్లి చేసుకోమని పట్టుబట్టడంతో హత్య

### వివాహేతర సంబంధమే కారణం

### హత్య శంషాబాద్‌లో చేసి సరూర్‌నగర్ సెప్టిక్ ట్యాంక్‌లో వేశాడు

### తహసిల్దార్ కార్యాలయం వెనక వెలికి తీసిన మృతదేహం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్) జూన్ 9 ప్రభాతవార్త :** ఓ యువతతో అక్రమ సంబంధం పెట్టుకున్న పూజారి ఆమెను హత్య చేశాడు. వివాహితుడైన పూజారి మరో యువతితో ప్రేమాయణం సాగించగా వివాహం చేసుకోవాలని యువతి పట్టుబట్టడంతో పూజారి హత్య చేసేందుకు బరితెగించాడు. ప్రతిరోజు దేవాలయానికి వచ్చే ఓ యువతిపై పూజారి కన్నేశాడు. చాలాకాలంగా ఆమెతో చనువుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఇరువురి బంధం బలపడి స్నేహంగా మారింది. స్నేహం కాస్త వివాహేతర సంబంధంగా మారింది. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్‌నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో వెంకటసాయికృష్ణ(37) పూజారిగా పనిచేస్తున్నాడు. వెంకటసాయికృష్ణకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వరకాలనీలో నివాసం ఉంటున్న అప్సర(30) ప్రతిరోజు దేవాలయానికి వచ్చేది. దీంతో వీరి ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడి అది కాస్త ప్రేమగా మారింది. పూజారి నిత్యం అప్సర నివాసానికి కూడా వెళ్లేవాడు. స్నేహం కాస్త ప్రేమగా మారడంతో అప్సర తనను వివాహం చేసుకోవాలని కోరింది. దీంతో ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు వచ్చి గొడవ పడ్డారు. అప్సర తరచు తనను పెళ్లి చేసుకోవాలని తీవ్రంగా వత్తిడి తీసుకురావడంతో వెంకటసాయికృష్ణ ఆమెను ఎలాగైనా అంతం అందించాలనే నిర్ణయానికి వచ్చాడు. కాగా ఈనెల మూడో తేదీన తన స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్తున్నానని తనను శంషాబాద్ వద్ద వదిలి పెట్టాలని వెంకటసాయికృష్ణను కోరడంతో అతను కారులో అప్సరను తీసుకొని సుల్తాన్‌పల్లి వద్ద వదిలిపెట్టాడు. సుల్తాన్‌పల్లి వద్ద తనను వివాహం చేసుకోవాలని అప్సర ఒత్తిడి తేవడంతో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగింది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన వెంకటసాయికృష్ణ బండరాయితో అప్సర తలపై మోదడంతో ఆమె తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే అప్సర మృతదేహాన్ని తన కారులో పెట్టి ఈనెల 4వ తేదీన సరూర్‌నగర్ మండల కార్యాలయం వద్ద ఉన్న సెప్టిక్ ట్యాంకులో అమృతదేహాన్ని పడేశాడు.

కురుగంటి అరుణ, శ్రీధర్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. తండ్రి కాశీలో ఉంటుండగా, పెద్ద కుమార్తె తన భర్తతో చెన్నైలో స్థిరపడగా, చిన్నకుమార్తె అప్సర తల్లితో కలిసి సరూర్‌నగర్ వెంకటేశ్వరకాలనీ రోడ్‌నంబర్ 15లోని బంగారు మైసమ్మ ఆలయ సమీపంలోని ఓ అద్దె ఇంట్లో ఉంటుంది. అప్సర పుట్టింది నగరంలోనే అయినా విద్యాభ్యాసంఅంతా చెన్నైలో కొనసాగింది. నటనపై ఉన్న ఆసక్తితో చిన్న తనంలోనే కొన్ని సీరియల్స్‌లోనూ నటించింది. షేర్‌మార్కెటింగ్‌లో కొంతకాలం పాటు పని చేసింది. ప్రస్తుతం ఖాళీగా ఉంటుంది.

**గోశాలకు వెళ్లివస్తామని చెప్పి...** ఈ నెల మూడో తేదీన స్నేహితులతో కలిసి శంషాబాద్ సమీపంలోని సుల్తాన్‌పల్లి గోషాలకు వెళ్తున్నట్లు చెప్పి, అప్సరను కూడా వెంట తీసుకెళ్లాడు. మరుసటి రోజు ఉదయం ఇంటికి వచ్చి అప్సర స్నేహితుల కారులో వెళ్లిందని ఆమె తల్లితో నమ్మబలికాడు. అలాఎలా పంపిస్తావని తల్లి నిలదీసి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు ఆమెతో కలిసి శంషాబాద్‌కు వెళ్లాడు. అప్సర కనిపించడం లేదని ఫోన్ కూడా పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా వెంకటసాయికృష్ణపైనే పోలీసులకు అనుమానం వెంకటకృష్ణసాయి అప్సర ఫోన్‌లను, సిసి కెమెరా ఫుటేజీలను కూడా పోలీసులు పరిశీలించారు. పోలీసులు సాయికృష్ణను విచారించగా అసలు విషయం బయటపడింది.సరూర్నగర్ మండల కార్యాలయం వెనక భాగంలో ఉన్న సెప్టిక్‌ట్యాంకు వద్ద అప్సర మృతదేహాన్ని ఉంచినట్లు నిందితుడు చెప్పడంతో మృతదేహాన్ని వెలికి తీసేందుకు పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సరూర్‌నగర్ తహసిల్దార్ జయశ్రీ సమక్షంలో పంచనామా నిర్వహించి సెప్టిక్‌ట్యాంకును జెసిబి సహాయంతో తవ్వి మృతదేహాన్ని బయటకు తీశారు. **వెంటనే ఊరితీయాలి: మృతురాలి తల్లి అరుణ:** అభం శుభం తెలియని నా బిడ్డకు మాయమాటలు చెప్పి మోసం చేశాడు. చివరకు పొట్టన పెట్టుకున్నాడు. వాడిని బహిరంగంగా ఉరి తీయాలని మృతురాలు అప్సర తల్లి అరుణ డిమాండ్ చేశారు.

### వారం - వర్జ్యం

10-6-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె మృగశిర
సప్తమి సా.05-47; శతభిషం రా.07-34
వర్జ్యం రా.01-34 ల 03-04
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**వృషభం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలుంటాయి. ధన లాభం.

**మిథునం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**సింహం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**కన్య:** వ్యాపారులకు లాభం. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగం లభిస్తుంది. కుటుంబంలో శుభ కార్య ప్రస్తావన వస్తుంది.

**ధనుస్సు:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మకరం:** ఉన్నతాధికారం లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కుంభం:** ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది. వ్యాపారులకు యథాతథం.

**మీనం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. పనులు సకాలంలో పూర్తి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ప్రజాప్రతినిధి కూడా కాని లోకేష్‌కు బ్లాక్ కమాండో భద్రత కావాలా?: మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,జూన్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** నారా లోకేష్ కనీసం ప్రజా ప్రతినిధి కాకుండానే ,తనకు భద్రత కరువైందంటూ డ్రామాలాడటం ఏమిటనీ ఏపీ మాజీ మంత్రి, ఎంఎల్ఏ పేర్ని వెంకట్రామయ్య (నాని) ప్రశ్నించారు.ఆయన పాదయాత్ర చేస్తూ నోటికొచ్చినట్లు భద్రతా సిబ్బందిని ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారన్నారు. సెల్ఫీ దిగనివ్వలేదని ఆయన పార్టీ కార్యకర్త కోడిగుడ్డు విసిరితే భద్రత కల్పించాలని గవర్నర్ ఫిర్యాదు చేయడం విడ్డూరమన్నారు.ఇటువంటి చవకబారు ట్రిక్కులతో జనాన్ని నమ్మించలేరన్నారు.పది మనుషులు కనబడితే ఇష్టం వచ్చినట్లు మాట్లాడే సంస్కారం లేని వ్యక్తి లోకేష్ అన్నారు.ఆయన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొడుకు మాత్రమేనన్నారు. కనీసం పవన్ కల్యాణ్, కేఏ పాల్ మాదిరిగా ఏ పార్టీకి అధ్యక్షుడు కాదన్నారు.శుక్రవారం నాని మీడియాతో మాట్లాడుతూ ఏ హోదాలో నారా లోకేష్‌కు బ్లాక్ కమాండోలు ఇవ్వాలన్నారు. పోలీసులను అరేయ్,ఒరేయ్, పోరా అని ఆగౌరవంగా మాట్లాడే లోకేష్‌ను ఎవ్వరు గౌరవిస్తారన్నారు. సీఎం జగన్ మచిలీపట్టణం దగ్గరలో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తానని వాగ్దానం చేసారన్నారు.అన్నట్లుగానే సీపీఎస్ రద్దు చేసి,వారికి మంచి చేసే రీతిలో జీపీఎస్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను రెగ్యులర్ చేస్తున్నారన్నారు.12వ ఎ ఆర్సీని వేసారన్నారు. ఉద్యోగుల పట్ల ఇంత సానుకూల నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం గతంలో ఏదీ లేదన్నారు. రాజకీయం కోసం తెలంగాణలో ఎవరో సీఎం చేసారని ఇక్కడ చేయడం లేదని స్పష్టం చేసారు. వైద్యవిధాన పరిషత్‌లో పనిచేసే ఉద్యోగులు గతంలో చాలా కష్టాలు పడేవారన్నారు. వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు పెన్షన్ రావాలంటే నరకం చూసేవారన్నారు.రాష్ట్రంలో 13వేల మంది వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వంలో కలిపారని వెల్లడించారు. సీఎం జగన్ ఎన్నిక ప్రణాళికను పవిత్ర గ్రంధంగా భావిస్తామన్నారు. ప్రణాళికలోని వాగ్దానాలన్నింటిని అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. 98శాతం వాగ్దానాలను నేరవేర్చామన్నారు.

## ధర్మకర్తల మండలి సమావేశం అంటే ఆలయ సిబ్బందికి ఇంత నిర్లక్ష్యమా?

### ఇఒకు అస్వస్థత? ఎంఎల్ఏ అందుబాటులో లేకనా?

**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడింది.కారణం చెప్పె దిక్కులేదు. శుక్రవారం మూడు నెలల తరువాత ఏర్పాటు చేసిన సమావేశం కూడా జరగలేదు. 40 అంశాలతో భారీగా అజెండాను తయారు చేసారు. ఏప్రిల్ 15న ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాతపూర్వకంగా ఇఒను కోరారు.అయితే సుహూర్తమే కుదరదన్నట్లు పట్టించుకోలేదు. విమర్శలు రావటంతో ఎట్టకేలకు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసారు. ఇందుకు ధర్మకర్తల మండలి సభ్యులు సమాయత్తమయ్యారు.



కానీ శుక్రవారం ఉదయమే సమావేశం కోసం కార్యాలయానికి ఇఓ వచ్చినట్లు సమాచారం. అయితే ఆయనకు హఠాత్తుగా విరేచనాలు ప్రారంభమైనట్లు స్థానికంగా పాత నెల్లూరుబస్టాండు వద్ద ఉన్న ఓ డాక్టర్ వద్దకు వెళ్ళగా ఆయన తన వల్ల కాదని తిరుపతికి వెళ్ళాలని సూచించినట్లు ఇఓ చైర్మెన్‌కు సమాచారం ఇచ్చినట్లు చర్చించుకుంటున్నారు.

**బోర్డు సభ్యుల్లో తీవ్ర అసంతృప్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడటంపై పలు విమర్శలు చోటు చేసుకున్నాయి.సరైన కారణాల్లేకుండానే సమావేశం వాయిదా పడటం బోర్డు సభ్యుల్లో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది.కనీసం సమావేశం ఎందుకు వాయిదాపడిందో కూడా ఎవరికి తెలియదు. కానీ మధ్యాహ్నం 12 గంటల నుంచి 3గంటల వరకు సభ్యులున్నారు. ఎండలు చైర్మెన్‌తో కలసి భోజనం చేసి ఎవరికి వారు వెళ్లారు. అధికారుల తీరుపై సభ్యులు చైర్మెన్ వద్ద అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. తాము పేరుకుమాత్రమే సభ్యులమనే అసంతృప్తిని చైర్మెన్ వద్ద వ్యక్తం చేసారు.ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత 15 నెలల్లో కేవలం అధికారికంగా మూడే మూడు సమావేశాలు మాత్రమే అధికారులు జరిపారు. శుక్రవారం సమావేశంలో తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అధికారులను నిలదీయటానికి సిద్ధమయ్యారు. ప్రధానంగా ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పెత్తనంపై గుర్రుమన్నారు.

**అసలు కారణమేమిటి?:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడటానికి అసలు కారణమేమిటి? అని చర్చించుకుంటున్నారు.ఇఓకు అస్వస్థత అనే కుంటి సాకులతో సమావేశం వాయిదా వేయటంలో అసలు రహస్యమేమిటనే చర్చ చోటు చేసుకుంది. ఇఓకు అస్వస్థత? లేక శాసనసభ్యుడు అందుబాటులో లేకపోవటమా? అనేది చర్చనీయాంశంగా మారింది.సమావేశాలను నాయకుల అనుమతితోనే ఏర్పాటు చేస్తారనేది జగమెరిగిన సత్యమే. నెలల తరబడి నిరీక్షించి ఏర్పాటు చేసిన సమావేశం వాయిదా పడినట్లు కూడా అధికారులెవరో ఒకరు లేదా చైర్మెన్ ప్రకటించలేదు. కానీ ఎందుకో ఆ దిశగా ఆలోచించలేదు. సమావేశానికి కనీసం అధికారి కూడా కాదు అటెండర్‌కూడా హాజరు కాలేదంటే అధికారుల జవాబుదారి తనం ఏమిటో? అర్థమౌతుంది.

## టిడిపి హయాంలోనే సీమ ప్రాంతానికి అన్యాయం

### ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లా లోకేష్ పాదయాత్ర: ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**కడప కార్పొరేషన్, జూన్ 9, ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది తెదేపా పాలనలోనే అని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. బాబు పాలనలో ఎటువంటి అభివృద్ధి రాయలసీమలో చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు యువగళం పాదయాత్ర పేరుతో తెదేపా యువనేత నారా లోకేష్ రాయలసీమ డిక్లరేషన్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం కడప వైకాపా కార్యాలయంలో పాత్రికేయులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 సంవత్సరాలు సీఎంగా పని చేసిన చంద్రబాబునాయుడు రాయలసీమలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ వాసులను ఫ్యాక్షనిస్టులుగా, రౌడీలుగా, గూండాలుగా చిత్రీకరించారని తెదేపా నేతలపై మండి పడ్డారు. కర్నూలులో హైకోర్టు నెలకొల్పలేదని, తాగునీటి ప్రాజెక్టుల ఊసే లేదన్నారు. కేవలం శంకుస్థాపనలకే జలాశయాలను పరిమితం చేశారని విమర్శించారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎం అయ్యాక సాగునీటి ప్రాజెక్టులను 85% పూర్తి చేశారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టును వైఎస్ఆర్ పూర్తి చేయడం జరిగిందన్నారు. గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేశారన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేశామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని కీర్తించారు. తెదేపా యువనేత నారా లోకేష్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని విమర్శించారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ మాదిరిగా పాదయాత్ర కొనసాగుతోందని కేవలం సాయంత్రం పూట మాత్రమే పాదయాత్ర చేస్తున్నారని ఎద్దేవాచేశారు. ఆయన పాదయాత్ర సెల్ఫీలకే పరిమితమైందన్నారు.సంఘాల వారిగా మాట్లాడి కులసంఘాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్,వైకాపా నాయకులు కోల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం కడప కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

## సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాల నేతలు

**విజయవాడ,జూన 9ప్రభాతవార్తప్రతి నిధి:** ఏపీ ఎన్జీవోస్‌తో సహా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు. 12వ పీఆర్సీ ఏర్పాటు,సీపీఎస్ రద్దు, జీపీఎస్‌ను అందుబాటులోకి తీసుకుని రావడం కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం,పలురాయితీలు కల్పన తదిత రంశాల పరిష్కారం చేసేందుకు నిర్ణయం తీసుకున్నందుకు సీఎం జగన్ ఉద్యోగ సం ఘాల నాయకులు కృతజ్ఞతలను తెలిపారు. ఆయనను సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు బండి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ



శుక్రవారం సీఎం జగన్‌తో ఉద్యోగ సంఘాల నాయకులు

కేబినేట్‌లో కొత్త వేతన సవరణ కమిటీని ప్రకటించినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలి పారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడంలో కృషి చేసిన మంత్రుల కమిటీ సభ్యులకు,సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యో గులు 25 యేళ్ళుగా పనిచేసినా చనిపోతే మటి ఖర్చులు ఇవ్వలేని పరిస్థితి గతంలో ఉందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. జీపీఎస్ ద్వారా ఫించన్ ఇస్తామని సీఎం చెప్పారన్నారు. ఉద్యోగసంఘాలు అమ్ముడు పోయాయని కొందరు విమర్శలు చేసారన్నారు.వారందరు ఒక్కటి గుర్తుంచుకోవాలన్నారు.సమస్యలపై ఉద్యోగసంఘాలు అంకితభావంతో పనిచేస్తాయన్నారు.తాము సమస్యలపరిష్కారంకోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్దమ న్నారు. ఉద్యోగులసంఘం నాయకులు శివారెడ్డి,సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తదితర నాయకులు సిఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# నో ఫ్లైజోన్..నిబంధనలు హుష్!

### పదిరోజుల్లో మూడు సార్లు తిరుమల ఆలయంపై విమానం చక్కర్లు: ఆందోళనలో భక్తులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఉన్నతాధికారుల ఉదాసీనత, నిబంధనలు అతిక్రమించినా పట్టించుకునేవారే లేకపోతుండటం, పైకి ధర్మోపన్యాసాలు చేస్తూ లోలోపల వైఖానస ఆగమాలకు తిలోదకాలిచ్చేస్తున్నా కఠినంగా ప్రశ్నించేవారే సాహసం చేయలేకపోవడం వెరసి కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న ఆలయంపైభాగన పదిరోజుల్లో మూడుసార్లు విమానం చక్కర్లు కొట్టడం దుమారం రేపుతోంది. తిరుమల ఆలయంపై భాగాన విమానాలు,హెలికాప్టర్లు ప్రయాణించడం మాటల్లో నిషేధించినా ఆచరణలో అమలుకు నోచుకోలేకపోతోంది. అయితే తరచూ విమానాలు కడప,తిరుపతి రేణిగుంట విమానాశ్రయాల నుంచి టేకాఫ్ అయ్యి హైదరాబాద్, విజయవాడ, చెన్నైవైపుకు ప్రయాణించే సమయంలో దిశమార్చి తిరుమల ఆలయం మీదుగా వెళుతున్నాయి. ఇదీ పూర్తిగా ఆలయ నిబంధనలకు విరుద్దం. అంతేగాక ప్రసిద్ధ హిందూపుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఆనందనిలయం ఉత్తరంవైపు సాక్షాత్తు స్వామి వారు విమానవేంకటేశ్వరుడుగా కొలువై ఉండటం ఒకటయితే తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా విమానాలు ఆలయం పైభాగాన ప్రయాణించడం పూర్తిగా నిషేధించారు. ఇదే నేపథ్యంలో రెండు దశాబ్దాల క్రిందట కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తిరుమల ఆలయంపై నోఫ్లైజోన్‌గా ప్రకటించాయి. అయితే కొంతకాలం ఈ నిబంధనలు పక్కాగా అమలయ్యాయి. ఆ తరువాత తరచూ విమానాలు తిరుమలేశుని ఆలయంపైభాగాన చక్కర్లు కొడుతుండటం భద్రత వైఫల్యాలను కొట్టొచ్చినట్లు తెలియజేస్తోంది. ఇప్పటికే తిరుమల ఆలయంలోపల ఏకంగా ఓ భక్తుడు సెల్‌ఫోన్‌తో ఆనందనిలయంలో బంగారువాకిలి దాటుకుని జయవిజయుల వరకు రావడం, ఆ తరువాత ఆనందనిలయాన్ని పూర్తిగా సెల్‌ఫోన్‌లో వీడియోచిత్రీకరించడం తెలిసిందే. ఈ ఘటన 24గంటల తరువాత వెలుగుచూడటంతో అప్పట్లో పెద్ద సంచలనం కలిగించింది. అంతేగాక ఏకంగా ఓ కాంట్రాక్టు పారిశుధ్యకార్మికుడు ఏకంగా 40 గ్రాముల గంజాయిని తీసుకుని వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లోనికి జొం్‌బడ్డాడు. తరచూ తిరుమలకొండపై మద్యం,మాంసం,గంజాయి పట్టుబడుతు న్నాయి. ఈ నేపథ్యంలో విమానాలు ఆలయంమీదుగా చక్కర్లు కొట్టడం కూడా కలవరపరిచే అంశంగా మారింది. దీనిపై పలు దఫాలుగా టిటిడి ఉన్నతా ధికారులు తీవ్రంగా స్పందించి కేంద్రంలోని విమానయానశాఖ,హోంశాఖలను సంప్రదించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఉన్నా తమ పబ్బం గడుపుకునేందుకు సమయం సరిపెట్టేస్తున్నారనే విమర్శలు టిటిడి ఉద్యోగవర్గాల్లో,అర్చకుల్లో బహిరంగంగా వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఒకేసారి మూడు హెలికాప్టర్లు ఆలయం గగనతలంపై చక్కర్లు కొట్టాయి. తరచూ విమానాలు దిశ మార్చుకుని ఆలయంమీదుగా వెళుతున్నాయి. ఇవన్నీ ఆందోళన కలిగించే విషయాలు. హిందూ ఆలయం తిరుమల వేంకటేశ్వర స్వామి వారి పవిత్రతను, ఖ్యాతిని పరిరక్షిస్తామని ప్రకటనలు చేస్తున్న అధికారులు మాత్రం అందుకు భిన్నంగా పనితీరుసాగిస్తున్నారనేది స్పష్టమవుతోంది. ఇప్పటికైనా టిటిడి ఉన్నతాధికారులు, ధర్మకర్తలమండలి తిరుమలపై నోఫ్లయింగ్ జోన్ చట్టం తీసుకు వచ్చేదిశగా కృషి చేస్తారేమో వేచిచూడాల్సిందేనని వెంకన్న భక్తులు అభిప్రాయ పడుతున్నారు.

## తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతిని చెప్పేందుకే బహిరంగ సభలు

### తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తిలో నేడు బహిరంగ సభ

### ఏర్పాట్లను పరిశీలించిన సోమువీర్రాజు

**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** భారత దేశ చరిత్రలో గతంలో ఏ ప్రధాని హయాంలోనూ సాగని అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలకు వివరించటానికి దేశ వ్యాప్తంగా బహిరంగ సభలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు సోమూ వీర్రాజు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో శనివారం పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా హాజరౌతారని వివరించారు.ఈ మేరకు శ్రీకాళహస్తిలోని బేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలిని, అలాగే వేదికను పరిశీలించారు.ఆయన ఇక్కడే రెండు రోజులుగా బస చేసి ఏర్పాట్లను వర్యవేక్షిస్తున్నారు. అలాగే పట్టణంలో బహిరంగసభకు సంబంధించిన ప్రచారాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. బహి రంగసభను విజయవంతం చేయటానికి రాష్ట్ర మీడియా ప్రతినిధి, శ్రీకాళహస్తి ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. ఆయన తనదైన శైలిలో ఏర్పాట్లు, ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో బిజెపి జెం డాలు,బ్యానర్లు, ఇంటింటికి బిజెపి అందిస్తున్న పథకాలకు సంబందించిన కరపత్రాలను చేర్చారు.



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

**9ఏళ్ళలో ప్రపంచ దేశాల్లో భారత దేశానికి గుర్తింపు:** 9 సంవత్సరాల నరేంద్రమోదీ ప్రధానిగా భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాల అగ్రభాగాన చేర్చారని సోమూ వీర్రాజు వివరించారు. దేశంలో సాధించిన ప్రగతిని ప్రతి ఇంటికి తెలియజేయటానికి భారత దేశంలోని అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో బహిరంగసభలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దేశ వ్యాప్తంగా సాధించిన ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలను బహిరంగసభల్లో వివరిస్తున్నట్లు తెలిపారు. భారత దేశాన్ని ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి చేపట్టిన పథకాలు,కృషిని వివరించారు.భారత దేశంలోని సామాన్యులకు అందిస్తున్న విద్యా, వైద్య,సామాజిక రంగాల్లో సాధించిన ప్రగతిని ఆంధ్ర రాష్ట్రంలోని 26జిల్లాలో బహిరంగ సభల ద్వారా తెలియజేయటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కేంద్రమంత్రి భారతీ పవార్ గుంటూరు, కృష్ణాజిల్లాలో సభలను నిర్వహించావున్నారు. పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లాలో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొననున్నట్లు వివరించారు.

**దేశవ్యాప్తంగా బహిరంగ సభలు:** 9 సంవత్సరాల్లో భారత ప్రధాని సాధించిన ప్రగతి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించటానికి బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తిరుపతి జిల్లాలో జెపి నడ్డా, ఈ నెల 11న విశాఖపట్టణంలో అమిత్‌షా, అలాగే మురళీధరన్ మూడు జిల్లాల్లో బాధ్యత వహిస్తున్నట్లు సోమూ వీర్రాజు వివరించారు.ఈ నెల 20నుంచి 30 వరకు ప్రతి ఇంటికి మోదీ సంక్షేమ పథకాల వివరాలను తెలుపుటకు కరపత్రాలను సిద్దం చేసామన్నారు. పరిపాలనపై అభిప్రాయం తెలుసుకోవటానికో మిస్ కాల్ వస్తుందని వివరించారు. 26జిల్లాలో 50లక్షల మందికి సమాచారం ఇవ్వటానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి అసెంబ్లీ పరిధిలో 500 మందితో బహిరంగ సభలు నిర్వహణకు మరో ప్రక్రియ సాగుతుందన్నారు. అలాగే పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో వెయ్యి మంది కార్యకర్తలను ఎంపిక చేసి పార్టీ ప్రముఖులు వచ్చినపుడు వారితో మేమేకం కావటానికి రూపకల్పన చేసామన్నారు.శనివారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జెపి నడ్డా బహిరంగ సభ సాయంత్రం 5గంటలకు ఏర్పాటు చేసామన్నారు.ఈ బహిరంగ సభకు రాష్ట్ర ప్రతినిధులు హాజరౌతారని తెలిపారు.

## అంచనాలకు మించి భక్తులు: బస సదుపాయాల్లేక తిప్పలు

### సమాచారం ఇవ్వటంలో దేవస్థానం విఫలం



పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపం

**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో అంచనాలకు మించి భక్తులకు వస్తున్నారు.శుక్రవారం భక్తులు ఓ మోస్తరుగా వచ్చారు. భక్తుల సమస్యలపై చర్చించుటకు ఏర్పాటు చేసిన ధర్మకర్తల మండలి సమావేశం ఆలయ కార్యనిర్వహణాధికారికి అస్వస్థతతో వాయిదా పడింది. అయితే ధర్మకర్తల మండలి సమావేశం కు కనీసం ఏ ఒక్క సిబ్బంది రాకపోవటం చర్చనీయాంశంగామారింది. సాధారణంగా శాసనసభ్యుడు ముఖ్య అతిథిగా జరిగే సమావేశంలో శుక్రవారం ఎంఎల్ఏ అందుబాటులో లేకపోవటంతోనే సమావేశం వాయిదా పడిందనే విమర్శలు చోటు చేసుకున్నాయి.

**అధికార యంత్రాంగం విఫలం:** వారికి బస సదుపాయం కల్పించటంలో అధికార యంత్రాంగం విఫలమౌతుంది. అయితే దేవస్థానం కు సంబంధించిన బస సదుపాయాల కల్పనలోనూ, సమాచారం ఇవ్వటంలో విఫలమౌతున్నారు.దాంతో వచ్చిన భక్తులు తిప్పలు పడుతున్నారు.ముఖ్యంగా చెన్నై నుంచి శనివారం తమ కార్యాలయాల పనులు ముగించుకొని భక్తులు ఆదివారం స్వామిఅమ్మవార్లసేవల్లో పాల్గొనటానికి పరుగులు తీస్తున్నారు.ఈ మేరకు తమిళనాడు ఆర్‌టిసి శుక్రవారం రాత్రి నుంచి కంటిన్యూగాబస్సులు నడుపుతుంది. అయితే వచ్చిన వారికిసమాచారంఅందించటంలోదేవస్థానంవిఫల మౌతుంది.

**కృష్ణారెడ్డి మండపంలో సెంట్రల్ రిసెప్షన్‌కు అభ్యంతరాలేమిటి?:** శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులో ఇటు తిరుపతి, అటు నెల్లూరు, ఇంకోక వైపు చెన్నై మరోవైపు కర్నాటక నుంచి వచ్చే బస్సులు వెళ్లె బస్సులకు కృష్ణారెడ్డి మండపం కేంద్రం.సువిశాలమైన మండపం ఉంది. గతంలో ఇక్కడ దేవస్థానం సమాచార కేంద్రంతో పాటు భద్రతా వలయంను ఏర్పాటు చేసారు.మరమ్మత్తుల పేరుతో అన్ని ఖాళీ చేయించారు. తరువాత తాళాలు తగిలించి పెట్టారు. ఇక్కడ దేవస్థానం సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేస్తే భక్తులకు ఎంతో సదుపాయంగా ఉంటుంది. కానీ ఎందుకో దేవస్థానం అధికారులు,పాలకులు ఆ దిశగా స్పందించటం లేదు. ఇందులో ఆంతర్యమేమిటన్నది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే దేవస్థానంకు సంబంధించి నలుమూలల ఉన్న బస సదుపాయాలకు సంబంధించి ఇక్కడే బుక్ చేయవచ్చు. దేవస్థానంకు సుమారు 300 గదులు సత్రాల్లో ఉన్నాయి. కానీ అవి ఎక్కడ ఉన్నాయి? అనేది వినియోగదారులకు తెలియదు.దాంతో నాలుగుమాడా వీధుల్లోని ప్రైవేటు లాడ్జిల్లో దిగుతున్నారు. వారంతంలో ఇక్కడ లాడ్జిల రేట్లు సామాన్యులకు అందుబాటులో ఉండటం లేదు.దేవస్థానం పట్టించుకోదు. పాలకులు స్పందించరు. భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక్కకు వచ్చే భక్తులకు ఓ వైపు బస సదుపాయం మరో వైపు ఆలయంలో దర్శనాలకు దళారుల ఇష్టారాజ్యంగా మారింది. మరో వైపు పూజలకు అవసరం లేని సామగ్రిని అందించి నిలువుదోపిడి చేస్తున్నారు. ఇలా భక్తి భావంతో శ్రీకాళహస్తికి వచ్చే భక్తులు నిరాదరణతో, నిర్లక్ష్యంతో దోపిడికి గురౌతున్నారు.



శంకర మఠంలోకి పీఠాధిపతికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

## కంచి కామకోటి పీఠాధిపతుల ఆధ్వర్యంలో విజయయాత్ర

**కర్నూలు కలెక్టరేట్,జూన్ 9,ప్రభాతవార్త:** కంచి కామకోటి పీఠం పీఠాధిపతులు జగద్గుర శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి వారు సంకల్పించిన విజయయాత్ర శుక్రవారం కర్నూలుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్వామి వారికి జిల్లా బ్రాహ్మణ సంఘం, అఖిల భారత కరివేణ నిత్యాన్నదాన సత్రం వారు స్వామి వారికి పూర్ణకుంభంతో కర్నూలులోని శంకరమఠంలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జిల్లా బ్రాహ్మణ సంఘం సెక్రటరీ రాజశేఖర్‌రావు మాట్లాడుతూ విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి వారు జూన్ 8వ తేదీ నుండి సెప్టెంబరు 29వ తేదీ వరకు విజయయాత్ర బెంగళూరు నుండి వారణాసి వరకు జరుగుతుందని తెలిపారు. స్వామి వారు 25సం॥ల క్రితం కర్నూలుకు విచ్చేశారని మళ్లీఇప్పుడు వచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారన్నారు. స్వామి వారి విజయ యాత్రలో భాగంగా కర్నూలులో మొదట గోరక్షణశాలను సందర్శించి గోపూజ నిర్వహించారు. అనంతరం ఉదయం 10గంటల నుండి శ్రీ మహాత్రిపుర సుందరి సమేత చంద్రమౌళేశ్వర స్వామి పీఠం పూజ అలాగే సాయంత్రం 6గంటలకు పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

**విజయయాత్ర సాగేది ఇలా..:-** జూన్ 10,11వ తేదీల్లో జుండిగల్ మహావిద్య పీఠం నందు,11 నుండి 13వరకు వరంగల్ శ్రీ విద్యాసరస్వతి దేవాలయంలో,14 నుండి 17వ తేదీ వరకు నిజామాబాద్ కన్యకాపరమేశ్వరి దేవాలయం,18న నిర్మల్ బ్రాహ్మణ సేవా సంఘం కళ్యాణ మండపంనందు, 19 నుండి 20వరకు అదిలాబాద్ రామాలయంనందు స్వామివారు తెలంగాణలో పర్యటించడం జరుగుతుంది. స్వామి విజయయాత్ర తెలంగాణ, మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,ఉత్తరప్రదేశ్ మీదుగా కొనసాగుతుంది.అలాగే జూలై3న ప్రయాగ్ రాజ్ క్షేత్రంలో వ్యాసపూజ నిర్వహి స్తున్నారు. సెప్టెంబరు 29న చతుర్మాసంపూజా కార్యక్రమం వారణాసిలో జరుగుతుం దని అఖిలభారత కరివేణ నిత్యాన్నదాన సెక్రటరీ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు.

## నిర్దిష్టమైన లక్ష్యాలతో ఉన్నతస్థానం

### తిరుపతిలో అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి రజని



**తిరుపతి,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని, ఉన్నతస్థానాలకు చేరుకునేందుకు విద్యార్థిదశ నుంచే అలవరచుకోవాలని అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి రజని నిర్దేశం చేశారు. విజయం సాధించేదాకా విరామం ఇవ్వరాదని ఆమె హితవు పలికారు. తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ ఆర్ట్సు కళాశాల,పద్మావతి మహిళ జూనియర్ కళాశాల విద్యార్థులతో శుక్రవారం ఉదయం తిరుపతిలో 'ఇంటరాక్షన్ విత్ రజని' కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉన్నతస్థానాలకు చేరుకునేందుకు నిర్దిష్టమైన లక్ష్యాలు అలవరచుకోవాలన్నారు. తాను తిరుపతిలోనే చదివి నిరంతర శ్రమతో అనేక పరాజయాల నడుమ అంతర్జాతీయ క్రీడాకారిణిగా విజయం సాధించానని చెప్పారు. శ్రీవేం కటేశ్వరస్వామి దయతో తాను ఈ స్థాయికి చేరుకోగలిగానని విశ్వాసం వ్యక్తం చేశారు.జీవితంలో సమస్యలు ఎన్నివచ్చినా లక్ష్యసాధన దిశగా ముందుకుపోవాలని పిలుపునిచ్చారు. మహిళలు మానసికంగా అత్యంత ధైర్యంగా ఉండి సమస్యలను ఎదిరించాలన్నారు. తన జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగిన విధానాన్ని, హాకీలోని మెళకువలను,క్రీడల వల్ల లభించే కీర్తిని విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం కలసి అంతర్జాతీయ హాకీక్రీడాకారిణి రజనిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి, ఎస్వీఆర్ట్సు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణమ్మ, పద్మావతి మహిళ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరి, ఎస్వీఆర్ట్సు కళాశాల పిడి డాక్టర్ మస్తాక్ అహ్మద్, అధ్యాపకులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ భీమన్న, కిరణ్‌కుమార్,రామ కృష్ణా రెడ్డి,విజయశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.



## తిరుమల రెండోఘాట్‌లో ప్రమాదం

**తిరుమల,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుంచి తిరుమలకు వస్తున్న వ్యాన్ అదుపుతప్పి కొండగోడను ఢీకొంది. ఈ ప్రమాదం జరిగినపుడు వ్యాన్‌లో భక్తులు ఎవరూ లేకపోవడం విశేషం. శుక్రవారం ఉదయం తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం నుంచి ఓ వ్యాన్ తిరుమలకు వస్తుండగా రెండోఘాట్‌లో అదుపుతప్పి గోడను ఢీకొంది. దీంతో వాహనం పక్కనే ఉన్న కాల్వలోకి ఒరిగిపోయింది. దీంతో ఘాట్‌లో తిరుమలకు వచ్చే వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న విజిలెన్స్ సిబ్బంది చేరుకుని వాహనాన్ని తొలగించడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జల వనరుల శాఖ
నెం.25 నుండి 28/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 08.06.2023
పనిపేరు:కృష్ణా పశ్చిమ డెల్టాలోని కాలువల మరమ్మతుల నిమిత్తం ఓ అండ్ యమ్ పనులు చేపట్టుటకు సంబంధించిన 4 పనులు చేపట్టుట. 4 పనుల విలువ: రూ.52.76 లక్షలు. టెండర్ షెడ్యూల్స్ ఆన్‌లైన్‌లో లభ్యమగు తేది: 12.06.2023, ఉ.10.30గం. నుండి 26.06.2023, ఉ.11గం.వరకు. ఇతర వివరాలను: https://tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 7901093255.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, కృష్ణా పశ్చిమ భాగము, తెనాలి.
DIPR.No. 9763/CL/Advt/1/1/2022-23 తేదీ: 09.06.2023

వార్త


కన్పించే శత్రువు శావంలా అన్పించవచ్చు కాని, నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.

-జాన్‌గే

# మాటలతో ధరలు తగ్గవు!

పదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం, మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతున్న ధరలు ప్రజా జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోనికి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణశుద్ధిగా జరగడంలేదేమోననిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలు, సమావేశాలకు కొరతలేదు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అక్రమంగా నిల్వ చేసే దళారులపై చర్యలు తీసుకుంటాం, అవసరమైతే ఎస్మాచట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలుతెచ్చారు. బ్లాక్ మార్కెటర్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను, వారి వారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం, తమ సిఫార్సులకు రాజకీయ ఒత్తిడిలకు లొంగని సమర్థవంతమైన అధికారులను బదిలీవేటుతో శంకరగిరి మాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమైంది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పొచ్చు. బిల్లు,జెల్లు అనే తీరులోనే వ్యవహరించేవారే ఎక్కువై పోయారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకమవుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. రాజకీయమే ఒకవ్యాపకంగా జీవించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బుసంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించకతప్పడంలేదు. దీంతో ఎన్ని కేసులు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేరనే ధీమా అక్రమవ్యాపారుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. పప్పుదినుసులే కాదు పేదలు నిత్యంవాడే కారం, ఉప్పు,నూనెలు వంటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పప్పుదినుసుల సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్నమాట వాస్తవమే. బీడీపేదలపెద్ద ఎత్తున నష్టపోయిన రైతులు గిట్టుబాటుధర లేక సాగు తగ్గిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దిగుబడులు తగ్గుతాయని ముందుగానే ఊహించిన కొందరు దళారులు పప్పులు కడిపి సరుకులను అక్రమంగా నిల్వ చేసుకుంటున్నారు. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపులేకపోవడం దురదృష్టకరం. దీంతో దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు పటిష్టమైన ఒక వ్యవస్థను ఎంతో ముందుచూపుతో మన పెద్దలు ఏర్పాటు చేశారు. కానీ ఆ వ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోతున్నది. ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ఒక పద్ధతి ప్రకారం ప్రజలకు కొంతలో కొంతమేరకైనా సరుకులు అందించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటుచేశారు. కాలక్రమేణ అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. అటు రైతులకు నష్టం లేకుండా, ఇటు వినియోగదారులకు భారంలేకుండా సమన్వయ పరుస్తూ ఈ వ్యవస్థ కొంతకాలం ఎంతో సమర్థవంతంగా పనిచేసింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అటు రైతులు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్లో చూస్తే వినియోగదారులు కొనలేక నానాయాతలు పడుతున్నారు. ఆ ఉత్పత్తులన్నీ ఏమవుతున్నాయి? ఎక్కడ కిక్కడ గోదాముల్లో ఉంటున్నాయా?అవి ఎవరివి? నిబంధనలను అతిక్రమించి దాచిన అక్రమ నిల్వలు ఎన్ని? తదితర వివరాలు అధికారులకు తెలియకుండా పోయే అవకాశం ఏమాత్రం లేదు.వాటిని బయటకు పెట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతమేరకైనా ధరలు తగ్గే అవకాశాలు ఉంటాయి. అంతేకాదు కొన్ని రాష్ట్రాల్లో రైతుల కోసం కట్టిన గోదాములు కొందరు దళారులకు కల్పతరువుగా మారిపోయాయి. రైతుల పేరుమీదనే ఆ గోదాముల్లో రైతుల సరుకులు నింపి బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని రేట్లు బాగా పెంచుకొని అమ్ముకుంటున్న సంఘటనలు కోకొల్లలు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి, నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా లెక్కచేయని ఉండకపోవచ్చు కానీ కూలీనాలి చేసుకునేవారు రెక్కాడితేనే డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి వారు, పరిమితిసర్దాలనే సమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్రాల పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో మాటలు, హెచ్చరికలతో కాకుండా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శాస్త్ర పండితుడైనప్పటికి, లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.




చాణక్యుడు

ఎవరినీ నొప్పించకుండా మంచిని సాధించగలిగిందే ఉత్తమ విధానం.



ఫుల్లర్

## ప్రజావాక్కు



### నామమాత్రపు క్రీడా ప్రాంగణాలు ఎందుకు?

ఈ మధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసింది. కానీ అది పూర్తిస్థాయిలో దాని లక్ష్యాన్ని చేరేందుకు చాలా దూరంలో ఉంది. క్రీడా ప్రాంగణం అనేబోర్డు ఉన్నకమాన్లు మాత్రమేమనకు ప్రతి గ్రామంలో కనిపిస్తాయి. కానీ ఆ బోర్డు వెనుక గుట్టలు బండలు చెట్లు ఇటువంటి వాటి ముందు క్రీడా ప్రాంగణం అనే బోర్డు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.ఇలాంటిప్రాంగణాలు గ్రామానికి ఒకటిఅవసరం లేదు. మండల స్థాయిలో అన్ని సదుపాయాలతో అన్ని ఆటలకు అవసరమైన వస్తువులను ఇచ్చి అన్ని సౌకర్యాలను కల్పించి గ్రామ గ్రామాల నుంచి ఆసక్తిగల యువకులకు వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి అలా జిల్లా స్థాయినుంచి జాతీయస్థాయివరకు క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఉన్నప్పుడే వాటికి సరైన అర్థం ఉంటుంది.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

### కేంద్రం నిర్ణయాలు భేష్!

ప్రధాని మోడీ నేతృత్వంలో బుధవారం జరిగిన ఆర్థిక కేబినెట్ సమావేశం ఈ ఖరీఫ్‌లో 14 పంటలకు సంబంధించిన కనీస మద్దతు ధరలు 5.3 శాతం నుండి 10.35 శాతం వరకు పెంచింది. దీనివలన రైతులకు లాభం చేకూరనుంది. అలాగే ఈ సమావేశంలో ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్‌కు ఇప్పటివరకు 3,22,000 కోట్ల మొత్తాన్ని పునరుద్ధరణ ప్రణాళికగా ప్రకటించడం, అధీకృత మూలధనం పెంపు 4జి, 5జి స్పెక్ట్రమ్ కేటాయింపు వంటి నిర్ణయాలు తీసుకోవడం వలన దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయి. ఈ రెండూ హర్షణీయాలే.

-డి.జె. మోహనరావు, శ్రీకాకుళంజిలా

### మనసులో మాట

గడప, గడపకు కార్యక్రమంలో గుంటూరు తూర్పు శాసన సభ్యులు మహిళలు సర్వనాశనం అవ్వాలని శాపనార్థాలు పెట్టారు. నిజానికి నాలుగు సంవత్సరాలుగా అదే కార్యక్రమం అమరావతితో మొదలై రాష్ట్రమంతా నిర్విఘ్నంగా కొనసాగుతున్నది.గౌరవ శాసనసభ్యులుమనసులోని మాట నర్మగర్భంగా చెప్పారు.ఒక్క ఛాన్స్ ఇచ్చి ఇప్పటికే సర్వనాశనం అయ్యారు. ఇంకా కసి తీరక శాపనార్థాలు పెట్టడం భావ్యంకాదు. పై నుంచి కింది వరకు ఒకే భావజాలంతో క్రమశిక్షణతో అమలు జరుగుతున్న ఈకార్యక్రమానికి పై వాళ్ల సహకారం కూడా తోడవడం కొసమెరుపు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జెవికె కిట్లు స్కూల్ పాయింట్‌కే చేర్చాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వస్కూళ్లలో చదివేవిద్యార్థులకు జగనన్న విద్యాకానుకద్వారా షూస్, యూనిఫామ్,సాక్స్,బెల్ట్, టెక్స్ట్ బుక్స్, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేయడం హర్షణీయం. ఈ విధంగా విద్యాసామాగ్రి పేద పిల్లలకు ఇవ్వడంద్వారా వారికి నాణ్యమైన విద్యను అందచేయడానికి తోడ్పడుతుంది. జెవికె కిట్లను ప్రభుత్వం స్కూళ్ల తెరిచే రోజు నాటికే స్కూల్‌పాయింట్ వద్దకు చేరుస్తామని చెబుతోంది. కానీ కాంప్లెక్స్ స్కూళ్ల వద్దకు మాత్రమే చేరుస్తున్నారు. అక్కడి నుండి ఉపాధ్యాయులు తమతమ స్కూళ్లకు తీసుకొని పోవాల్సి వస్తుంది. గత రెండు ఏళ్లలో ఉపాధ్యాయులు స్కూళ్లకు తీసుకొనిపోవడంలో ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు ఇబ్బంది అవుతుంది. గతంలో ఉపాధ్యాయులు వీటిని తమ సొంతబైకుల మీద తీసుకొని వెళ్తూ ప్రమాదాలకు గురయ్యారు. కనుక జెవికె కిట్లలోని అన్ని ఐటమ్స్ ఒకేసారి స్కూల్ పాయింట్ వద్దకు చేర్చాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయాలి

మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా తెలంగాణలో మూడో వంతు ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం పాఠశాలలను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వరంగంలో మరిన్ని ఐఐటి, ఇతర పరిశోధనసంస్థలు, ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చొరవచూపాలి. విద్యారంగంలోని ఖాళీలన్నిటినీ భర్తీ చేసి తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలి. విద్యారంగ అభివృద్ధికి నిధులు కేటాయించాలి. విద్యారంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు జరపాలి. నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లాల్లో ప్రభుత్వరంగంలో డైట్, బిఈడి, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఫార్మసీ, వ్యవసాయ కళాశాలలు, నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### బోగీల సంఖ్య పెంచాలి

రైళ్లు భారత ప్రజల జీవనాడులుగా పేరు గావించినవి. మొన్నటి కరోనా లాక్‌డౌన్ ఎత్తివేసిన తరువాత క్రమక్రమంగా అన్ని రైళ్లను పునరుద్ధరించారు. కానీ ఉన్నత తరగతి ప్రజలు ప్రయాణించే ప్రీమియం రైళ్లుఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు.సాధారణ మెయిల్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను పూర్తిస్థాయిలో నడుపుటలేదు. ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేద ప్రజలు రైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగా ఉంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజారోగ్యానికి పొంచివున్న ప్రమాదం

**ఇరవైశాతానికిపైగా డాక్టర్లు, స్పెషలిస్టులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకొని అక్కడే స్థిరపడేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి స్వదేశాన్ని, బంధుమిత్రులను వదిలి వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న విదేశాలకు చేరుకొని అక్కడి ప్రజలకు సేవచేయాలని ఎందుకు ఆరాటపడుతున్నారో పాలకులు మనస్సు పెట్టి ఆలోచించాలి. వారికి అక్కడ లభిస్తున్న సదుపాయాలు, జీతభత్యాలు ఇక్కడ మన పాలకులు ఇవ్వలేకపోవడం వల్లనే అక్కడికి పోతున్నారనేది అందరికి తెలిసిందే. ఇన్ని లోపాలతో వైద్యఆరోగ్య వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కొవిడ్ లాంటి మరో ఉపద్రవం ఏది వచ్చినా తట్టుకునే పరిస్థితుల్లో భారత్ లేదు.**

దామెర్ల సాయిబాబా

'అప్పిచ్చువాడు వైద్యుడు... ఎప్పుడూ ఎడతెగక పారు ఏరు...'లాంటి వసతులు ఉన్న చోటునే నివాసానికి ఎంపిక చేసుకోవాలని సుమతీశతకకారుడు ఏనాడో చెప్పారు. వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో ఇంతకుమించిన ఉదాహరణ చెప్పక్కర్లేదు. ఆరోగ్యమే మహాభాగ్యమంటూ ప్రజారోగ్యమే తమ ధ్యేయమని పాలకులు ఎంతగా చెపుతున్నా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా వైద్యరంగానికి అంతగా ప్రాముఖ్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు అందించే దిశలో పాలకులు అడుగులు వేయలేదనే విషయం అటు కేంద్ర పాలకులు కానీ, ఇటు రాష్ట్రాల అధినేతలు కానీ వైద్యరంగానికి కేటాయించిన నిధులే వెల్లడిస్తున్నాయి. 140 కోట్లకుపైగా జనాభా కలిగిన భారత్ తన జిడిపిలో కేవలం ఒకటిన్నరశాతం ఆరోగ్యసేవలకు వ్యయం చేస్తున్నదంటే అర్థం చేసుకోవచ్చు. కొన్ని రాష్ట్రాలు కేవలం తమ డిఎస్‌డిపిలో ఒక్కశాతం కూడా నిధులు జనారోగ్యానికి కేటాయించలేకపోతున్నారంటే ఏ మాత్రం ప్రాధాన్యత ఇస్తున్నారో బోధపడుతున్నది. అలాని ఏమీ చేయలేదని చెప్పడం లేదు. ప్రజారోగ్యం కోసం దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టారు, పెడుతున్నారు. డాక్టర్లు, సిబ్బంది ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న మాట కూడా కాదనలేం. కానీ పెరుగుతున్న రోగాలు, జనాభాకు అనుగుణంగా అది సరిపోవడంలేదనే విషయం కూడా పాలకులకు తెలియందికాదు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థత బయటపడుతుందంటారు. మొన్న కరోనా మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నదనే విషయం ఎంతో ముందుగానే సమాచారం ఉంది. చైనాలో ఆ రక్కసి ఆవిర్భావం తరువాత భారత్‌లోకి ఆ రాక్షసి ప్రవేశించడానికి కొంతసమయం ఉన్నా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ఒక దశలో దాన్ని నియంత్రించేందుకు ప్రయత్నాలు చేసినా, అందుకు తగిన అవసరమైన వనరులు లేక చతికిలపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కరోనా వైరస్‌ను నియంత్రించడంలో కానీ, చివరకు కరోనా సోకిన వారికి కనీస వైద్యం అందించి ఆదుకోవడంలో డొల్లతనం బయటపడింది. అవసరం మేరకు పడకలు లేవు. సిబ్బందిలేరు. మందులు లేవు, చివరకు రోగనిర్ధారణ పరీక్షలను కూడా సమయానికి చేయలేని నిస్సహాయస్థితి. మెడికల్ హబ్‌గా దేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న హైదరాబాద్‌లోనే ఈ పరిస్థితి నెలకొన్నదంటే దేశంలో మారుమూలఉన్న గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. వ్యాధిబారిన పడినవారి చికిత్ససంగతి దేవుడెరుగు. రోగనిర్ధారణకు అవసరమైన పరీక్షలు చేయించుకోవడం కూడా గగనమైపోయింది. పడకలు కావాలన్నా, పరీక్షలు చేయించుకోవాలన్నా ముందుగా రిజర్వు చేసుకోవాలని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు సూచించాయి. కరోనాపై చేస్తున్న యుద్ధంలో ముందువరసలో ఉన్న డాక్టర్లు ఇతర సిబ్బందిని ఆవైరస్ రక్కసి వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా ఎందరో డాక్టర్లు ఆ రక్కసికి బలైపోయారు. చికిత్సఅందక ప్రాణాలు కోల్పోతున్న రోగుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోయింది. చెస్ట్ ఆస్పత్రిలో శ్వాస ఆడడం లేదని, ఆక్సిజన్ పెట్టడం లేదని, ఒక యువకుడు వాట్సాప్ వీడియో ద్వారా తన తండ్రికి తెలియచేసిన మరో గంటలోనే ప్రాణంవదిలాడు. మరొక ఇంజినీర్ శ్వాసకోశ సమస్యతో ఏ ఆస్పత్రికి వెళ్లినా చేర్చుకునేందుకు నిరాకరించారు. ఆ తర్వాత కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగాడు. ఒకటికాదు, రెండుకాదు అరడజన్ ఆస్పత్రుల మెట్లెక్కి ప్రాణాలు కాపాడాలంటూ ప్రాధేయపడ్డాడు.చివరకు తిరిగి తిరిగి ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి చేరుకోవడంతో అక్కడ చికిత్స అందిస్తుండగా ప్రాణాలు వదిలాడు. గుండెను పిండిచేసే హృదయవిదారకమైన ఇలాంటి సంఘటనలు దేశంలో కోకొల్లలుగా జరిగాయి.ఇక మరోపక్క కొవిడ్ బాధితులకు చికిత్స పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసిన కొన్ని కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాల తీరుపై నేటికీ కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు ప్యాకేజీలు ప్రకటించారు. బీదాబిక్కేకాదు మధ్యతరగతి ప్రజలు కూడా అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితులు ఆనాడు దాపురించాయి. దేశంలో నేటికీ అనేక ప్రాంతాల్లో అదే

## ఒక్క మాట

పరిస్థితి కొనసాగుతున్నది.డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు. అవసరం మేరకు సిబ్బంది లేరు.ఒకవేళ వారంతా ఉన్నా మందులు ఉండవు. ప్రాణాపాయం నుండి కాపాడే అత్యవసర మందులు సరేసరి. కనీసం మామూలు మందులు కూడా కొన్ని ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండడం లేదు. బయటకువెళ్లి కొనితెచ్చుకోమని చీటీలు రాసి ఇవ్వడం పరిపాటిగా మారిపోయింది. దీనికితోడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇచ్చేమందులు వాడితే పనిచేయవని,రోగాలు తగ్గవనే అనుమానాలు పెరిగిపోతున్నాయి. ఇంకొక పక్క నకిలీ, నాసిరకం మందులు విజృంభించి పోతున్నాయి. వీటిని నియంత్రించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కోట్లాది కుటుంబాలకు వైద్యం అందుబాటులో లేదు.భారత్ జనాభాలో 30 శాతానికి ఆరోగ్యబీమా సౌకర్యం లేదని నీతిఆయోగ్ ఏనాడో వెల్లడించింది. సర్వజన ఆరోగ్య రక్షణ కోసం 2018 సెప్టెంబరులో ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జనారోగ్య పథకాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోనే ప్రభుత్వ రాయితీ మీద నడిచే అతిపెద్ద పథకం ఇది.అయినా నేటికీ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కనీస వైద్యానికి నోచుకొని కోట్లాది మంది నిరుపేదలున్నారు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ సమస్యను కొందరు మరింతగా పెంచుతున్నారు. ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేస్తున్నవారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగా బోర్డుపెట్టుకొని వైద్యులుగా చెలామణి అవుతున్నారు. కనీసం మందుల పేర్లు కూడా స్పష్టంగా రాయలేనివారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇలాంటి వారు కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులకు రోగులకు మధ్య దళారులుగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అర్హతలు లేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్సతో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించేఅంశం. నేటికీ భారత్ ప్రజారోగ్యవ్యవస్థ కొవిడ్ వంటి ఉపద్రవాలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజారోగ్యాన్ని కాపాడే పరిస్థితుల్లో లేదని చెప్పొచ్చు. నగరాల్లో జనాభా పెరగడానికి అనారోగ్య సమస్యలు కూడా కారణాలవుతున్నాయి. గ్రామాల్లో వైద్యం అందుబాటులో లేకపోవడంతో నగరాలకు వలసబాట పట్టి అక్కడే ఏదో జీవనోపాధి చూసుకొని కాలం గడుపుతున్న నిరుపేదలు పెద్దసంఖ్యలోనే ఉన్నారు. రాను రాను నగరాలకువలసలు పెరిగిపోతున్నాయి.డాక్టర్ల కొరతతీవ్రంగా ఉంది. అల్లోపతితోపాటు హోమియోపతి,ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ తదితర అన్నివిభాగాల్లో కలిపి భారతదేశంలో లక్ష మంది జనాభాకు ఎనభైమంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టాకలిగిన అర్హులు లక్షకు ముప్పైఆరుమంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపదహారువేల మందికి ఒక డాక్టర్ ఉన్నాడు. ప్రతియేటా దేశవ్యాప్తంగా దాదాపు అరవైవేల మందికిపైగా ఎంబిబిఎస్ పట్టాతో డాక్టర్లుగా బయటకు వస్తున్నారు. ఇందులో అధికశాతం మంది ప్రైవేట్ విద్యాకళాశాలలో చదివినవారే. భారీగా రుసుము చెల్లించి, ఇతర ఖర్చులు పెట్టి డిగ్రీలు పొందినవారే. ప్రభుత్వరంగంలో కానీ, గ్రామీణ ప్రాంతాల్లో కానీ పనిచేయడానికి అంతగా ఇష్టపడడం లేదు. ఇరవైశాతానికిపైగా డాక్టర్లు, స్పెషలిస్టులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకొని అక్కడే స్థిరపడేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి స్వదేశాన్ని, బంధుమిత్రులను వదిలి వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న విదేశాలకు చేరుకొని అక్కడి ప్రజలకు సేవచేయాలని ఎందుకు ఆరాటపడుతున్నారో పాలకులు మనస్సుపెట్టి ఆలోచించాలి. వారికి అక్కడ లభిస్తున్న సదుపాయాలు, జీతభత్యాలు ఇక్కడ మన పాలకులు ఇవ్వలేకపోవడం వల్లనే అక్కడికి పోతున్నారనేది అందరికి తెలిసిందే. ఇన్ని లోపాలతో వైద్యఆరోగ్య వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కొవిడ్ లాంటి మరో ఉపద్రవం ఏది వచ్చినా తట్టుకునే పరిస్థితుల్లో భారత్ లేదు. క్షేత్రస్థాయిలో వాస్తవికతను దృష్టిలోఉంచుకొని వైద్య,విద్యరంగాలకు అవసరమైన ప్రాధాన్యత ఇవ్వాలి. అంతేకానీ దాహమైనప్పుడు బావి తవ్వుకున్నట్లుగా ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు ఏదో హడావుడి చేస్తే ప్రయోజనం ఉండదనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా ఆగని అఘాయిత్యాలు!

బి. మధుసూదన్‌రెడ్డి

ఈ మధ్యకాలంలో బాలికలపై జరుగుతున్న పైశాచిక హత్యాచారాలు అత్యంత హృదయవిదారకం. ప్రతి ఒక్కరి మనస్సుల్ని తీవ్రంగా గాయపరిచేవే! ఈ మధ్యకాలంలో అన్నెంపున్నెం ఎరుగని బాలికపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యాచారాలు, సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయి. అయితే ఈ ఘోర, కిరాతక, దుర్మార్గపు చర్యలకు పాల్పడింది ఎక్కువ శాతం టీనేజ్ కుర్రాళ్లు కావడం, అందులో పెద్ద పెద్ద హోదాలలో ఉన్న వారి పిల్లలు సైతం ఉండడం ఏమాత్రం జీర్ణించుకోలేని విషయం. దీన్నిబట్టి ఈ సమాజంలో డబ్బు, గొప్ప పేరు ప్రతిష్టలు ఉన్న కొంతమంది తల్లిదండ్రులు విపరీత, విచ్చలవిడి స్వేచ్ఛను తమ పిల్లలకు ఇవ్వడం కూడా చేజేతులారా తమ పిల్లలను పెడద్రోవలో పయనించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లయింది. ఒక విధంగా చెప్పాలంటే దిశ వంటి కఠిన చట్టాలను ఎన్ని తీసుకువచ్చినా ఆడపిల్లల భద్రత రోజురోజుకు తీవ్ర ప్రశ్నార్థకంగా మారుతుండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. దీనికంతటికి ప్రధానకారణాలు ఒక్కసారి పరిశీలిస్తే తల్లిదండ్రులు తమతమ పనుల్లో తీరిక లేకుండా ఉంటూ తమ పిల్లల పర్యవేక్షణ విషయాన్ని గాలికి వదిలేయడం, కొంత మంది తల్లిదండ్రులు పట్టించుకున్నా పిల్లలు వినకపోవడం, ఏదోలా వేలాది రూపాయల ఫీజులు కట్టి కాలేజీలకు పంపిస్తే తమ బాధ్యత తీరిపోయిందని భావించి, తమ పిల్లల వ్యవహారశైలి, చెడు నడవడిక పట్ల అత్యంత అశ్రద్ధగా వ్యవ హరించడంతో టీనేజ్ కుర్రాళ్లు అదుపుతప్పి చెడు స్నేహాల బారినపడి, మత్తుపదార్థాలకు వివిధ రకాల వ్యసనాలకు అల వాటుపడి ఇలాంటి పైశాచిక హత్యాచారాలకు తెగబడుతున్నారు అనేది ఎవరు కాదనలేని వాస్తవం. అదే విధంగా యూట్యూబ్ వంటి ఛానెళ్లు, సినిమాలు, సీరియల్స్‌లో చూపించే అత్యంత అసభ్యకరమైన జుగుప్సాకరమైన సన్నివేశాలు, అగ్రవేశాలు,ఉద్రేకం, హింసాకాండతో కూడిన ఎపిసోడ్లు కూడా టీనేజ్ కుర్రాళ్లపై విపరీత ప్రభావం చూపి వారు తమ విలువైన జీవితాలను ఇలా సర్వనాశనం చేసుకోవడానికి కేంద్ర బిందువుగా నిలుస్తున్నాయి అనేది అక్షర సత్యం. ఏదిఏమైనా ప్రస్తుత సమాజంలో ప్రతిరోజూ ఏదో ఒక నిర్మానుషమైన ప్రదేశంలో ఆడపిల్లలపై అఘాయిత్యాలు పేట్రేగిపోతూ, నిరాటంకంగా యధేచ్ఛగా కొనసాగుతూ ఆడప్లిలలు గల తల్లిదండ్రులకు ఎనలేని తీవ్ర గర్భశోకాన్ని తీరని ఆవేదనను మిగుల్చుతున్నాయనే చేదువాస్తవం మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరి హృదయాలను తీవ్రంగా గాయపరిచేదే. ఏమైనా అత్యంత రక్షణాత్మక బ్రహ్మాస్త్రం వంటి శక్తివంతమైన దిశ యాప్‌ను ప్రతి ఇంటిలోని ఆడపిల్లలు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా మరింతగా చైతన్యం, అవగాహన తీసుకురావాల్సిన గురుతర బాధ్యత పోలీసు డిపార్టుమెంట్ వారిపై ఎంతైనా ఉంది. అదే విధంగా చెడు దోవలో, వక్రమార్గాన పయనిస్తూ, ఆడపిల్లల పట్ల అసభ్యంగా, నీచంగా ప్రవర్తించే టీనేజ్ కుర్రాళ్లపై పోలీసు డిపార్ట్‌మెంట్ వారు అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ, వారిపై కొరడా ఝుళిపించాల్సిన అవశ్యకతతోపాటు చట్టం అంటే తమ చుట్టం కాదని, అది ఒక చెలగాటం అని, దానితో పెట్టుకుంటే తమ జీవితాలకు నామరూపాలు ఉండవని, తమ బతుకులు అధోగతి పాలు అవ్వడం, జైలు ఊచలు లెక్కబెట్టడం తథ్యం అనే భయాన్ని మన పోలీసు డిపార్టుమెంట్, న్యాయవ్యవస్థ ఈ టీనేజ్ కుర్రాళ్లకు కలిగించేలా చేయడం తక్షణ కర్తవ్యం, బాధ్యత వారిపై ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా ఆడపిల్లలపై జరిగే అఘా యిత్యాలకు పూర్తిస్థాయిలో సంపూర్ణంగా ఫుల్‌స్టాప్ పడాలి. వారి రక్షణ ప్రశ్నార్థకం కాకుండా వారికి అన్ని విధాలా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కల్పించేలా ప్రతి ఒక్క ప్రజానీకం యుద్ధ ప్రాతిపదికన అవిరళ కృషి సల్పాలి. ●

# మావోయిస్టుల మనసు మారదా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

మావోయిస్టు అగ్రనాయకుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశారు. ఈ మేరకు ఆ పార్టీ మీడియా ప్రతినిధి అభయ్ ఒక ప్రకటనలో తెలిపారు. కోటి రూపాయల రివార్డుగల కామ్రేడ్‌ను కోల్పోయిన ఆ పార్టీకిది తీరని నష్టం. కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడిని పోగొట్టుకోవడమంటే వారి ఉద్యమానికిది పెద్ద దెబ్బ. దండకారణ్యంలో సెంట్రల్ రీజినల్ బ్యూరో కార్యదర్శిగా ఎన్నో దాడులకు వ్యూహరచన చేసి అనేక మంది పోలీసులు,రాజకీయ నాయకుల హత్యల వెనుక ఆయన హస్తముందని బలంగా విశ్వసిస్తున్నారు. ఆ రకంగా పార్టీలో ఆయనకు గుర్తింపు లభించింది. ఏకంగా అలా పొలిట్‌బ్యూరోలో స్థానం సంపాదించారు. గత సంవత్సరం తెలంగాణ మావోయిస్టుపార్టీ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు నారాయణ అలియాస్ హరిభూషణ్, మరో ప్రముఖ నాయకురాలు భారతక్క కొవిడ్ మహమ్మారి బారినపడి అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. వాస్తవానికి కొవిడ్‌కు గురై అసువులు బాసిన మావోయిస్టులు చాలా మందే ఉన్నారు. బయట ప్రపంచానికి తెలియని ఇంకా ఎందరో అనారోగ్యాంతో దండకారణ్యంలో కాలం చేశారు. తాజాగా కటకం సుదర్శన్ దండకారణ్యంలో గుండెపోటుకు గురై మరణించాడు. మూడేళ్ల క్రితం రామన్న అనే మరో మావోయిస్టు నాయకుడు సైతం గుండెపోటుతో మరణించాడు. అంతకుముందు సంవత్సరం మరో మావోయిస్టు అగ్రనేత అక్కిరాజు హరగోపాల్ అలియాస్ ఆర్కే దండకారణ్యంలోనే అనారోగ్యంతో కన్నుమూసిన విషయం విదితమే. అంతకు పూర్వం మలేరియా కారణంగా మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులతోపాటు మరికొందరు ముఖ్యులు మరణించారన్న సంగతి మరవరాదు.ఇలా అన్నీ దుర్వార్తలే తప్ప ప్రజలు గొప్పముందడుగు వేశారని గాని, వారి జ్ఞానస్థాయి పెరిగి ఆర్థికంగా ఎదిగారని గాని మంచి వార్తలేవీ లేవు. దశాబ్దాల తరబడి ఇలా అడవుల్లో అరణ్యాలలో మావోలు కన్నుమూస్తే ఏమిటి ప్రయోజనం? ఏ ప్రజలకు ఉపయోగం?అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. కాని సమాధానం కనిపించదు. 2021 సంవత్సరంలోనే తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో గడ్చిరోలి జిల్లా అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మహారాష్ట్రకు చెందిన కేంద్ర కమిటీ ముఖ్యనాయకుడు మిలింద్ తేల్‌తుమ్డే మరణించాడు. అతనితోపాటు మరో 15 మంది ముఖ్య మావోయిస్టులు మృతి చెందారు. అనేక అత్యాధునిక ఆయుధాలను కోల్పోయారు. కోలుకోలేని భారీ నష్టం చవిచూశారు. ఇదంతా దేనికి సంకేతం? మావోలు యుద్ధం చేస్తున్నారనడానికి ఇంతకన్నా బలమైన ఉదా



హరణ ఇంకేముంటుంది? దశాబ్దం క్రితం ఉత్తర తెలంగాణ నుంచి మావోయిస్టుపార్టీలో ఉన్నతస్థాయికి ఎదిగిన కీలక నాయకుడు మల్లో జులకోటేశ్వరరావు అలియాస్ కిషన్ దశాబ్దం కిందట పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కన్నుమూశాడు.మరో కీలక నాయకుడు రాజ్‌కుమార్ అలియాస్ ఆజాద్ సైతం ఆదిలాబాద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఇలా చెప్పుకుంటూపోతే అన్నీ నిరాశజనకమైన సంగతులే. ఇలా ఒక్కొక్కరు అసువులు బాస్తే, కొత్త తరం నాయకత్వం మృగ్యమవుతూ ఉంటే ఎక్కడికీ ప్రస్థానం? అన్న ప్రశ్న తప్పని సరిగా ప్రతి చైతన్యవంతమైన పౌరుడు వేసుకోవలసిన సమయమిది. విచిత్రమేమిటంటే ఛత్తీస్‌గఢ్‌లో పార్టీలో ఆధిపత్యం కోసం, విరోధంతో మావోయిస్టు నాయకులనే కిందిస్థాయి వారు కాల్చిచంపిన సంఘటనలు కోకొల్లలు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్లలో మావోయిస్టులు మరణించిన ప్రతిసారి ఇది ఇన్‌ఫార్మర్ల పనే అంటూ అమాయక ఆదివాసీ యువకులను మావోయిస్టులు హతమార్చారు. ఒకేసారి పదుల సంఖ్యలో ఆదివాసీలను ఛత్తీస్‌గఢ్‌లోనే చంపి మరణ మృదంగం మోగించారు. విప్లవమంటే ఇలా ఉంటుందా? ప్రజల సమాధులు పెంచడమే విప్లవమా? అన్న అనుమానం కలిగేలా మావోయిస్టుల కార్యక్రమాలుంటే ఇదంతా దేనికి సంకేతం? అద్భుతశక్తిసామర్థ్యాలు,ఆలోచనల బలిమి గలవారు ఇలా నిరర్థక, నిష్ఫల మార్గంలో ప్రయాణిస్తూ అభివృద్ధిని ఆటంకపరచడం, జరిగిన కొద్దిపాటి అభివృద్ధిని ధ్వంసం చేయడం వల్ల ఒరిగిందేమిటి? ఒరగబోయేదేమిటి అన్న ప్రశ్న మావోయిస్టు సైతం ఆత్మ విమర్శ చేసుకోవలసిన సందర్భమిది. ప్రజాస్వామ్యయుగంలో తుపాకి ద్వారా రాజ్యాధికారం కల్ల అని గమనించాలి. ఓవైపు భారతదేశం గొప్ప ఆర్థికశక్తిగా సాంకేతికరంగంలో అగ్రగామిగా నిలుస్తూ ప్రపంచాన్నే ఆశ్చర్యపరుస్తున్న సందర్భంలో వృద్ధిరేటు ఎవరూ ఊహించని రీతిలో దూసుకుపోవడాన్ని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, నిపుణులు అభినందిస్తుంటే, చైనాను కాదని అనేక ఆధునిక పరిశ్రమలు, సంస్థలు భారతదేశంలో భారీగా పెట్టుబడులు ఉపాధిని పెంచగా మొత్తం సమాజం ఉన్నతీకరణ దిశగా బలంగా అడుగులు వేస్తున్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తున్నది. మావోయిస్టులు సాయుధ పోరాటమంటూ, తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారమంటూ నినాదాలు చేస్తూ జనారణ్యానికి దూరంగా, ఉత్పత్తి శక్తులకు బహుదూరంగా దండకారణ్యంలో మకాం వేస్తే ఒరిగేది ఏమిటి? ఇంత అహేతుక పద్ధతిని అనుసరిస్తే ఎలా? అమెరికా, ఆస్ట్రేలియా జర్మనీ, జపాన్ దేశాధినేతలే భారత పలుకుబడికి, వృద్ధి తీరుకు ఫిదా అవుతుంటే మావోల మాటలకు మాన్యత లభిస్తుందా? 19-20వ శతాబ్దపు సిద్ధాంతాలు, ప్రాపంచిక దృక్పథం 21వ శతాబ్దపు కృత్రిమ మేధ ఆధారంగా సమాజం పురోగమిస్తున్న తరుణంలో అన్వయమవుతుందని విశ్వసించడం అందుకుగాను రక్తపుటేరులు పారించడం దారుణం, దుర్మార్గం. ప్రజల సాధికారత పెంచే వ్యక్తులు,శక్తులు, పార్టీలకే చరిత్రలో స్థానంలో ఉంటుంది తప్ప విప్లవం పేర విధ్వంసాలను, నరమేధాలకు పాల్పడే వారికి కాదు. మావోయిస్టులు వర్తమానాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుని జీర్ణించుకుని కొత్త కార్యాచరణతో ముందుకొస్తారని ఆశిద్దాం. ●

# విద్యార్థులపైనే దేశభవిష్యత్

గుంటూరు విద్య, జూన్9, ప్రభాతవార్త: దేశ భవిష్యత్ విద్యార్థుల మీదనే ఆధారపడి ఉందని, అందుకు విద్యార్థులు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ ముందున్న సవాళ్లను అధిగమించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అనానరు.. శుక్రవారం ఆర్‌విఆర్ అండ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కళాశాల 8వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు వెంకయ్యనాయుడు



**టెక్నాలజీకి అనుగుణంగా ముందున్న సవాళ్లను అధిగమించాలి**

**-విద్యార్థులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపు**

ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పాల్గొన్నారు. కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, అంకుర పరిశ్రమల స్థాపనలో ప్రపంచంలోనే భారతదేశం 3వ స్థానంలో నిలవటం ఆనందదాయకమన్నారు. ప్రథమ



స్థానానికి చేరే విధంగా విద్యార్థులు కృషిచేయాలన్నారు.. ప్రపంచం వేగంగా ముందుకు దూసుకుపోతున్న తరుణంలో భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటే విధంగా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థులు మాతృభాషను ప్రేమించాలని, భారతదేశంలో నూతనంగా 14 కళాశాలల్లో మాతృభాషలో విద్యా కోర్సులను ప్రవేశ పెట్టటం జరిగిందన్నారు.



విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులను ఇష్టంగా కష్టపడాలని అపుడే విజయాలు సులభతరం అవుతాయన్నారు.. భారతదేశ కుటుంబ వ్యవస్థకు సంస్కృతీ సంప్రదాయాలకు విదేశాల్లో ఒ క ప్రత్యేక గౌరవస్థానం కలిగి ఉందని తెలిపారు. తానూ విద్యార్థి దశ నుంచే కష్టపడుతూ సమాజంలో ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లటం వలనే దేశంలో అత్యున్నత స్థానాలకు చేరుకోగలిగామన్నారు.. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున వర్సిటీ విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక రగంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన ఆవిష్కరణలు చేయాలని, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల 2019-23 సంవత్సరంలో 35వ బ్యాచ్‌కు చెందిన 1177 మంది విద్యార్థుల్లో డిగ్రీ పూర్తిచేసుకున్న 991 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, సివిల్, మెకానికల్, కెమికల్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగాల్లో అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను అతిథుల చేతులమీదుగా అందజేశారు.

పూర్తివివరాలు మెయిన్‌లో

## నాడు నేడు పథకం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

**బాపట్ల.జూన్9,ప్రభాతవార్త :** విద్యాసంవత్సరం ప్రారంబానికి ముందుగానే నాడు నేడు కింద పాఠశాలలన్నింటిలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. మండల పరిధిలోని అప్పికట్ల గ్రామంలోని జడ్పీ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ. 42 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్



జగనన్న విద్యాకానుక కిట్లను పరిశీలిస్తున్న జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాషా

శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోప్రతి గదిలో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపై ముఖ్యంగా ఆరా తీసారు. తల్లిదండ్రుల కమిటి అద్వర్యంలోనే పనులు కొనసాగాలన్నారు. పాఠశాల ప్రారంభానికి ముందుగానే భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆయన ఆదేశించారు.ప్రాథమికంగా మరుగుదొడ్లు,విద్యుత్,మంచినీటి సదుపాయం కల్పించాలన్నారు.డిజిటల్ తరగతి గది పనులలో పురోగతి ఉండాలన్నారు. అన్ని పాఠశాలలకు ఏర్పాటు చేస్తున్న ల్యాబ్ లపై వివరాలను అడితి తెలుసుకున్నారు. జగనన్న విద్యాకానుక కిట్‌లో విద్యార్థులకు పంపిణి చేయనున్న వస్తువులను అఆయన పరిశిలించారు. పాఠశాలకు వచ్చిన రాతపుస్తకాలు,పాఠ్యపుస్తకాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్ధేశించిన 10 అంశాలలో రూ. 15.32 లక్షల విలువైన పనులుజరిగాయాని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెల్లారు.ఆయన వెంట ఆర్‌డివో జి.రవిందర్,డీఈవో పివిజే రామారావు,తహశీల్దార్ సుధారాణి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, లోకేష్ భద్రతపై వైకాపా కుట్రలు

: 'ప్రత్తిపాటి' విమర్శ

చిలకలూరిపేట,జూన్9,ప్రభాతవార్త: టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పై వైకాపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు జడ్‌ప్లస్ భద్రతపై వైకాపాకు ఎందుకంత కడుపుమంట అని ప్రశ్నించారు. జడ్‌ప్లస్ భద్రత తొలగించాలని పదేపదే ఎందుకంటున్నారని, చంద్రబాబుకు కల్పిస్తున్న భద్రతపై సభాపతి, ఉప సభాపతి చేసిన వ్యాఖ్యల వెనుక ఉద్దేశమేమిటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని చంద్రబాబుపై కుట్ర ప్రణాళిక చేస్తున్నారనే అనుమానం కలుగుతుందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పరాజయం అంచున ఉన్నారని, చంద్రబాబు, లోకేష్‌కు ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే భాద్యత అని అన్నారు. ముందస్తు ఎన్నికలు అని నిన్నటిదాక హడావుడి చేసి రెవెన్యూ గ్రాంట్



మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

విడుదలయ్యాక షెడ్యూలు ప్రకారమే ఎన్నికలు అని జగన్ అంటున్నారని, కేంద్రం విడుదల చేసిన రూ10వేల కోట్లు, పోలవరానికి వచ్చే 13వేల కోట్లు నిధులను కాజేయాలనే దురుద్ధేశంతో ముందస్తుకు ఎన్నికలకు జగన్ వెళ్లడంలేదని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. సిపిఎస్ కాదు జీపిఎస్ అంటూ ఉద్యోగులను మోసం చేసిన చరిత్ర జగన్‌దేనని అన్నారు. రాక్షస పాలన అంతమొందించేందుకు, చంద్రబాబును సిఎం చేసేందుకు ఎంతవరకైనా పోరాడతామని ప్రత్తిపాటి తెలిపారు. తాను మాట్లాడిన మాటలను వక్రీకరించి వైకాపా దుష్ప్రచారం చేస్తుందన్నారు. పూర్తి వీడియే చూస్తే కానీ వాస్తవంగా నేనేమి మాట్లాడానో తెలుస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోని పట్టించుకోవక్కర్లేదని వైసిపి నాయకులు,మంత్రులు అంటున్నారని, జగన్ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలలో 98శాతం వెకాపా అమలుచేయలేదని ప్రత్తిపాటి తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడేవారి త్యాగాలను పార్టీ గుర్తిస్తుందని, చంద్రబాబు నిర్ణయాన్ని ఎవరైనా శిరసావహించాలిసిందేనని ప్రత్తిపాటి తెలిపారు. మాతృభూమి రుణం తీర్చుకునేందుకు ఎన్నారైలు చేస్తున్న సహకారంతోపాటు, రాక్షసపాలన అంతమొందించేందుకు చంద్రబాబు చేస్తున్న పోరాటానికి కూడా ఎన్నారైలు సహకరిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

# గుంటూరు వార్త

## లాంఫాంలో జూన్ 12న విత్తన మహోత్సవం


**నరసరావుపేట టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :** ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లాంఫాంలో వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 12వతేదీన విత్తన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాన శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.వరప్రసాదరావు తెలిపారు. నాణ్యమైన విత్తనాలను అందించేందుకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. 19 రకాల వరి విత్తనాలు, నాలుగు రకాల కంది, తొమ్మిది రకాల మినుము, మూడు రకాల పెసర, ఏడు రకాల వేరుశనగ, ఐదు రకాల రాగులు వంటి వాటిని రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు : 9396848380 అనే నెంబర్‌ను సంప్రదించాలని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోఆర్డినేటర్ సి.హెచ్.వరప్రసాదరావు ఈ సందర్భంగా కోరారు.

# బిసి కులగణనకు కట్టుబడి ఉన్నాం

**-వైకాపా బిసి విభాగ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి**

గుంటూరు, జూన్9, ప్రభాతవార్త ప్రతినిధి: సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు అన్నిపదవుల్లో అగ్రప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర వైకాపా కోఆర్డినేటర్, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు.. వైకాపా కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ బిసి, వాణిజ విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇన్‌చార్జిలు, జిల్లా అధ్యక్షులతో విడివిడిగా విజయసాయిరెడ్డి సమావేశాలు నిర్వహించారు.. పార్టీ బిసి విభాగ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి నేతృత్వంలో బిసి విభాగ సమావేశం జరిగింది.. ఈసమావేశాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి మాట్లాడారు.. విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బిసి మహాసభను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు.

పార్టీ పలువిభాగాల నేతలతో విజయసాయి సహపంక్తి భోజనం



బిసి విభాగ అనుబంధ కమిటీలు ఏర్పాటు త్వరితగతిన పూర్తిచేయటం ద్వారా పార్టీ పటిష్టతకు దోహదం చేస్తాయని, అదేవిధంగా త్వరితగతిన జిల్లాస్థాయి మండల స్థాయి కమిటీలను భర్తీ చేయాలని కోరారు.. పార్టీ బిసి విభాగానికి ఉపాధ్యక్షులు నియమించేందుకు పరిశీలిస్తున్నామని తెలిపారు. చిత్తశుద్ధితో పనిచేసి వచ్చే ఎన్నికలోల గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. ఈనాలుగేళ్ల కాలంలో బిసిలకు జరిగిన లబ్దిని వారికి తెలియజేయాలని కోరారు.సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అడుగడుగునా సామాజిక న్యాయం అమలు చేస్తున్నారని, అన్ని పదవుల్లో బిసిలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. రాజ్యసభ ఎంపిలుగా, ఎమ్మెల్సీలుగా, జడ్పీ ఛైర్మన్లుగా, మునిసిపల్ ఛైర్మన్లుగా, కార్పొరేషన్ ఛైర్మన్లుగా నామినేటెడ్ పదవుల్లో




వైకాపా బిసిలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో 139 వెనుకబడిన కులాలకు 56శాతం సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.బిసి సంఘాలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న బిసి కులగణనకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.. రాష్ట్రంలో బిసి కుల గణన చేపట్టాలని ఎపి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకోసం ప్రభుత్వం కమిటీని ఏర్పాటుచేసిందన్నారు. బిసి జనాభా లెక్కింపును ఈ కమిటీ అధ్యయనం చేయనుందని తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణకు బిసి కులం కాలమ్‌చేర్చి కులగణన చెపట్టాలంటూ కేంద్రాన్ని కోరుతూ ఎపి ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసిందని గుర్తుచేశారు.. చివరగా వాణిజ్య విభాగ అధ్యక్షుడు కుప్పం ప్రసాద్, పల్లెపోతు మురళీకృష్ణ నేతృత్వంలో వాణిజ్య విభాగ సమావేశాన్ని నిర్వహించారు.

### రాష్ట్రవ్యాప్తంగా 'ఆరోగ్యశ్రీ' ద్వారా గర్భిణీలకు

# అల్ట్రా, టిఫా స్కానింగ్ ఉచిత సేవలు

**మంత్రి రజనీ**

**గుంటూరు, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగాఅన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో గర్భిణీలకు అల్ట్రా, టిఫా స్కానింగ్ సేవలు ఉచితంగా అందిస్తున్నామని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి విడదల రజనీ అన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చబడిన రెండు అల్ట్రా సౌండ్, ఒక టిఫా స్కాన్ గర్భిణీలకు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా గుంటూరులోని వేదాంత ఆసుపత్రి నుంచి మంత్రి రజనీ, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హరింధర్ ప్రసాద్, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్‌తో కలిసి






ప్రారంభించారు. తొలుత మంత్రి గర్భిణీలకు, అల్ట్రా, టిఫా స్కానింగ్ సేవలను అధికారికంగా ప్రారంభించారు. స్కానింగ్‌లు చేస్తున్న తీరును దగ్గరుండి పరిశీలించారు. గర్భిణీలతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారికి పౌష్టికాహార కిట్‌లను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రజనీ మాట్లాడారు.. ఎంతో ఖరీదైన ఈ సేవలను ఇప్పటి వరకు రోగులు డబ్బులు చెల్లించి చేయించుకోవాల్సి ఉండేదని, ఇపుడు ప్రభుత్వమే ఈ ఖర్చును భరిస్తుందని తెలిపారు. ఏటా 64వేల మందికిపైగా టిఫా స్కానింగ్ అవసరం ఉంటుందని భావిస్తున్నామని అన్నారు. అందుకు దాదాపు రూ.7కోట్లు ఖర్చవుతుందని, ఆ మొత్తాన్ని ఇకపై ప్రభుత్వంమే భరిస్తుందని అన్నారు..

పూర్తివివరాలు మెయిన్‌లో

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించిన సిఎం

**రేపల్లెరూరల్, జూన్ 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని రంగాల్లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించన ఎకైక వ్యక్తి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ వార్డులోని ఎస్సీ కాలనీ ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి నివేశన స్థలాలు ఇవ్వటంతో స్వచ్ఛంధ సంస్థల ద్వారా గృహాలు నిర్మించటం జరుగుతుందన్నారు. సుమారుగా ఒకొక్కరికి రూ.10లక్షల ఆస్తి చేకూరినట్లేనన్నారు. ఏ



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ఇంటికెళ్ళినా ప్రభుత్వ పథకాలు మాకు అందాయని, ఒకొక్క కుటుంబానికి రూ.1లక్ష రూపాయల నుండి రూ.5లక్షల వరకు లబ్ధి చేకూరటం జరిగిందని ప్రజలే చెబుతున్నారన్నారు. అధికారం చేపట్టినాటినుండి ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని, సిపియస్‌ను రద్దు చేయాలని, ఉద్యోగులు చేస్తున్న డిమాండ్‌ను గత రెండ్రోజుల క్రితం క్యాబినెట్ సమావేశంలో సిపియస్‌ను రద్దు చేసి ఉద్యోగుల కళ్ళల్లో వెలుగులు నింపారన్నారు. పదివేలకు పైగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించటంతో ఆ కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ నాయకులు పయ్యావుల కేశవ్ విద్యుత్ రంగంపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసింది ఆ నాటి ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ నాయకుడు చంద్రబాబునాయుడేనని స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు చేసిన నష్టాన్ని పూడ్చేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తుంటే పయ్యావుల కేశవ్ విద్యుత్ రంగాన్ని నాశనం చేశారని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలల్లో విశేషణ స్పందన లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బుడా ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టామంగాసుబ్బారావు, వైస్ ఛైర్మన్లు గుజ్జర్ల ప్రశాంత్‌కుమార్, పికె.వి.గుప్తా, అల్లంశెట్టి శ్రీనివాసరావు, పట్టణ వైసిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమీషనర్ పి.విజయసారధి, తహశీల్దారు మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## మురుగునీటిని తాగేదెలా..!

**ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు - మహిళల ఆవేదన**

**కారంపూడి, జూన్ 9 ప్రభాతవార్త:** వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఉన్నతాధికారులు పదే పదే చెబుతున్నా తాగునీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారనే చెప్పవచ్చు. మండల కేంద్రమైన కారంపూడిలోని దాచేపల్లి రహదారిలో సరఫరా అయ్యే నీరు మురుగునీరుగా రావడం జరుగుతోంది. ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన బోరు నుంచి బురదగా, వానపాములు వస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గత నెల రోజుల నుంచి వస్తున్న మురుగునీరు ఎలా తాగాలని ప్రశ్నిస్తున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని మహిళలు అన్నపురెడ్డి మల్లీశ్వరి, పలిశెట్టి సైదమ్మ తదితర మహిళలు వాపోయారు. మంచినీరు సరఫరా చేయాలని శుక్రవారం మహిళలు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చారు. కార్యాలయంలో అధికారులెవరూ అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగి వెళ్లారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్ ఆ ప్రాంతానికి వెళ్లి నీటిని పరిశీలించారు. గ్రామ పంచాయతీ ద్వారా సరఫరా చేసే నీరు కొద్దిసేపు మురికిగా, మరికొద్దిసేపు తేటగా ఉంటాయని



బోరు నుంచి వస్తున్న మురుగునీరు

తెలిపారు. పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బోర్ల నుంచి పట్టణంలోని పలు ప్రాంతాలకు పంచాయతీ అధికారులు నీటిని సరఫరా చేస్తున్నారు. పైపులైన్ల లీకులతో బురదగా నీరు పోవడం, మరికొన్ని చోట్ల పైపులైన్లు సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రోజులు తరబడి నీరు సరఫరా కాకపోవడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పైపులైన్లు మరమ్మతులు చేపట్టి తాగునీరు సజావుగా అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



మురుగునీటిని బాటిల్‌లో పట్టి చూపిస్తున్న మహిళ

**పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్**

మురికిగా ఉన్న నీరు వస్తుందన్న విషయం తెలుసుకొని ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించామని, బోరు నూతనంగా ఏర్పాటు చేయడం వలన అలా వస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నూతన బోరు ఏర్పాటు చేయాలని ఆదేశించారని, రెండు రోజుల్లో నూతన బోరు ఏర్పాటు చేసి మంచినీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్ తెలిపారు.

# పేదల ప్రయోజనం సంక్షేమానికి నాంది పలికింది తెదేపా

**మాజీ మంత్రి ఆలపాటి**

**తెనాలి, జూన్ 9, ప్రభాత వార్త :** పేదల ప్రయోజనానికి సంక్షేమ ఫలాలను చేరువ చేసి వారి జీవితాల్లో వెలుగు నింపే కార్యచరణకు నాంది పలికింది తెలుగుదేశం ప్రభుత్వమేనని భవిష్యత్‌లో కూడా సంక్షోభం లేని సంక్షేమ సేవలను అందించగల సమర్ధత గల నాయకుడు నారా చంద్రబాబునాయుడేనని తెలుగుదేశం పార్టీలో చేరిన పలువురు యువకుల నుద్దేశించి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక 11వ వార్డులోని గురవయ్య కాలనీలోని గురవయ్య సెంటర్‌లో శుక్రవారం రాత్రి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి అల్లం లక్ష్మీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలోని



50మందికిపైగా యువకులు, మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ అధ్యక్షత వహించగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పార్టీలో చేరేందుకు వచ్చిన యువతకు మహిళలకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ 11వ వార్డు పరిదిలో గత ఐదు సంవత్సరాల క్రితం అపరిష్కృతంగా ఉన్న ఇళ్ళ పట్టాల సమస్యపై స్పందించి పట్టణం మొత్తం మీద 75శాతం మందికి వారు ఉన్న ప్రదేశాల్లో ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. తొలినుండి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఆవిర్భవించాకే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సంక్షేమ ఫలాల పంపిణీ అనే అంశానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, ఆ దిశగా పేద వర్గాల జీవితాల్లో అన్న నందమూరి తారక రామారావు వృద్దులకు వృద్దాప్య పెన్షన్‌ను రూ.30లతో ప్రారంభించగా గడచిన 2014సంవత్సరానికి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వృద్దాపయ్య పెన్షన్‌ను రూ.2వేలకు పెంచారని, మహిళలకు ఆస్తిలో హక్కు, మహిళలకు దీపం పదకం ద్వారా గ్యాస్ పొయ్యిలు అందించడం పక్కా ఇళ్ళ నిర్మాణం ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చంద్రబాబు హయాంలో అమలు అయ్యాయని,ఏ పండుగ వచ్చినా పండుగ రేషన్ ప్రత్యేకంగా ప్రతి కుటుంబానికి లభించేదని, నెలవారి రేషన్‌లో బియ్యంతో పాటు వివిధ రకాల సరుకులు ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వందేనని చెబుతూ రానున్న రోజుల్లో మహిళా శక్తి పేరిట ఎన్నో ప్రయోజనాలను చంద్రబాబు ప్రభుత్వం ద్వారా పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు తెలుగుదేశం విజయానికి సంఘటితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం

**తెనాలి, జూన్ 9, ప్రభాత వార్త :** సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భిన్నమైన సంక్షేమ కార్యక్రమాలతో అభివృద్ధి పధకాలకు తగురీతిన ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సంగంజాగర్ల మూడి గ్రామంలో గాంధీబొమ్మ సెంటర్ నుండి 4వ రోజుగా గడప గడపకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే



వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, పలువురు వైసిపి నాయకులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు వెంట రాగా ప్రతి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబంలో ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందుతున్న వివరాలు తెలుసుకుంటూ వారికి చేకూరుతున్న ప్రయోజనాలను వివరించారు. ఎటువంటి అవినీతి తావు లేకుండా నేరుగా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అండగా నిలవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండలంలోని పలువురు వైసిపి నాయకులు, వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సేవకు తోడుగా సామాజిక సేవలు కొనసాగుతున్నాయి

**తెనాలి, జూన్ 9, ప్రభాత వార్త :** సమాజంలో భక్తిత్వాన్ని పెంపొందించేందుకే ఆలయ వ్యవస్థ ఉందని ఆ దిశగా కాళీమాత ఆలయంలో ఆధ్యాత్మిక చింతన కార్యక్రమాలతో పాటుగా సమాజం పట్ల బాధ్యతగా సామాజిక సేవలను కూడా నిర్దిష్టమైన ప్రణాళికతో కొనసాగిస్తున్నామని కాళీమాత ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మడి రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక



బుర్రిపాలెం రోడ్డులోని కాళీమాత గుడి సెంటర్‌లో పేద వర్గాలకు అన్నదాన సేవలను నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి గుమ్మడి రమేష్ మాట్లాడుతూ నెలలో మొదటి శుక్రవారం కాళీమాత అన్నప్రసాద సేవలను ఓ కార్యచరణగా కొనసాగిస్తున్నామని వీటితో పాటుగా ఈ వేసవిలో చలివేంద్ర సేవలు ఏర్పాటు చేశామన్నారు. వందలాది మంది అన్నార్తులకు అన్నదాన సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, మెడికల్ సుబ్బారావు, పి.రామకృష్ణ, సి.హెచ్.హనుమంతు, కందేపు సీతారామయ్య, పి.వెంకట్రావు, సుంకర రాజాబాబు, నక్కా వెంకటేశ్వర్లు, అంకిరెడ్డి, వెంకటేశ్వర్లు, శివాజీ, అడపాల నాగేశ్వరరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థపై ప్రజలు అవగాహనతో మెలగాలి

**తెనాలి, జూన్ 9, ప్రభాత వార్త :** న్యాయ వ్యవస్థపై ప్రజలు అవగాహనతో మెలగాలని సీనియర్ ఎపిపి సుకుమార్ అన్నారు. స్థానిక టాలెంట్ ఎక్స్‌ప్రెస్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి కోర్టు ఎంఎం జువినిలి జస్టిస్ బోర్డు కోర్టు గుంటూరు సీనియర్ ఎపిపిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సుకుమార్ అభినందన సభ నిర్వహించారు. జర్నలిస్టునేత కనపర్తి



రత్నాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుకుమార్ మాట్లాడుతూ సత్వర న్యాయం జరగాలంటే సాంకేతిక పరిజ్ఞానం అవసరం అన్నారు. వృత్తిపరంగా కేసుల సత్వర పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. తొలుత సుకుమార్‌ను రత్నాకర్‌తో పాటుగా జర్నలిస్టులు జి.ప్రభాకరరావు, ఎం.సుబ్బారావు, పి.పున్నయ్య, సి.హెచ్.చంద్రశేఖర్, న్యాయవాది మధుకర్, పి.రమేష్, సంజయ్ తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించండి

**భట్టిప్రోలు, జూన్ 9, ప్రభాత వార్త :** గత పాత పెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్దరించాలని ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పక్షాన మండలంలో వెల్లటూరు హై స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు, అసోసియేషన్ ఆర్థిక కార్యదర్శి గుర్రం మురళీమోహన్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వినతిపత్రాన్ని అందించారు. శుక్రవారం తాడేపల్లిలో సిఎం క్యాంప్ కార్యాలయంలో ఆయన ముఖ్యమంత్రిని కలిసి సిపిఎస్ కుటుంబ సభ్యుల అందరి తరపున ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చి అసోసియేషన్ సభ్యుల అభిప్రాయాలను ఆయన ముందుంచినట్లు మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా మేజర్ న్యూస్‌తో మురళీమోహన్ ఫోనులో మాట్లాడుతూ జిపిఎస్ విధానంలోకి లోపాలు, అవి సిపిఎస్ విధానం కంటే ఏ మాత్రం మెరుగైంది కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ పునరుద్దరణ ఒక్కటే మార్గమని ఆయనకు



విన్నవించడం జరిగిందన్నారు. జిపిఎస్‌లోని లోపాలను తెలియజేస్తూ సిపిఎస్ ఉద్యమ కుటుంబ సభ్యులు తెలియజేస్తూ సిపిఎస్ ఉద్యమ కుటుంబ సభ్యులు తెలియపరచిన అభిప్రాయాలను వినతిపత్రం రూపంలో ముఖ్యమంత్రికి అందించడం జరిగిందన్నారు. ఏపీ సిపిఎస్ ఈఏ తరపున వినతిపత్రం ఇస్తూ జిపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్దరణ చేయాలని కోరగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానంలో ఉన్న పిఆర్‌సి 10శాతం ఎంప్లాయ్ గవర్నమెంట్ కాంట్రిబ్యూషన్ తప్ప, మిగతావి పాత పెన్షన్‌లో ఉన్న అన్ని సౌకర్యాలు కూడా జిపిఎస్ విధానంలో అమలు చేస్తామని ఆయన తెలియజేయడం జరిగిందని మురళీమోహన్ పేర్కొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# గ్రామాలాభివృద్ధికి అధికారులు సమగ్ర ప్రణాళికలురూపొందించి అమలు చేయాలి

**బాపట్ల. జూన్9, ప్రభాతవార్త :** సన్సద్ అదర్శగ్రామ యోజన కింద ఎంపిక చేసిన గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాషా అదికారు లకు సూచించారు. స్థానిక స్పందన సమావేశపు మందిరంలో శుక్రవారం సన్సద్ అదర్శగ్రామ యోజన పై జిల్లా స్థాయి



కమిటి తొలి సమావేశాని న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2016లో పార్లమెంట్‌లో రూపొందించిన చట్టం మేరకు పార్లమెంట్ సభ్యులు ప్రతి ఏటా ఒక గ్రామాన్ని దత్తత తీసుకుంటారన్నారు. దత్తత తీసుకున్న గ్రామాన్ని మూడేళ్ళలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అదికారులు పనిచేయాల్సి ఉందన్నారు. పార్లమెంట్ సభ్యులు దత్తత తీసుకున్న గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి అదికారులు సమగ్ర ప్రణాళికలు రూపొందించుకో వాలన్నారు. ఆ గ్రామాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. దినికి ఎంపి ల్యాండ్స్ నిధులు కేటాయించవచ్చునన్నారు. అగ్రామాలలో 35 అంశాలతో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేలా అధికారులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. మన జిల్లాలో ప్రస్తుతం బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగామ సురేష్ ,రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ ఉన్నందున గడిచిన మూడేళ్ళలో 6 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. నిజాంపట్నంమండలం కొత్తపాలెం,కూచిపూడి,వేమూరు మండలం జంపాని,మూలగుంట ,సంతమాగులూరులోని ఏల్చూరు. గ్రామాలను అదర్శగ్రామాలుగా తీర్చిదిద్దాలని అదేశించారు.ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావడం ,సమానత్వం,సామాజిక న్యాయం అమలుకు అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చయడం,లింగబేధం లేని సమాజస్థాపన,వ్యక్తిగత అభివృద్ధి మానవ వనరులు,సమాజిక,ఆర్థిక అభివృద్ధి,పారిశుధ్యంతో పర్యావరణాన్ని పరిరక్షించడం ,,నూరు శాతం జనన,మరణాల నమోదు జరిగేలా అదికారులు చిత్తశుద్దితో పనిచేయాలన్నారు. అగ్రామాల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అయా గ్రామాలను అదికారులు నిరంతరం సందర్శిస్తూ అభివృద్ధి బాటలోకి నడిపిపించాలన్నారు. ముఖ్యంగా అగ్రామాలలో వలసలు నివారించడం,ప్రజల జీవనోపాదులు మెరుగుపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలాన్నరు. అభివృద్ధిలో గ్రామస్తులను బాగస్వామ్యం చేయాలని అయన పలు సూచనలు చేశారు.గ్రామాల వారిగా జరుగుతున్న పనులను అయన సమీక్షించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జడ్‌పిసిఇఓ జె.మోహాన్‌రావు,ప్రకాశం జడ్‌పిసిఇవో బి.జాలిరెడ్డి అనుభంద శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త:** పొన్నూరు పట్టణం, నిడుబ్రోలు పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు 11కెవి లైను మరమ్మత్తులు నిర్వహిస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ఈ విషయాన్ని వినియోగాదారులు గమనించాలని అసిస్టెంట్ ఇంజనీర్ కె.వెంకయ్య తెలిపారు.

# కొల్లిపరలో ఘనంగా పిల్లి మాణిక్యారావు జన్మదిన వేడుకలు

**కొల్లిపర, జూన్ 9 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యారావు జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రం కొల్లిపరలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నేతలతో కలసి మాణిక్యారావు టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాణిక్యారావు



మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు కొల్లిపర తేదేపా కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మద్య జరుపు కోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, రాష్ట్ర రైతు నిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, కొల్లి కోటిరెడ్డి, ఆరే శేఖర్, షేక్ ఇర్ఫాన్, దొప్పలపూడి రమేష్, వల్లభాపురపు బసవయ్య, చిమటా సూర్య ప్రకాష్, కనపాల రవి తదితరులు పాల్గొన్నారు.


# భూములకు ఉన్న చుక్కలను తొలగించరా

**భట్టిప్రోలు, జూన్ 9, ప్రభాత వార్త :** పేద రైతుల భూములకున్న చుక్కలను రికార్డులలో తొలగించి దేవాలయ శాఖ అధికారులు వారిని ఆదుకోవాలని జనతా రాష్ట్ర నాయకులు తాతా సాయిబాబు అన్నారు. శుక్రవారం భట్టిప్రోలులో విలేఖర్లతో మాట్లాడుతూ 9 నెలల క్రితం సిఎం జగన్మోహనరెడ్డి భూముల కున్న చుక్కలను రద్దు చేసినట్లు ప్రకటించారన్నారు. 1980లో కొనుగోలు చేసిన భూమికి శిస్తూ చెల్లించినప్పటికీ, రిజిస్టర్ అయివున్న భూమిని చుక్కలు సాకుగా చూపి దేవాలయ శాఖ అధికారులు పేద రైతులను ఇక్కట్లకు గురి చేస్తున్నారన్నారు. సిఎం చుక్కలు తొలగించినట్ల ప్రకటన చేశారు. మంత్రి సత్యనారాయణ 12సంవత్సరాల సేద్యం చేస్తున్న పేద రైతులకు హక్కు సంక్రమిస్తుందని తెలిపారని, సాయిబాబు తెలిపారు. ఇప్పటికైనా దేవాలయ శాఖ చుక్కలను తొలగించి పేద రైతులను ఆదుకోవాలని సాయిబాబు కోరారు.



# హోటల్స్‌ఫుడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కనిగిచర్ల రమాకాంత్

**తెనాలి, జూన్ 9, ప్రభాత వార్త :** తెనాలి హోటల్స్ ఫుడ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం స్థానిక గంగానమ్మపేటలోని శశివేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా కనిగచర్ల రమాకాంత్, ఉపాధ్యక్షులుగా వేముల రామకృష్ణ, కార్యదర్శి బొమ్ము సతీష్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా నందిపాటి సుధీర్‌బాబు, కోశాదికారిగా రావులపల్లి



హనీష్, కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శిరీషారాణి, ఉప్పల నందకిషోర్, మద్దిరాల సూర్యనారాయణ, గణేష్, లింగినేని రమేష్, చెన్నుశ్రీనివాసరావు, గౌరవ సలహాదారుగా ఉప్పల వరదరాజులు, గౌరవాధ్యక్షులుగా తోటకూర సుబ్రమణ్యంలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా గుంటూరు జిల్లా హోటల్స్ అధ్యక్షులు ఈదర వెంకట పూర్ణచంద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యలవర్తి శ్రీనివాస్, కొండారెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై పచ్చరొట్టు విత్తనాలు

**భట్టిప్రోలు, జూన్ 9, ప్రభాత వార్త :** రైతు భరోసా కేంద్రాల సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పట్ల స్పందించి సహకరించాలని ఎంపీపీ దావులూరి వెంకట లలితకుమారి మల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్లో జరిగిన మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశానికి వ్యవసాయ అధికారి పి.వీరయ్య అధ్యక్షత వహించారు. సలహా మండలి ఛైర్మన్ కుందేటి రమేష్ మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఓ వీరయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో పచ్చికొట్ట వేత్తను విత్తనాలైన జీలుగు, జనుము, రాయితీపై అందుబాటులో ఉన్నాయన్నారు. కావలసిన రైతులకు సంబంధిత పత్రాలు వెంట తెచ్చుకుని తమ పరిదిలోని ఆర్‌బికేలలో పొందవచ్చు అన్నారు. సభలో పలువురు రైతులకు ఎంపీపీ చేతుల మీదుగా విత్తనాలను అందించి ప్రారంభించారు. సమావేశంలో మండల పరిధిలోని ఆర్‌బికె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# డిపోను అభివృద్ధిలోకి తీసుకెళ్ళాలి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త:** ఆర్టీసి డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన తుమ్మపూడి అజితకుమారి శుక్రవారం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసి డిపోను వృద్ధిలోకి తీసుకెళ్ళే విధంగా ప్రణాళికలను రూపొందించుకొని, ఉద్యోగులతో సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఆర్టీసి డిపో ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం అయ్యే విధంగా చూడాలన్నారు. ప్రయాణీకులకు అవసరమైన



సదుపాయాలు కల్పించే విధంగా చూడాలని ఎమ్మెల్యే కిలారి డిపో మేనేజర్ అజితకుమారికి సూచించారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి సిఎం కృషి ప్రశంసనీయం

**- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి**

**పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రంథాలయాల అభివృద్ధికి, డిజిటల్ గ్రంథాలయాల రూపకల్పనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. గుంటూరు నగరం నడిబొడ్డున అందరికీ అందుబాటులో వున్న ప్రాంతీయ గ్రంథాలయములో



వసతులను, గ్రంథాలయ భవనాన్ని ఆయన పరిశీలించారు. అధికారులకు తగు చూచనలు చేశారు. గ్రంథాలయాల పాత్ర సమాజాభ్యుదయానికి ఎంతో ఉపయోగమన్న విషయాన్ని సీఎం జగన్ గుర్తించారన్నారు. అందులో భాగంగానే నిధులను సమకూరుస్తూ అభివృద్ధిలోకి తీసుకెళ్తున్నారన్నారు. అనంతరం అక్కడ నిర్వహిస్తున్న సమ్మర్ విద్యార్థుల క్యాంప్‌ను పరిశీలించారు. మందపాటి వెంట ఆర్టీఐ కమిషనర్ శామ్యూల్, రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, గజిటెడర్ లైబ్రేరియన్ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

# స్మశాన వాటిక అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త:** దాతల సహకారంతో నిడుబ్రోలులో 15వ వార్డులోని ముస్లీం స్మశాన వాటిక(ఖబరస్తాన్)ను ఆధునీకరిస్తున్నామని అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము) చెప్పారు. స్మశానవాటిక పల్లంగా ఉండడంతో వర్షాకాలంలో నీరు చేరి చనిపోయినవారికి ఖననం చేసేందుకు ఇబ్బంది కరంగా మారిందన్నారు. ఈ విషయంపై పలువురు దాతలు కూడా ముందుకు రావడంతో పనులను ప్రారంభించామన్నారు. ఇంకా దాతలు ముందుకు వస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేసుకొనే అవకాశం



ఉంటుందన్నారు. ప్రస్తుతానికి మెరక వేసే పనులు జరుగుతున్నాయన్నారు. స్మశానవాటిక చుట్టూ ప్రహరీగోడ కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దాతలు ముందుకు వచ్చిన దానిని బట్టి పనులను నిర్వహించడం జరుగుతుందన్నారు. అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము) రూ.50వేలు, షేక్ అజీజ్(మాజీ ఆర్టీ సుబేదారు) రూ.50వేలు, షేక్ షమీం సుల్తానా(మరుహోమ్) రూ.50వేలు, చింతలపూడి గంజే షహీద్ బాబా ధర్మకర్త బాలారెడ్డి రూ.50వేలు, ఎస్ఎం బాషా రూ.30వేలు, షౌకత్ జూవెలరీ ప్రొ ప్రైటర్ సౌకత్ రూ.20వేలు, అంజుమన్ కమిటి కార్యదర్శి షేక్ మస్తాన్ రూ.10వేలు అందించారన్నారు. ఇంకెవరైనా దాతలు ముందుకు వస్తే సెల్ నెం:9676476787కు తెలియజేయాలన్నారు. స్మశానంలో జరుగుతున్న పనులను పలువురు ముస్లీం నాయకులు పరిశీలించారు.

# దేవాలయ భూములు లీజుకివ్వడం చట్ట విరుద్ధం

**పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త:** దేవాలయ భూములను ఆటోనగర్‌కు లీజుకివ్వడం చట్టవిరుద్ధమని, ఈ విషయంలో బిజెపి తరపున న్యాయ పోరాటం చేస్తామని భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పార్టీ



కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని అతి పురాతన దేవాలయం శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం భూములను ఆటోనగర్‌కు లీజుకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవెన్యూ, ఎండోమెంట్ వారికి, దేవాదాయధర్మాదాయశాఖ కమీషనర్‌కు, డిప్యూటీ కమీషనర్, అసిస్టెంట్ కమిషనర్, జిల్లా దేవాదాయశాఖాధికారికి, స్థానిక కార్యనిర్వహణాధికారికి లేఖల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. అధికారులు ఈ భూముల లీజు విషయంపై స్పష్టమైన ప్రకటన చేయని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయ పోరాటం చేస్తామన్నారు. భూములను పరిరక్షించడమే ధ్యేయంగా బిజెపి ఆధ్వర్యంలో పనిచేస్తామన్నారు. సమావేశంలో నాయకులు వడ్రాణం ఉదయ్‌రామ్, తన్నీరు శివరామకృష్ణ, గోవాడ వెంకటకృష్ణారావు, చిలకపాటి లక్ష్మణరామాచార్యులు, జగదీష్, గుడివాడ పవన్, తదితరులున్నారు.

# పచ్చిరొట్ట పైరులు భూమికి ఎంతో మేలు

**పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త:** పచ్చిరొట్ట పైరులను పెంచడం ద్వారా భూసారాన్ని వృద్ధి చేసుకోవచ్చని, పంటలకు ఎంతో మేలుగా ఉంటాయని ఎంపిపి భవనం పద్మలీల సూచించారు. నిడుబ్రోలు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ




సందర్భంగా భవనం పద్మలీల మాట్లాడుతూ 50శాతం రాయితీపై రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను వ్యవసాయశాఖ ద్వారా అందజేస్తుందని అర్హులైన రైతులు వీటిని తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ వ్యర్థాలను భూమిలో పాతి పెట్టాలని, భూమిపై వేసి కాల్చడం ద్వారా నేల స్వభావం దెబ్బతింటుందన్నారు. మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య మాట్లాడుతూ రైతు భరోసా ఆర్థిక సాయం అర్హులైన ప్రతి ఒక్క రైతుకి వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. తొలకరి వర్షాలు రాగానే నేలను ఖరీఫ్ పంటకు అనుకూలంగా దున్నుకోవాలని కోరారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బొద్దులూరి రంగారావు మాట్లాడుతూ వ్యవసాయశాఖ రైతులకు మేలు చేసేందుకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేస్తుందని, అర్హులైనవారు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

# రక్తహీనతను నివారిస్తే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చు

**మండల వైద్యాధికారి చిక్కాల లక్ష్మీసుధ**

**కొల్లిపర, జూన్ 9 ప్రభాతవార్త:** గర్భిణీస్త్రీలకు రక్తహీనతను నివారించినట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని మండల వైద్యాధికారి చిక్కాల లక్ష్మీసుధ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి నెల 9 వ తేదీన నిర్వహించు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ యోజన కార్యక్రమానికి మండల పరిధిలోని గర్భిణీస్త్రీలు అందరికీ



రక్తహీనతను నివారించుటకు పోషకాహార విలువలు కలిగిన రాగిపిండి, ఆకుకూరలను దుగ్గిరాలకు చెందిన చుండూరు భాస్కరరావు, లక్ష్మీసుధ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీస్త్రీలందరికీ ఉచితంగా లేబొరెటరీ పరీక్షలు హిమోగ్లోబిన్, బ్లడ్ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాజ ఆరోగ్య అధికారిణీ దాసర స్వరూపరాణి, ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, వంగల బుజ్జిబాబు, ఎఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలు ఆవిష్కరించిన కన్నా



**సత్తెనపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :** టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను శుక్రవారం సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కన్నా లక్ష్మీనారాయణ టిడిపి నాయకులకు కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తాళ్ళ వెంకటేష్ యాదవ్, స్థానిక నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**పెదకూరపాడు, జూన్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పని చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కూలీలకు పెదకూరపాడు ఎంపిటిసి-3 కంచర్ల నిర్మల గోవిందరావులు సుమారు 500 మందికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో వడగాల్పులకు కూలీలు ఇబ్బందులు పడు తున్నారని మంచినీరు ఏర్పాటు చేయాలని కోరారు. కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు, అశోక్, గుంటూరు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంతో కూడిన అన్నదానం



**సత్తెనపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :** గవర్నమెంట్ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో సాయిబాబా సేవా సమాజం సహకారంతో 200 మంది గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేశారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా శుక్రవారం గర్భిణీ స్త్రీలు అన్ని యూపీహెచ్‌ఎస్సీలకు పరీక్షలు చేయించుకోవడానికి వస్తారు. కావున ఆ గర్భిణీ స్త్రీలు అందరికీ అన్నదానం ఏర్పాటు చేయాల్సిందిగా హెల్త్ విజిటల్ ప్రేమకుమారి కోరగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామకృష్ణ సాయిబాబా సేవా సమాజం వారిని అడగగా వారు వెంటనే స్పందించి ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేస్తామని తెలియజేశారు. సాయిబాబా సేవా సమాజం అధ్యక్షులు చల్లా రత్తయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం సాయిబాబా గుడిలో అన్నదానం చేస్తామని తెలిపారు. కొత్త రామకృష్ణ అడగటం వల్ల గర్భిణీ స్త్రీలకు ప్రతి నెలా అన్నదానం చేయడానికి మేము ముందుకు వచ్చామని తెలియజేశారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ అడగ్గానే ప్రతినెల గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారంతో కూడిన అన్నదానం చేయడానికి ముందుకు వచ్చిన సాయిబాబా సేవా సమాజం వారిని అభినందించారు. అంతేకాకుండా అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ డ్యూటీ డాక్టర్ తనూజ, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, హెల్త్ విజిటల్ ప్రేమకుమారి, సాయిబాబా సేవా సమాజం వైస్ ఛైర్మన్ కోనాగు చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ గద్దం శివశంకర్, సభ్యులు కొత్త సోమశేఖర్, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే జీవితాలలో మార్పు సాధ్యం

**: దళిత బహుజన రిసోర్స్ సెంటర్**

**రాజుపాలెం, జూన్ 9 ప్రభాతవార్త :** బడి ఈడు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించినప్పుడే మన జీవితాలలో వారు వెలుగులు నింపుతారని డిబిఆర్‌సి రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. గురువారం నరసరావుపేట మాగం పుల్లారావు ఎస్.టి.యానాది కాలనీలో విద్యా చైతన్య ప్రచార ఉద్యమ సదస్సును డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించారు. సదస్సుకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాజుపాలెం మండల ఏరియా కోఆర్డినేటర్ గడ్డిపర్తి కోటిరత్నం అధ్యక్షత వహించారు. చిన్నప్ప మాట్లాడుతూ గత ఏడాది జిల్లాలో డ్రాప్‌అవుట్ అయిన విద్యార్థుల్లో అధిక శాతం ఎస్.సి, ఎస్.టి.విద్యార్థులు ఉండడం అత్యంత బాధాకరమన్నారు. జీవనోపాధిలో భాగంగా తల్లిదండ్రులు వలసలు వెళ్ళే క్రమంలో బిడ్డను కూడా బడి మాన్పించి తీసుకొని వెళ్లడం ద్వారా వారి భవిష్యత్తు లేకుండా పోతుందన్నారు. ప్రత్యామ్నాయ విధానాల ద్వారా అటు పెద్దల ఉపాధికి ఇటు బిడ్డల చదువుకి ఆటంకాలు ఏర్పడకుండా తగు ఆలోచన చేయాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రాజుపాలెం మండల ఏరియా కోఆర్డినేటర్ గడ్డిపర్తి కోటిరత్నం మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుపుతున్న సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలను ఉపయోగించుకోవాలన్నారు. చదువులు లేకపోవడం వల్లనే దళిత గిరిజనులు నేటికీ సమాజంలో అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. మన జీవితాల్లో సమూలమైన మార్పులు చదువుల ద్వారానే సాధ్యమవుతాయని ఆ దిశగా ఆలోచించి ఏ ఒక్క బడి ఈడున్న ఏ ఒక్క విద్యార్థి బడిబయట లేకుండా ఉండేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. మాస్టర్ డి.మనోహర్ చిన్న మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్‌లు సిద్ధం చేసిందని, అమ్మఒడి ద్వాఅర తల్లుల ఎకౌంట్లో రూ.15 వేలు జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగమల్లేశ్వరరావు, వాలంటీర్, కాలనీ పిల్లలకు పాలకులు బలపాలు, బిస్కెట్లు, పంపిణీ చేశారు.



## రామాపురంలో గ్రామోదయం

**పెదకూరపాడు, జూన్ 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామాపురం గ్రామంలో శుక్రవారం గ్రామోదయ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మధ్యాహ్న భోజనం మెనూ గురించి తహశీల్దార్ క్షమారాణి అడిగి తెలుసుకున్నారు. జగనన్న విద్యాకానుక లో అందించే కిట్టు గురించి తెలుసుకున్నారు. పాఠశాల వసతులు, పనితీరు గురించి విద్యార్థులను వాకబు చేశారు. పాఠశాలలో రక్తహీనత ఉన్న విద్యార్థులకు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ అందించారు.

## ప్రజలకు, అతిథులకు ఇబ్బందులు రానివ్వకండి

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**



**క్రోసూరు, జూన్ 9 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పర్యటనలో పాల్గొనే ప్రజలకు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ఈ నెల 12న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్రోసూరులో పర్యటిస్తున్న నేపథ్యంలో పోలీస్ అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సభాస్థలం, హెలీప్యాడ్, పార్కింగ్, వివిపి పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. సిఎం జగన్ పర్యటనలో లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని, దానికి తగ్గట్టుగా ట్రాఫిక్ కంట్రోల్, పార్కింగ్ ఏర్పాట్లపై అవసరమైన సూచనలు అందించారు. అమరావతి మండలం వైపు నుంచి వచ్చే వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేయాలి, మాదిపాడు, బెల్లంకొండ మండలాల నుంచి వచ్చే వాహనాలకు కల్పించే పార్కింగ్ సౌకర్యాలు, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించే ప్రాంతాలపై సమీక్ష నిర్వహించారు. పల్నాడు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భారీగా ప్రజలు, నాయకులు తరలివస్తారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మాచవరం, జూన్ 9 ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో వరప్రసాద్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని పిన్నెల్లిలో గ్రామోదయంలో భాగంగా గ్రామనడక కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వీధుల వెంట తిరిగి పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వెంగళరావు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## గుండ్లపల్లిలో పర్యటించిన కలెక్టర్



**నకరికల్లు, జూన్ 9 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నకరికల్లు మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో శుక్రవారం పర్యటించారు. గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం అమలు వివరాలను అడిగి తెలుపసుకున్నారు. సకాలంలో వైద్యులు వస్తున్నారా రావడం లేదా అని గ్రామస్తులను అడిగారు. పారిశుద్ధ్య పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలను తనిఖీ చేశారు. సోమవారం నుండి పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయని, అన్ని సౌకర్యాలు విద్యార్థులకు అందించాలని ఆయన ఆదేశాలిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎంత మంది గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషణ అందిస్తున్నారో వివరాలు తీసుకున్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి సహపంక్తి ఆహారం తీసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్, మండలస్థాయి అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**రొంపిచర్ల, జూన్ 9 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌సభ్యులు బద్దుల పద్మావతి ఆకస్మికంగా అంగన్‌వాడీ కేంద్రాలలో తనిఖీ చేశారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని చంద్రబాబునాయుడుకాలనీ, ఎస్.ఎన్.పురం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ తల్లులకు మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా గర్భిణీలు, చిన్నారులకు ఆరోగ్యపరంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చామన్నారు. వైఎస్సార్ సంపూర్ణపోషణ రాగిపిండి, అటుకులు, బెల్లం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బోధన పద్దతులు, ఆకుకూరలు, ఐరన్ మాత్రలు తదితర అంశాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. బాలికలకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ అనే అంశాలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని బత్తుల పద్మావతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.అరుణ, సిడిపిఒ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ గౌసియా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో సుదర్శనయాగం

**నరసరావుపేట, జూన్ 9 ప్రభాతవార్త :** అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పలపాడు గ్రామం వద్ద శుక్రవారం గోశాల నిర్మాణంలో భాగంగా సుదర్శన యాగం నిర్వహించారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధి రూపేష్ చైతన్యదాస్‌తో పాటు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడు తూ గోశాల నిర్మాణానికి సంబంధించి వివిధ గ్రాంట్‌లతో రూ.10 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని సుదర్శనయాగం చేయడం ఎంతో సంతోషమని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండేందుకు గోపూజ ఎంతో ముఖ్యమైందని తెలిపారు. ఏ దేశం బాగుండాలన్నా స్త్రీలను, వృద్ధులను, చిన్నారులను క్షేమంగా చూసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులతో పాటు రమణారెడ్డి, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష నిర్వహించిన ఎస్పీ



**నరసరావుపేట, జూన్ 9 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి శుక్రవారం నేర సమీక్ష నిర్వహించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను నిర్దిష్ట కాలంలో పరిష్కరించాలని ఆయన సూచించారు. అదే విధంగా అందుకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే దాడులకు సంబంధించి త్వరితగతిన కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. నేరాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులను సాధ్యమైనంత త్వరగా ముమ్మరం చేయాలన్నారు. బాధితులతో ఓపికగా మాట్లాడాలని, వారికి తగిన గౌరవం ఇవ్వాలన్నారు. కేసు విచారణ సమయంలో మహిళా పోలీస్ అధికారి, సిబ్బంది ఉండాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వేగ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాలిచ్చారు. సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీలు డి.రామచంద్రరాజు, ఎస్.కె.చంద్రశేఖర్, డిఎస్పీలు కె.వి.మహేష్, ఆదినారాయణ, రవిచంద్ర, పల్లపు రాజు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

## రంగారెడ్డిపాలెంలో కళ్యాణమండపం నిర్మాణానికి భూమిపూజ



**నరసరావుపేట, జూన్ 9 ప్రభాతవార్త :** మండలంలోని రంగారెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం కళ్యాణమండపం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంనిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గోల్కొండ సంస్థల అధినేత రామిరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎన్నోసంవత్సరాల నుండి గ్రామంలో నిర్మించాలని అందరూ కోరుకుంటున్న కళ్యాణమండపానికి శ్రీకారం జరగాటం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి హర్షంవ్యక్తం చేసారు. కళ్యాణమండపం నిర్మాణానికి స్థలం ఇచ్చిన అచ్చిరెడ్డికి వారు అభినందనలు తెలిపారు. ఈ కల్యాణ మండపానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న నడికట్టు రామిరెడ్డికి, సాగర్ సిమెంట్స్ అధినేతకు ఈ సందర్భంగా గ్రామస్తుల తరపున ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి సంబంధించిన రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పిలవడం పూర్తి చేశామని, అతి త్వరలోనే రోడ్డు నిర్మాణం ప్రారంభం జరుగుతుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. నడికట్టు రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఐకమత్యంతో చిన్నచిన్న అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు సహకరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అక్తాబ్, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు - సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు చిరుతపులి పాదముద్రలు లభ్యం

**గురజాల, జూన్ 9 ప్రభాతవార్త:**

పట్టణంలోని మాడుగుల రోడ్డు వద్ద గల జియో సెల్ టవర్ ప్రాంతంలో ఈనెల 5వ తేదీన చిరుతపులి సంచారం అందరికీ తెలిసిందే. తాజాగా మరోమారు చిరుతపులి సంచారం బయటపడింది. అటవీశాఖాధికారులు సెల్ టవర్ ప్రదేశంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో చిరుతపులి సంచారం లభ్యం కావడంతో శుక్రవారం ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఆ ప్రాంతంలో చిరుతపులి వేలిముద్రలు మరోసారి లభ్యమయ్యాయి. గురువారం రాత్రి చిరుతపులి సంచరించినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

## తొలిఏకాదశి నాడు కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలన



**వినుకొండ, జూన్9, ప్రభాతవార్త:** తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో కొండపై ఈ నెల 29వ తేది అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు గురూజీ తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో హిమాలయ గురూజీ మాట్లాడుతూ వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఆశీస్సులతో లోకకళ్యాణార్థం రెండవ సారి అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు అఖండ జ్యోతిని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. ఈ మేరకు కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాతా రమేష్, పెండ్యాల మోహన్‌రావు, రామదుగు కోటేశ్వరరావు, సత్యం, సుధాకర్, పెండ్యాల కాశి, నాగ మునిరెడ్డి, పెండ్యాల సురేష్, వి. బ్రహ్మం, అశోక్‌రెడ్డి, దామోదర్‌రావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూజెండ్ల మండల ఎంపిడివోగా వీరభద్రాచారి బాధ్యతలు స్వీకరణ



**నూజెండ్ల, జూన్9, ప్రభాతవార్త:** నూజెండ్ల మండల అభివృద్ధి అధికారి (ఎంపిడివో)గా నూతనంగా వీరభద్రాచారి బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలంలో పీఓపిఆర్డిగా విధులు నిర్వహిస్తూ వీరభద్రాచారి పదోన్నతిపై నూజెండ్ల మండలం ఎంపిడివోగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడివో వీరభద్రాచారికి ఎంపిడివో కార్యాలయం సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది ఘన స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## రైతులందరూ విత్తనాలను ఆథరైజ్డ్ దుకాణాలలో కొనుగోలు చేయాలి



**దాచేపల్లి, జూన్ 9, ప్రభాతవార్త:** రైతులందరూ విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను ఆథరైజ్డ్ దుకాణాలలోనే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ప్రతి ఒక్కదానికి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి డి.పాపకుమారి అన్నారు. మండల పరిషత్ కార్యలయంలో శుక్రవారం వ్యవసాయ సలహ మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో పచ్చి రొట్టే పైతు విత్తనాలు, పెసలు, విత్తనాలు మూరియా, డిఏపి, ఎరువులు అందుబాటులో వున్నాయన్నారు. రైతు భరోసా డబ్బులు అందరికి జమ అవుతున్నాయని, ఇంకా ఎవరికైనా జమ అవ్వని ఎడల రెండు లేదా మూడు రోజులలో అందరికి జమ అవుతాయని అన్నారు. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కింద డ్రాప కి 90శాతం, స్ప్రింక్లర్లు కి 50శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో పలుచోట్ల విద్యుత్‌కు అంతరాయం

**దాచేపల్లి, జూన్ 9, ప్రభాతవార్త:** దాచేపల్లి నగరపంచాయితీ నందు మరమ్మత్తుల దృష్య శనివారం ఉదయం 8గంటలనుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని దాచేపల్లి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు శుక్రవారం తెలిపారు.

## 75 తాళ్ళూరు జెడ్పీహైస్కూల్ హెచ్‌ఎంగా అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి



**పెదకూరపాడు, జూన్ 9 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా 75 తాళ్ళూరు జెడ్పీహైస్కూల్ హెచ్‌ఎంగా అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయన మునుగోడు జెడ్పీ పాఠశాల నుండి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న హెచ్‌ఎం అంకాళ్ళ శాంత భూలక్ష్మి మందపాడు జెడ్పీహైస్కూల్‌కు బదిలీ అయ్యారు. హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నూతన విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయ బృందంతో కలిసి కృషి చేస్తామన్నారు. శ్రీనివాసరెడ్డిని 75 తాళ్ళూరు లిఫ్ట్ ఇరిగేషన్ ఛైర్మన్ గుత్తికొండ అంజిరెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాసరెడ్డి, పిసి ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి తదితరులు అభినందించారు.

## సిఎం పర్యటనకు ఉపాధి కూలీలు తప్పనిసరిగా హాజరు కావాలి



**పెదకూరపాడు, జూన్ 9 ప్రభాతవార్త :** 12న నియోజకవర్గంలో సిఎం పర్యటన ఉన్నందున ఉపాధి కూలీలందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఎఫ్ఎ గుంటూరు బాబు తెలిపారు. ప్రతి గ్రామం నుండి సోమవారం బస్సుల ఏర్పాటు ఉంటుందన్నారు. ఉపాధి కూలీలందరూ బస్సులో ఎక్కి సిఎం వచ్చే ప్రదేశానికి వెళ్ళాలని సూచించారు. ఈ సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రతి ఒక్క ఉపాధి కూలీ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## మాగులూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టికాహారం అందజేత

**పెదకూరపాడు, జూన్ 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు, ఫణిదం పిహెచ్‌సి పరిధిలోని పెదకూరపాడు సిహెచ్ ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీలకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా మాగులూరి హరిబాబు మాట్డాఉతూ ప్రతి నెల 9 వ తేదీన ప్రభుత్వ వైద్యశాలలో ఆరోగ్య పరీక్షల నిమిత్తం వచ్చు గర్భిణీలకు బలమైన ఆహారం అందిస్తూ మూడు సంవత్సరాలుగా సేవలందిస్తున్నామని తెలిపారు. పెదకూరపాడులో కృష్ణారావు చేతుల మీదుగా డాక్టర్ అనీల్ పోషకాహారం అందించారు.

## మస్తాన్‌రావుకు డాక్టరేట్



**సత్తెనపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :** స్థానిక కంటెపూడిలోని నలంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న సి.హెచ్.ఎన్.వి.మస్తాన్‌రావుకు వినాయక మిషన్ రీసెర్చ్ ఫౌండేషన్ (డీమ్డ్ టూ బి యూనివర్శిటీ, సేలం) వారు ఆయన సమర్పించిన పరిశోధన పత్రం "నానో లిపిడ్ ఆధారిత డ్రగ్ డెలివరీ రూపకల్పన, మూల్యాంకనం మలేరియా నిరోధక అనే అంశంపై పరిశోధన జరిపి పత్రాలను గైడ్ డాక్టర్ ఆర్ మార్గరైట్ చండిరాకు సమర్పించారు. 10-5-23 కమిటీ ఆమోదంతో మస్తాన్‌రావుకి డాక్టరేట్‌ను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బ్రహ్మారెడ్డి, స్టాఫ్, అలాగే కళాశాల ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆరిమండ వరప్రసాద్‌రెడ్డి, కళాశాల ఫౌండర్, సెక్రటరీ డాక్టర్ ఆరిమండ విజయశారదారెడ్డి, కళాశాల సెక్రటరీ ఆరిమండ సిద్ధార్ధ్‌రెడ్డి, విద్యార్థులు మస్తాన్‌రావుకు అభినందనలు తెలిపారు.

## కరుణకుమార్‌కు డాక్టరేట్ ప్రధానం



**అమరావతి, జూన్ 9 ప్రభాతవార్త :** అమరావతి మండలం అమరావతి గ్రామానికి చెందిన నందూరి కరుణకుమార్ (బన్ను) సమాజంలో అట్టడుగు వర్గాలకు, పేదలకు, నిర్భాగ్యులకు, తాడిత, పీడిత, నిమ్న వర్గాల వారికి మానహక్కులు కల్పించటంలో, సమాజంలో గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తున్న విశేషమైన కృషికి గుర్తింపుగా ప్రపంచ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషనర్ వారు ఇటీవల ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు డాక్టరేట్ సాధించిన కరుణకుమార్‌ను అభినందించారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలభిషేకం

**నరసరావుపేట, జూన్ 9 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాటా ఇస్తే తప్పకుండా అమలు చేస్తారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో 99శాతం అమలు చేసిన సియం ఆయన ఒక్కరేనని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద కా ంట్రాక్ట్ ఉద్యోగుల ఆధ్వర్యంలో సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. తమను రెగ్యులర్ చేసిన సిఎంకు ఉద్యోగులు కృతఘ్నతలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఘనంగా ఈ సందర్భంగా



సన్మానం చేసారు. ఉద్యోగాలనుద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి సైతం కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇచ్చిన మాట ప్రకారంరెగ్యులర్ చేయటం జరగలేదన్నారు. ఈ ఒక్క హామీనే కాదని ప్రజలకు, ఉద్యోగులకు , రైతులకు, మహిళాలకు ఇచ్చిన ప్రతి మాట అమలు చేసారన్నారు. సుమారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 10వేల మందికి పైగా కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయటం సాధారణ విషయం కాదని తెలిపారునిరుద్యోగులకు సంబంధించి వేలాది ప్రభుత్వా ఉద్యోగాలకు నోటీఫికేషన్ విడుదల చేస్తున్నారని తెలిపారు. డిఎస్‌సి ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధంఅవుతుందని తెలిపారు. తండ్రి వైఎస్ చూపిన బాటలో సియం జగన్ మోహన్‌రెడ్డి ప్రజల కోసం నడుస్తున్నారని పేర్కొన్నారు. 2008లో డిఎస్‌సిరాసిన అభ్యర్ధులకు ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమం ఆయన చేస్తున్నారని, ప్రతి ప్రభుత్వా ఉద్యోగిని తన కుటుంబసభ్యునిగా భావించి వారికి మేలుచేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఉద్యోగాలు పాల్గొన్నారు.

## టిడిపి నియోజకవర్గ, పట్టణ, మండల అనుబంధ కమిటీల ప్రమాణస్వీకారం

**నరసరావుపేట, జూన్ 9 ప్రభాతవార్త : న**రసరావుపేట నియోజకవర్గ పట్టణ, మండల, అనుబంధ సంస్థల కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల వారికి తగిన గుర్తింపు ఇచ్చిన పార్టీ టిడిపి అని తెలిపారు. తన ఆస్తులు తెగనమ్మి అయినా సరే వచ్చే ఎన్నికలలో నియోజకవర్గం నుండి టిడిపిని గెలిపించుకుంటానని పేర్కొన్నారు. పదవులు పొందిన వారు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. వైకాపా



పాలనపై ప్రతి ఒక్కరూ సైనికుల్లా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులకు , బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ శ్రేణులకు తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తాను అని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లపాటి రాము, కడియాల రమేష్, వేల్పుల సింహాద్రి, వేములపల్లి వెంకట నరసయ్య, కొట్టా కిరణ్, అల్లంశెట్టి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా స్మశానవాటికను ఏర్పాటు చేయండి

**విజయపురిసౌత్, జూన్ 9 ప్రభాతవార్త : వి**జయపురిసౌత్ మాచర్ల మండలంలోని పసువేముల గ్రామ ప్రజలు గత రెండు సంవత్సరాలుగా తమ గ్రామంలో స్మశానవాటికను ఏర్పాటు చేయాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే. పసువేముల గ్రామంలో వెనుకబడిన కులానికి చెందిన గౌడ్ కులస్తులకు గత సుమారు ఏళ్ళ తరబడి స్మశానవాటికను వినియోగించుకుంటున్నారు. అయితే గత కొంత కాలంగా ఈ స్మశానవాటికను సైతం కొంత మంది కబ్జాదారులు ఆక్రమించుకుంటున్నారు. అందునా పెద్ద పెద్ద వృక్షాలు ఉండి తవ్వటానికి సైతం అనుకూలంగా లేదు. ఈ సమస్యను రెండు సంవత్సరాలుగా పసువేముల గ్రామ సెక్రటరీ, విఆర్ఓ దృష్టికి తీసుకెళ్ళి వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఫలితం శూన్యం. గ్రామంలో ఎవరైనా పొలం లేని వారు చనిపోతే ఎక్కడ చూడ్చాలో తెలియని సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో వైకాపా నాయకులు, మండల ఉపాధ్యక్షులు పండ్ల మంగయ్య ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్‌కు తమ గ్రామ సమస్యలను గూర్చి వివరిస్తూ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టాపల్లి నారాయణ, సత్యనారాయణ, పండ్ల అంజయ్య, నాసరయ్య, పుల్లయ్య, నరసింహారావు పాల్గొన్నారు.

## 12,13తేదీల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం

**: మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని**

**చిలకలూరిపేట, జూన్9, ప్రభాతవార్త:** పట్టణంలో కళామందిర్ సెంటర్‌నుండి గాంధీపార్క్ రోడ్ పైప్‌లైన్ తరచూ లీకులు ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నందువలన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆదేశాల మేరకు కొత్త పైప్ లైన్ వేసేందుకు అధికారులు పనులు ప్రారంభించారు. కొత్త పైప్ లైన్ నిర్మాణ నిమిత్తం రూ 13లక్షలు కేటాయించడం జరిగింది. కాగా నిర్మాణ పనుల జరుగుతున్నందువలన పైపులు ఇంటర్ కనెక్షన్లు చేసే సమయంలో 12,13 తేదీలలో సంబందిత ఏరియాలో నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. పట్టణంలోని తాషాబజారు, ఇస్లాంపేట, బాబుగారితోట, వడ్డెరపాలెం, రాగన్న పాలెం, గుండయ్యతోట, సుభానీనగర్, పొన్నంవారి వీధి, బిట్రావారి వీధి, బొందిలిపాలెం తదితర ప్రాంతాలకు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతందన్నారు. తదుపరి 14వతేదీన మంచినీటి సరఫరాను పునరుద్దరించడం జరుగుతుందని చైర్మన్ రఫాని తెలిపారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి

**రేపల్లెరూరల్, జూన్ 9, ప్రభాతవార్త :**
మండలంలో శివారు గ్రామమైన లంకెవాణి దిబ్బ గ్రామంలో పొలాల్లోకి వచ్చే పంట



కాలువలు పూడిపోయి ఉండటం వలన రైతులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని లంకెవాణిదిబ్బ సర్పంచ్ చిలకలపూడి పాపారావు అన్నారు. శుక్రవారం స్థానిక రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు స్వగృహంలో మోపిదేవికి వినతిపత్రం ఇచ్చి సమస్యలను తెలియచేశారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ మా గ్రామ పరిధిలో జనాభా ఎక్కుగా ఉండటం వలన సచివాలయం ఒక్కటే అవ్వటం చేత ఇబ్బందిగా ఉందని అధికారులతో మాట్లాడి మరో సచివాలయ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల కాలంలో నిజాపట్నం వచ్చిన సందర్భంగా లంకెవాణిదిబ్బ-రేపల్లె రహదారి నిర్మాణానికి రూ.5కోట్లను మంజూరు చేశారని ఆ పనులు త్వరితగతిన ప్రారంభించాలని మోపిదేవిని కోరారు. స్పందించిన మోపిదేవి మాట్లాడుతూ ఉన్నతాధికారులతో చర్చించి త్వరితగతిన పనులు పూర్తయేలా చేస్తానని వారికి హామినిచ్చారు.

## క్రీస్తు బోధనలు ఆచరణీయం

**రేపల్లెరూరల్, జూన్ 9, ప్రభాతవార్త :** క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించి దైవభక్తిని పొందాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బుడా చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెనుమూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన క్రీస్తూ దేవాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోపిదేవి వెంకటరమణారావు నూతన చర్చ్ నిర్మాణం కోసం తన ఎంపి నిధుల నుంచి రూ.5లక్షలు, ఇసుక రూపంలో రూ.7లక్షలు, చందా రూపంగా రూ.1లక్ష 25వేలు ఇవ్వటం అభినందనీయమని గ్రామస్తులు మోపిదేవిని కొనియాడారు. దేవాలయంలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసుకోవాలని ఆయన



తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారం విజయ్‌కుమార్, వైసిపి ఇన్‌చార్జి రవికిరణ్, సర్పంచులు జిల్లా అధ్యక్షులు పాపారావు, మోపిదేవి శ్రీనివాసరావు, పట్టణ వైయస్ఆర్‌సిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మండల కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, పలువురు వైసిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి రజనిని సత్కరించిన ఆరోగ్యశ్రీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**చిలకలూరిపేట, జూన్9, ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినిని రాష్ట్ర ఆరోగ్యశ్రీ కాం ట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆరోగ్యశ్రీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌కు 23శాతం జీతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో శుక్రవారం గుంటూరులోని ఐబిలో మంత్రి విడదల రజినికి వారు కలిసి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ



తమకు జీతాలు పెంపునకు సహకరించినందుకు మంత్రికి ధన్యవాదాల తెలిపారు. 23శాతం జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం వల్ల తమ కుటుంబాలకు ఏంతో మేలు జరుగుతుందన్నారు. ఉద్యోగులను కూడా క్రమబద్దీకరించే అంశాన్ని పరిశీలించవలసినదిగా వారు మంత్రి విడదల రజినిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఉద్యోగులకు అన్ని విధాలుగా మేలు చేస్తున్నది తమ ప్రభుత్వమని అన్నారు. క్రమబద్దీకరణ అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

## 'ప్రత్తిపాటి'చే నూతన ఆసుపత్రి ప్రారంభం

**చిలకలూరిపేట, జూన్ 9, ప్రభాతవార్త:** నరసరావుపేట పట్టణంలో వసంత్ ఇంటర్నేషనల్ డెంటల్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిధిగా పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించారు. రాష్ట్ర టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, కందుల రమణ, వెంకటేశ్వర్లు, అనిల్ పాల్గొన్నారు.



## మెరుగైన చికిత్సకోసం ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థికసాయం

**చిలకలూరిపేట, జూన్9, ప్రభాతవార్త:** పట్టణంలోని 28వ వార్డులో నివాసం ఉంటున్న పఠాన్ కరిముల్లా అనారోగ్యానికి గురిఅయ్యారు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో మెరుగైన చికిత్స చేయించుకోలేని పరిస్థితులలో ఇబ్బందిపడుతున్నాడు. ఈ విషయం వార్డు నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు



కరిముల్లాకు మెరుగైన చికిత్స నిమిత్తం శుక్రవారం రూ10వేలు వార్డు నాయకులచేత పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో 43వ యూనిట్ ఇన్‌చార్జి మద్దుమాల రవి, 29వ వార్డు ప్రెసిడెంట్ షేక్ కరిముల్లా, మాజీ కౌన్సిలర్ నూతలపాటి రాంబాబు, వార్డు ప్రధాన కార్యదర్శి పునుగుపాటి యాకోబు, టిఎన్‌టియుసి పట్టణ కార్యదర్శి చిత్రికబాబు, షేక్ కాలేషా, శెట్టి కేదారేశ్వరి, ఎస్సీ సెల్ పట్టణ కార్యదర్శి తాడిమళ్ల మాణిక్యం తదితరులు పాల్గొన్నార.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటిన్‌కు కృష్ణవేణి విద్యాసంస్థల విరాళం

**చిలకలూరిపేట, జూన్9, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటిన్‌కు విశేష ఆదరణ లభిస్తుంది. శుక్రవారం అన్న క్యాంటిన్‌కు విరాళాలు ఇచ్చేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అన్న క్యాంటిన్ ద్వారా 10 రోజుల పాటు భోజన వసతి కల్పించేందుకు కృష్ణవేణి డిగ్రీ కళాశాల యాజమాన్యం లక్షరూపాయిలు విరాళంగా



అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాదెండ్ల మండలం కనపర్రు గ్రామానికి చెందిన నాతాని సత్యనారాయణ గారి జ్ఞాపకార్ధం వారి కుమారుడు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు ఈ విరాళాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్‌కు అన్నదాన నిమితం అందచేసినట్టు తెలిపారు. కాగా 11వ రోజు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వచ్ఛందంగా సేవలు అందించారు.

## అవార్డులు అందుకున్న ఐటిడిపి నేతలకు 'ప్రత్తిపాటి' అభినందన

**చిలకలూరిపేట, జూన్9, ప్రభాతవార్త:** ఐటిడిపి సభ్యత్వ నమోదులో చిలకలూరిపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, మాజీమంత్రి ప్రత్తిపాటి ఆదేశానుసారం పట్టణంలో ఐటిడిపి నాయకుడు పిల్లికోటి ఆధ్వర్యంలో 500కు పైగా సభ్యత్వ



నమోదు చేయించారు. కాగా వీరందరిని ఐటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు చింతకాయల విజయ్, మహాసేన రాజేష్‌లు శుక్రవారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అభినందించి అవార్డులను అందచేశారు. అవార్డులు అందుకున్న ఐటిడిపి నాయకులైన పిల్లికోటి, బొంతావేణు, బాచిన శరత్, రఫీ, షేక్, సవాని, శరత్‌లను, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి అభినందించారు.

## విశ్రాంత తహశీల్దార్ షేక్ రసూల్ మృతికి సంతాపం

**చిలకలూరిపేట, జూన్9, ప్రభాతవార్త:** విశ్రాంత తహసిల్దార్, రాష్ట్ర టిడిపి వాణిజ్యవిభాగం అధికార ప్రతినిది షేక్ రహమాన్ మామ షేక్ రసూల్ గురువారం రాత్రి మృతిచెందారు. కాగా పట్టణంలోని 10వ వార్డులోని రసూల్ నివాసానికి శుక్రవారం వెళ్లి ఆయన పార్ధివదేహన్ని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా తుర్లపాడు గ్రామమందు టిడిపి



సీనియర్ నాయకురాలు కొమ్మినేని స్వరాజ్యలక్ష్మి మృతి చెందగా తుర్లపాడు గ్రామం వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా గణేషునివారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పంగులూరి కోటయ్య మృతి చెందారు. వారి నివాసానికి మాజీమంత్రి ప్రత్తిపాటి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాలు పలువురు పార్టీ నాయకులు ఈ కార్యక్రమాలలో పాల్గొని నివాళులు అర్పించారు.

## నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 56మందికి ఆర్థికసాయం

**నాదెండ్ల, జూన్9, ప్రభాతవార్త:** మండలంలోని అప్పాపురం గ్రామంలో శ్రీ నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని శుక్రవారం పంపిణీచేశారు. ఒక్కొక్కరికి రూ10వేల చొప్పున 56మందికి మొత్తం రూ 5,60,000ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు శ్రీ నారాచారిటబుల్ ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంద్రు



వేణు, దొప్పలపూడి మోహన్‌రావు, దొప్పలపూడి వీరంజనేయులు, కందుల సాంబయ్య, పెంట్యాల రామాంజనేయులు, గొట్టిపాటి రామారావు, దొప్పలపూడి అమరబాబు, కందుల సిద్దయ్య, కందుల జయరాం, చల్లగుండ్ల వెంకట్రావు, యామిని సుబ్బారావు, పఠాన్ అల్లావుద్దిన్, షేక్ కరిముల్లా, షేక్ బాజీ, యడ్ల చంద్రయ్య, యడ్డ నాసరయ్య, పఠాన్ జాన్‌సైదా, మరియు నారా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, తెలుగు యవత మాజీ రాష్ట్ర కార్యదర్శి కుర్రా అప్పారావు, పావులూరి శ్రీనివాసరావు, కొండ్రగుంట శ్రీనివాసరావు, దగ్గుమల్లి కోటేశ్వరరావు, కాటా శ్రీధర్, పారా హరిబాబు, మాజీ యడ్లపాడు గ్రామ టిడిపి ప్రెసిడెంట్ పోపూరి రాఘవయ్య, నాగభైరు శ్రీరామమూర్తి, మాజీ టిడిపి ఎస్సీ సెల్ సెక్రటరి పుల్లగూరు సునీల్, షేక్ అబ్దుల్ మజీద్, జిల్లా తెలుగుయువత కార్యదర్శి మాజీ టిడిపి కౌన్సిలర్లు గాలం కోటేశ్వరరావు, దివ్వెల వెంకటరత్నం, చుండి వెంకట సురేష్‌కుమార్, కె వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలుంటే మాదృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తాం

**మునిసిపల్ కమిషనర్ రమణబాబు**

**మాచర్ల, జూన్ 9 ప్రభాతవార్త:** వార్డు వాసులు సమస్యలేవైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ రమణబాబు అన్నారు. పట్టణంలోని పదో వార్డులో సైడు కాలువలో పూడిక పేరుకుపోవడంతో



దుర్వాసన వెదజల్లుతోందని, సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. స్పందించిన ఆయన శుక్రవారం ఎక్స్‌కలవేటర్‌తో ఆ ప్రాంతానికి చేరుకొని పూడికతీత పనులు చేయించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నామన్నారు.

## రాయవరంలో గ్రామనడక కార్యక్రమం

**మాచర్ల, జూన్ 9 ప్రభాతవార్త:** మండలంలోని రాయవరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో కోటేశ్వరరావు ఆధ్వర్యాన గ్రామనడక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలోని అన్ని వీధుల్లో పర్యటించారు. పారిశుధ్య



మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ పాఠశాలలో వుయ్ లవ్ రీడింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలు, స్టంటెడ్ చిల్డ్రన్, అండర్ వెయిట్ చిల్డ్రన్, మహిళల రక్త పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను పరిశీలించి కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వేముల నాగయ్య, పంచాయతీరాజ్ ఏఈ సురేంద్ర, నీటి విభాగం ఏఈ బాబునాయక్, ఉపాధిహామీ జేఈ రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలో మలేరియా మాసోత్సవాలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి లక్ష్మయ్య, సర్పంచ్ సుందరలీల, హెల్త్ అసిస్టెంట్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో విత్తనాలు

**మాచవరం, జూన్ 9 ప్రభాతవార్త:** రైతు భరోసా కేంద్రంలో విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఏవో రామమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మాచవరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వ్యవసాయ



సలహా మండలి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతులకు 50 శాతం సబ్సిడీపై విత్తనాలను అందిస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీటీ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి రైతు కౌలు గుర్తింపు కార్డు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో వరప్రసాద్ మాట్లాడుతూ ఉద్యానవన పంట రాయితీని రైతులు వినియోగించుకునేలా చూడాలని వ్యవసాయ శాఖాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సీహెచ్ సింగరయ్య, ఎంపీపీ అమ్ములమ్మ లక్ష్మిరెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువల్లో పూడిక తీయించండి

**గ్రామోదయంలో గిరిజన వాసుల ఆవేదన**

**కారంపూడి, జూన్ 9 ప్రభాతవార్త:** గిరిజన తండాలో మురుగు కాలువల్లో పూడిక తీయించి మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని మండలంలోని పేటసన్నిగండ్లతండా గిరిజన వాసులు నోడల్ అధికారులను కోరారు. శుక్రవారం పేటసన్నిగండ్ల తండాలో అధికారులు గ్రామోదయం కార్యక్రమం నిర్వహించారు. తండాలో మురుగు కాలువల ద్వారా వచ్చే నీరు నిల్వ చేరి సక్రమంగా పారడం లేదని, దోమలు ఎక్కువగా ఉన్నాయని



తెలిపారు. మట్టి రోడ్డుకు కల్వర్టులు ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి మరో పక్కకు మార్చాలని కోరారు. అంగన్‌వాడీ నూతన భవనం పూర్తయినా ఇప్పటికీ ఫర్నీచర్, విద్యుత్ సౌకర్యం లేదని, వెంటనే కల్పించాలని తండా వాసులు అధికారులను కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు తండా వాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, హౌసింగ్ ఏఈ జయరావు, విద్యుత్ ఏఈ కోటేశ్వరరావు, ఏపీవో ఏడుకొండలు, ఇన్‌చార్జి కార్యదర్శి కసిన్యానాయక్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు వేలిస్తేనే పోస్టుమార్టం చేస్తాం

**ప్రభుత్వ వైద్యుడు డిమాండ్ -ఆసుపత్రి వద్ద మృతుని బంధువుల ఆందోళన**

**గురజాల, జూన్ 9 ప్రభాతవార్త:** అనారోగ్య కారణాలతో ఆసుపత్రికి వెళ్తే వైద్యులు అవసరమున్నా లేకున్నా ఏవేవో పరీక్షలు రాసి డబ్బులు లాగడం చూశాం.. కొద్దిపాటి అనారోగ్యమైనా రూ. లక్షల్లో బిల్లు చేసిన వైద్యులను చూశాం.. ఆసుపత్రిలో వ్యక్తి మరణించినప్పటికీ తమకు రావాల్సిన డబ్బులు వచ్చే దాకా మృతదేహాన్ని అప్పగించని



వైద్యులను కూడా చూశాం.. అయితే ప్రమాదంలో మరణించిన వ్యక్తికి పోస్టుమార్టం నిర్వహించడానికి కూడా ఓ వైద్యుడు డబ్బులు డిమాండ్ చేశాడు.. ఈ సంఘటన గురజాల పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళ్తే.. గురజాల పట్టణానికి చెందిన రాజవరపు ఈశ్వర్ (26) అనే యువకుడు దాచేపల్లి మండలం నడికుడి రైల్వే బ్రిడ్జి వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అతని మృతదేహాన్ని రాత్రి 11 గంటల సమయంలో గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. శుక్రవారం ఆ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాల్సి ఉండగా ఇందుకు గాను వైద్యుడు రూ. 5 వేలు డిమాండ్ చేశారు. మధ్యాహ్నం 2 గంటలు దాటినా పోస్టుమార్టం నిర్వహించలేదు. దీంతో ఆగ్రహించిన మృతుని కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని ఆందోళన చేస్తున్న వారితో మట్లాడి సర్దిచెప్పారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సదరు వైద్యుడు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. వైద్యుని తీరుపై పట్టణంలో విమర్శలు వెలువెత్తుతున్నాయి. చనిపోయిన వ్యక్తికి పోస్టుమార్టం నిర్వహించేందుకు డబ్బులు డిమాండ్ చేయడమేంటంటూ ప్రశ్నిస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దుర్గి, జూన్ 9, ప్రభాతవార్త :**
దుర్గి మండలంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు మాచర్ల డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.రామయ్య తెలిపారు. రెండవ శనివారం సబ్‌స్టేషన్ల మెయింటెన్స్, లైన్ల మరమ్మత్తుల కొరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుతుతుందని విద్యుత్ వినియోగదారులు ఇది గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

## దుర్గి ఎంపిడిఓగా కె.సమతావాణి

**దుర్గి, జూన్ 9, ప్రభాతవార్త :**
దుర్గి ఎంపిడిఓగా కె.సమతావాణి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కొల్లిపర మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈఓపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న సమతావాణి పదోన్నతిపై దుర్గి ఎంపిడిఓగా వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్‌చార్జి ఎంపిడిఓగా పనిచేసిన కార్యాలయ ఎవో శివ ప్రసాద్ నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సమతావాణిని ఇప్పటివరకు ఎంపిడిఓగా పనిచేసిన శివ ప్రసాద్‌ను కార్యాలయ ఉద్యోగులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.



# జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

**న్యూఢిల్లీ, జూన్ 9:** అమర్‌నాథ్ యాత్ర షెడ్యూల్ ఖరారైంది. జులై 1 నుంచి ఆగస్టు 31, వరకు 62 రోజుల పాటు అమర్‌నాథ్ యాత్రకు కేంద్రం ఏర్పాటు చేసింది. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయ పర్వతాల్లో, భూమికి 3,880 మీటర్ల ఎత్తులో అమర్‌నాథ్ ఆలయం ఉంది. అమర్‌నాథ్ గుహలోని శివలింగాన్ని దర్శించుకునేందుకు యేటా లక్షలాది మంది భక్తులు దేశ నలుమూల నుంచి తరలి వెళ్తుంటారు. అనంతనాగ్ జిల్లా పహల్గామ్, గండర్‌బాల్ జిల్లా బల్టాల్ మార్గాల్లో 2023 అమర్‌నాథ్ యాత్ర కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం, సాయంత్రం ప్రార్థనలను ఈ సారి లైవ్ టెలికాస్ట్ చేసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు చూసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.



## నేను అమాయకుడిని ఏ తప్పూ చేయలేదు: డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 9:** అగ్రరాజ్యం అమెరికాకు ప్రెసిడెంట్‌గా సేవలందించిన డొనాల్డ్ ట్రంప్‌పై తాజాగా మరో క్రిమినల్ కేసు నమోదైంది. పదవి నుంచి దిగిపోయాక వైట్ హౌస్ ఖాళీ చేస్తూ పలు కీలక డాక్యుమెంట్లను తీసుకెళ్లాడని ట్రంప్‌పై అమెరికా పోలీసులు కేసు నమోదు చేశారు. వాషింగ్టన్‌లో దాడులు చేసేందుకు అనుచరులను ప్రోత్సహించడం సహా ట్రంప్ ఇప్పటికే పలు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు. ఈ కేసులకు సంబంధించిన విచారణకు ఆయన కోర్టుకు కూడా హాజరయ్యారు. తనపై మరో కేసు నమోదు చేయడంపై ట్రంప్ గురువారం స్పందించారు. తాను అమాయకుడినని, ఏ తప్పూ చేయలేదని తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. ఓ మాజీ అధ్యక్షుడికి ఈ పరిస్థితి ఎదురవుతుందని తాను కలలో కూడా ఊహించలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తప్పుడు కేసులు బనాయించి తనను అధ్యక్ష పదవి రేసులో నుంచి తప్పించడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. ఈ కుట్రలో అవినీతితో నిండిపోయిన బైడెన్ సర్కార్ హస్తం ఉందని విమర్శించారు. అయితే 2024లో జరిగే అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికల్లో పోటీ పడకుండా ఏ శక్తీ తనను అడ్డుకోలేదని ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికాకు ఇదొక చీకటి రోజని ట్రంప్ వ్యాఖ్యానించారు. నిన్న మొన్నటి వరకు ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా కొనసాగుతున్న అమెరికా నేడు వేగంగా పడిపోతోందని, దీనికి బైడెన్ అవినీతి సర్కారే కారణమని మండిపడ్డారు. అయితే మనమంతా కలిసి అమెరికాకు పునర్వైభవం తీసుకు రావాలని ప్రజలనుద్దేశించి కామెంట్ చేశారు. ప్రెసిడెంట్ పదవి నుంచి దిగిపోయాక వైట్ హౌస్ ఖాళీ చేసే సమయంలో ప్రభుత్వ పత్రాలను తనతో తీసుకెళ్లారని అధికారులు ఆరోపిస్తున్నారు. కీలక డాక్యుమెంట్లను ఆయన తన ప్రైవేట్ కార్యాలయంలో దాచేసారని అంటున్నారు. ఈ విషయంలో ట్రంప్‌పై క్రిమినల్ కేసు నడుస్తోంది. 2021లో ట్రంప్ మద్దతు దారులు వాషింగ్టన్‌లో అల్లర్లకు పాల్పడ్డారు. ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో ఓటమిని తట్టుకోలేక తన అనుచరులను హింసకు ఉసిగొల్పారని ట్రంప్‌పై మరో కేసు దాఖలైంది. గతేడాది పోలీసులు ఆయనను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఇది కూడా ఆందోళనలకు దారితీసింది.

## మణిపూర్‌లో మళ్లీ హింస
### కాల్పుల్లో మహిళ సహా ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు
### ఎమ్మెల్యే ఇంటిపై బాంబు విసిరిన ఆగంతకులు

**ఇంఫాల్, జూన్ 9:** అల్లర్లు, హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లోశుక్రవారం కూడా హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి.ఒక మహిళతోసహా ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఖోకెన్‌గ్రామంలో ఈ కాల్పులసంఘటన చోటుచేసుకుంది. కుకీలు ప్రాబల్యం అధికంగా ఉన్న కాంగ్పోక్పి జిల్లాలోను, మైటీ తె మెజార్టీ ఉన్న ఇంపాల్ తూర్పు జిల్లాల సరిహద్దుల్లో ఈసంఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలీని సాయుధ దుండగులు గ్రామంలోకి ప్రవేశించి హల్‌చేయడంతో స్థానికులు వారిని ఆర్మీసిబ్బందివద్దకు తీసుకెళ్లారు. వెంటనే వారు కాల్పులకు తెగబడటంతో కాల్పుల్లు ముగ్గురుగ్రామస్తులు చనిపోగా మరో ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. ఖోకెన్ గ్రామంలో మైతీ మిలిటెంట్లు ఆర్మీ యూనిఫాంలలో వచ్చి ఆర్మీ వాహనాలను వినియోగించి తెల్లవారుఝామునే కుకీజో గ్రామస్తులపై కాల్పులకు తెగబడ్డారని ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. ఆర్మీ గాలింపుచర్యలుచేపడుతున్నదనట్లుగా నమ్మించారని ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. ఆర్మీ యూనిఫాంలు ధరించడం, ఆర్మీ వాహనాలను వినియోగించడంపై ఈ చర్యల్లో ఆర్మీ హస్తం కూడా ఉన్నట్లు అనుమానించాల్సివస్తోందని, ఈ కుట్రదారులను బయటికి తెచ్చి చటంముందు నిలపాలని ఐటిఎల్ఎఫ్ కేంద్రాన్ని డిమాండ్‌చేసింది. వేర్పాటు వాదులు, విప్లవగ్రూపులు ఇలాటి చర్యలకు తెగబడుతున్నాయని, మైతీ కులస్తుల ఆధ్వర్యంలోని ప్రభుత్వం 15రోజులపాటు శాంతి పిలుపునిచ్చినా ఆదరణలో వేరుగా ఉండని ఐటిఎల్ఎఫ్ విమర్శించింది. మైతీకులస్తులు రాష్ట్రంలో కుకీజో తెగను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో ఆత్మరక్షణగా చర్యలకు దిగక తప్పదని ఐటిఎల్ఎఫ్ హెచ్చరించింది. ముందురోజు గ్రామంపై రాత్రికూడా ఇద్దరు బైక్‌పై వచ్చిన ఆగంతకులు ఆధునిక పేలుడు సామగ్రిని ఎమ్మెల్యే సొరెన్‌పోకెబి నివాసంపైకి విసిరారు. అయితే తక్కువ తీవ్రతతో పేలడంతో ఎలాంటి విధ్వంసం జరగలేదు.మణిపూర్ అల్లర్లలో ఇప్పటివరకు వందమందికిపైగా చనిపోగా 35 వేలమందివరకూ నిరాశ్రయులయ్యారు. కేవలం కుకీలు, మైతీ తెగలమధ్య జరుగుతున్న హింసాకాండ రాష్ట్రాన్ని అతలాకుతలంచేస్తోంది.



## మణిపూర్ బిజెపి ఎమ్మెల్యే ఇంటిపై ఐఇడి బాంబుల దాడి!

**మణిపూర్, జూన్ 9:** మణిపూర్‌లో నౌరియా పఖాంగ్ లక్పా అసెంబ్లీ నియోజక వర్గం బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి నివాసంపై బైక్‌పై వచ్చిన గుర్తుతెలియని దుండగులు ఐఇడి బాంబులతో దాడిచేశారు. ఈ బాంబుల దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు అంటున్నారు. హింసాత్మకమైన మణిపూర్‌లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే కెబి దేవి నివాసం మీద బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఐఇడి బాంబులతో దాడి చేశారు. ఈ దాడిలో ఎమ్మెల్యే నివాసం గేటు పూర్తిగా ధ్వంసం అయ్యింది. జూన్ 8 గురువారం అర్థరాత్రి బిజెపి ఎమ్మెల్యేని దుండగులు టార్గెట్ చేశారు. ఇంఫాల్ వెస్ట్‌లోని సింగ్జమై కొరంగ్‌లో బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి నివాసం ఉంటున్నారు. నౌరియా పఖాంగ్ లక్పా నియోజక వర్గం నుంచి బిజెపి ఎమ్మెల్యే ఆయిన కెబి దేవి నివాసంపై గుర్తు తెలియని దుండగులు బాంబు విసిరారని శుక్రవారం మణిపూర్ పోలీసు అధికారులు తెలిపారు. బాంబు విసిరిన తర్వాత బైక్‌పై వచ్చిన దుండగులు ఘటనా స్థలం నుంచి పారిపోయారు. ఈ పేలుడులో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని మణిపూర్ పోలీసులు తెలిపారు. అయితే పేలుడు జరిగినప్పుడు బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి ఆమె నివాసంలో ఉన్నారు. ఈ మొత్తం ఘటనకు సంబంధించి సమీపంలో ఏర్పాటు చేసిన సిసిటివిల్లో రికార్డు అయిందని, సిసిటివి ఫుటేజీలు స్వాధీనం చేసుకుని విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సిసిటివిల్లో ఇద్దరు దుండగులు దేవి ఇంటి మీద బాంబులు విసురుతున్న దృశ్యాలు రికార్డు అయ్యాయని అంటున్నారు.





# ప్రధాని మోడీతో చాట్‌జిపిటి రూపకర్త భేటీ

**న్యూఢిల్లీ, జూన్ 9:** ఓపెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిఇఒ శామ్ ఆల్ట్‌మాన్ ప్రధాని మోడీతో చర్చలు జరిపారు. చాట్‌జిపిటి రూపకర్త అయిన శామ్ ఆల్ట్‌మాన్ భారత్‌తోపాటు ఈ వారంలో ఇజ్రాయిల్ జోర్డాన్, ఖతార్ , యుఎఇ, దక్షిణకొరియా దేశాల్లో పర్యటించి ఆయా దేశాల అధినేతలతో చర్చలు జరపనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చట్టపరమైన నియంత్రణలపై ప్రధానిమోడీతో కృత్రిమ మేధపరంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఆల్ట్‌మాన్‌తో కలిసిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ సాంకేతికపరంగా కృత్రిమ మేధకు పెరుగుతున్న ప్రాధాన్యతను పరిగణనలోనికి తీసుకోవాల్సిన తరుణం వచ్చిందని, యువతకు ప్రత్యేకించి చాట్‌జిపిటి వంటివాటిపై ఆసక్తి పెరుగుతోందన్నారు. ట్రిపుల్ ఐటి ఢిల్లీ సంస్థలో జరిగిన సదస్సులో ఆల్ట్‌మాన్ మాట్లాడుతూ కృత్రిమమేధకు ఉన్న అవకాశాలను ప్రస్తావిస్తూ భారత్ ఆధిశగా ముందుకు పోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆంక్షలు, పరిమితులపై ఆలోచనచేయాల్సి ఉందని, అయితే తమకంపెనీ ప్రస్తుతం తనకుతానుగానే నియంత్రిత వ్యవస్థతో నడుస్తోందని అన్నారు. జిపిటిపైతాము సుమారు ఎనిమిదినెలలపాటు పని చేసామని, సురక్షితం అన్న తర్వాత మాత్రమే విడుదల చేసామని, అప్పటికే కొన్ని కంపెనీలు, సంస్థలను సంప్రదింపులు జరిపామని, వాటితో కలిసి పనిచేస్తూ ఆంక్షలు, పరిమితులను కూడా నిర్ణయించి పరీక్షలుజరిపినట్లు తెలిపారు. కృత్రిమమేధ పరంగా స్వీయ నియంత్రణ ఎంతో అవసరం అవుతుందని, అన్నారు. ప్రపంచం మొత్తం కంపెనీల చేతుల్లోకి వెళ్లకూడదని అందువల్లనే కొన్ని పరిమితులు, ఆంక్షలతో కూడిన వ్యవస్థలు అమలు అవసరం అవుతుందన్నారు. భారత్‌పరంగా ఆల్ట్‌మాన్ మాట్లాడుతూ స్టార్టప్‌లకు ఆర్థికపరిపుష్టిని చేకూర్చడంపైనే ప్రస్తుతం ఫోకస్‌పెట్టామన్నారు. ఇప్పటికే పనిచేస్తున్న కొన్ని స్టార్టప్‌లతో చర్చలు కూడా జరిపినట్లు ఆల్ట్‌మాన్ చెప్పారు. భారత్‌లో పటిష్టమైన ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగం పనిచేస్తోందని, కృత్రిమమేధను వినియోగంలోకి తెస్తే మరింతగా వృద్ధిలోకి వస్తుందన్నారు. నాస్కామ్ గణాంకాలప్రకారం ఈ ఏడాదిఫిబ్రవరినాటికి భారత్‌లో సుమారు 4.16 మందికి వృత్తిపరంగా ఉపాధి లభించినట్లు తేలింది.

భారత్‌లో కృత్రిమమేధ వృద్ధి 20 నుంచి 25శాతం ఉన్నట్లు ఆల్ట్‌మాన్ చెప్పారు. 2035 నాటికి భారత్ ఆర్థికవ్యవస్థకు కృత్రిమమేధ వల్ల అదనంగా 957 బిలియన్ డాలర్లు అందుతాయన్న అంచనాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని ఎక్కువ శాతం దేశాలు కృత్రిమమేధ టెక్నాలజీలను మేలైన సేవలందించేందుకు వినియోగిస్తున్నాయి.

అయితే దీనివల్ల మానవవనరుల్లో కోతపడుతుండటం ఉద్యోగాల్లో కోత పడటం వంటివి జరుగుతున్నాయి.

## ప్రపంచంలో 69.07 కోట్లమందికి వైరస్
### 68.89 లక్షలమంది మృతి
### 66.25 కోట్లకు పెరిగిన వైరస్ రికవరీలు

**జెనీవా, జూన్ 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు స్వల్పంగా పెరుగుతూ వస్తున్నాయి. వ్యాక్సినేషన్‌తో సాధ్యమైనంతగా కట్టడిచేసినా కొత్తకేసులు పుట్టుకు వస్తున్నాయి. అయితే కొత్తకేసులకంటే రికవరీలు ఎక్కువ నమోదవుతుండటం కొంత ఉపశమనం కలిగించే అంశం. ప్రపంచ వ్యాప్తంగా 69.07 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.89 లక్షలమంది చనిపోయారు. మరో 35,650 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఇక రికవరీలపరంగాచూస్తే 66.25 కోట్లమందివరకూ కోలుకున్నట్లు తేలింది. మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. మొత్తం బాధితులు 69 కోట్లమందివరకూ ఉంటే రికవరీలే 66.25 కోట్లవరకూ ఉన్నాయి. అంటేవైరస్ రానురాను దూరం అవుతున్నట్లు ప్రస్తుతపరిస్థితి స్పష్టంచేస్తోంది. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20,.63 లక్షలమందిచనిపోయారు. మరో 5652 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.34 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.68కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.35 లక్షలమంది చనిపోయారు. మరో 6005 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదు కాగా మరో 24.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో 21.77 కోట్లకుపైగా బాధితులుంటే 15.47 లక్షలమంది చనిపోయారు. మరో 15,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లకుపైగా బాధితులు ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,107మంది పరిస్థితి విష మించింది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లకుపైగా బాధితు లుంటే వారిలో 2,58,781 మంది చని పోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,80,110 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు ఆదేశాలు నివేదిక లిచ్చినట్లు సమాచారం.

# భారత్‌లో ప్రపంచ సుందరి పోటీలు!

**న్యూఢిల్లీ,జూన్ 9:** ప్రపంచ సుందరి పోటీలకు భారత్‌మరోసారి ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఏడాది నవంబరులో జరిగే తుదిపోటీలు భారత్‌లో జరుగుతాయి. దీనితో సుమారు మూడు దశాబ్దాల తర్వాత మిస్ వరల్డ్‌పోటీలకు భారత్ ఆతిథ్యం ఇస్తున్నట్లయింది. మొదటిసారి 1996లో ఈ అంతర్జాతీయ పోటీలు భారత్ వేదికగా జరిగాయి. 71వ ప్రపంచసుందరి 2023 ఫైనల్‌పోటీలు నవంబరులో జరగనున్నాయి. తుది తేదీలు మాత్రం ఇంకా ఖరారుకాలేదు. ఈపోటీల నిర్వాహకులే స్వయంగా ప్రకటించారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సిఇఒ జులియా మోర్లే మాట్లాడుతూ మిస్‌వరల్డ్‌పోటీలు భారత్ వేదికగా జరుగుతాయనిప్రకటించడానికి ఎంతో సంతోషంగా ఉందని, 130 దేశాల జాతీయ ఛాంపియన్లు అద్భుతమైన భారత దేశంలో నెలరోజులపాటు విడిదిచేస్తారని పలుప్రతిభా ప్రదర్శనలు, క్రీడాసవాళ్లు, సేవా కార్యక్రమాలతో ఈపోటీలు కొనసాగుతాయని ,మార్పునకు రాయబారులుగా నిలిచే పోటీదారుల ప్రత్యేకతలను ప్రదర్శించడమే వీటి ఉద్దేశ్యమని ఆమె వివరించారు. ప్రచారంకోసం భారత్‌కు వచ్చిన ప్రపంచ సుందరి విజేత కరోలినా బియెలావ్‌స్కా(పోలెండ్) మాట్లాడుతూ గొప్ప ఆతిథ్యానికి విలువలకు ప్రతిరూపమైన ఈ అందమైన దేశంలో నాకిరీటాన్ని తదుపరి విజేతకు అలంకరించేందుకు ఎంతో ఆసక్తితో ఉన్నానని, నేను ఇక్కడకు రావడం ఇది రెండోసారి అని నా సొంత ఇంటికి వచ్చిన భావన కలుగుతున్నదని చెప్పింది. మీరు విలువలకోసం నిలబడతారని, భిన్నత్వంలో ఏకత్వం, కుటుంబసంబంధాలు, గౌరవం ప్రేమ దయ వంటి మీ ప్రధాన విలువలను మేం ప్రపంచానికి చూపించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ చూసేందుకు ఎన్నో ఉన్నాయని, నెలమొత్తంప్రపంచాన్ని ఇక్కడికి తీసుకురావడం భారత్ అందించే ప్రతి అంశాన్ని చూపించాలనేది మా ఆలోచని అని ఆమె వెల్లడించింది. ఈపోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న మిస్ ఇండియా వరల్డ్ సినీశెట్టికూడా మాట్లాడింది. భారత్ అంటే ఏమిటో మన వైవిధ వాతావరణ ంఏమిటోచూపించేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నా సోదరీమణులందరినీ భారత్‌కు స్వాగతించి వారిని కలిసేందుకు ఎంతో ఆతృతగా చూస్తున్నట్లు చెప్పింది. ఇప్పటివరకూ భారత్‌నుంచి ప్రపంచ సుందరిగా ఆరుగురు ఎంపికయ్యారు. మొదటిసారి రీటాపరియా 1966లో ఎంపిక కాగా 1994లో ఐశ్వర్యారాయ్, 1997లో డయానా హెడెన్, న1999లో యుక్తాముః, 2000వ సంవత్సరంలోప్రియాంక చోప్రా, 2017లో మానుషి చిల్లర్‌లు ప్రపంచ సుందరి కిరీటం దక్కించుకున్నారు.



## ఏక్‌నాథ్ షిండేను ట్రాప్ చేయాలన్నది మీరేగా! అమృతా ఫడ్నవీస్‌కు బుకీ మెసేజ్

**ముంబయి, జూన్ 9:** మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సతీమణి అమృతను డబ్బుకోసం బ్లాక్‌మెయిల్ చేసిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన క్రికెట్ బుకీ అనిల్ జైసింఘానీని అమృతా ఫడ్నవీస్ సాయంతోనే పట్టుకున్నట్లు పోలీసులు తమ చార్జిషీట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే అంతకుముందు అనిల్ ఆమెను బ్లాక్‌మెయిల్ చేస్తూ పంపించిన మెసేజ్‌లను కూడా పోలీసులు చార్జిషీట్‌లో ప్రస్తావించారు. 'ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ కూటమిని కూల్చింది మీరేనంటూ ఆ బుకీ అమృతకు మెసేజ్ చేసి బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమృతా ఫడ్నవీస్‌ను బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో అనిల్ జైసింఘానీ, ఆయన కుమార్తె అనిక్షపై పోలీసులు ఈ యేడాది మార్చిలో అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ముంబయి పోలీసులు ఇటీవల 793 పేజీల చార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఇందులో ఫిబ్రవరి 20న అనిల్‌పై కేసు నమోదు చేయడానికి ఒకరోజు ముందు అతడు అమృతకు పంపిన మెసేజ్‌లను కూడా జత చేశారు.మహావికాస్ అఘాడీ కూటమి ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఏక్‌నాథ్ షిండే, అనిల్‌పరాబ్‌ను ట్రాప్ చేయాలని గత శివరాత్రి రోజున మీరు మీ వాళ్లకు చెప్పారు. అందుకు సంబంధించిన అన్ని రికార్డులు, ఆధారాలు నా వద్ద ఉన్నాయి. నేను పంపిన వీడియోలన్నీ నిజమైనవే. అవన్నీ తప్పుడు వీడియోలైతే అని మీరు అనొచ్చు. కానీ మీరో విషయాన్ని గుర్తుంచుకోవాలి. కెమెరాలు ఎప్పుడూ అబద్ధాలు చెప్పవు. నేను నార్కో పరీక్షలకైనా సిద్ధమే. మరి మీరు? అని అనిల్ జైసింఘానీ అమృతకు సందేశం పంపినట్లు పోలీసులు ఆ చార్జిషీట్‌లో పేర్కొన్నారు. దీనికి అమృత బదులిస్తూ ఏంటి డబ్బు? మీకు తెలియని వ్యక్తితో ఎందుకు ఇవన్నీ చేస్తున్నారు? అని బుకీని అడినట్లు తెలిపారు. కాగా ఈ కేసులో ప్రధాన నిందితుడైన అనిల్ జైసింఘానీని పట్టుకునేందుకు అమృతా ఫడ్నవీస్ సాయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనిల్‌పై కేసు నమోదు చేసిన తర్వాత అమృత అతడితో నిరంతరం టచ్‌లో ఉన్నారని, దీంతో అతడి లోకేషన్ పట్టుకోగలిగామని పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. తమ సూచనల మేరకే అమృత అతడికి మెసేజ్‌లు పంపినట్లు తెలిపారు. తానొక డిజైనరంటూ అమృతా ఫడ్నవీస్‌లో పరిచయం చేసుకున్న అనిక్ష తరచూ ఆమె ఇంటికి వెళ్లేది. అలా ఓ సారి తన తండ్రి గురించి అమృతకు చెప్పింది. బుకీస్ గురించి తన తండ్రి పోలీసులకు సమాచారం ఇస్తాడని, దాంతో ఎలా డబ్బు సంపాదించవచ్చో చెప్పింది. దీంతో అమృత ఆమెను దూరం పెట్టింది. ఆ తర్వాత నుంచి అనిక్ష అమృతను బెదిరించడం మొదలుపెట్టింది. తన తండ్రిని కేసుల నుంచి బయటపడేందుకు సాయం చేయాలని, లేదంటే పరువు తీస్తానని బెదిరించింది. అమృతకు డబ్బు ఉన్న బ్యాగును ఇస్తున్నట్లు నకిలీ ఆడియో, వీడియో సృష్టించి గుర్తుతెలియని ఫోన్ నంబర్ల ద్వారా బ్లాక్‌మెయిల్ చేసింది. దీంతో అమృత పోలీసులను ఆశ్రయించారు.



## బాలేశ్వర్‌లో మృతదేహాలను పెట్టిన స్కూల్ కూల్చివేత

**బాలేశ్వర్, జూన్ 9:** ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొని వందల మంది ప్రాణాలు కోల్పోయిన ఘోర ప్రమాదం బాలేశ్వర్ ప్రజలకు ఇంకా కళ్లముందే కదలాడుతోంది. ఆ ప్రమాదానికి సంబంధించిన వార్తలు వింటేనే వారు ఆందోళనకు గురవుతున్నారు. ఇక ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలను బహానగా ప్రభుత్వ పాఠశాలలో భద్రపర్చారు. దీంతో ఇప్పుడు ఆ స్కూల్‌కు వెళ్లేందుకు విద్యార్థులు భయపడుతున్నారు. ఈ క్రమంలోనే అధికారులు ఆ పాఠశాల భవనాన్ని తాజాగా కూల్చేశారు. జూన్ 2న బాలేశ్వర్‌లోని బహానగా రైల్వే స్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదం గురించి తెలియగానే బహానగా వాసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులను కాపాడేందుకు ప్రయ త్నించారు. ఈ ఘటనలో 288 మంది దుర్మరణం చెందగా, ఈ మృతదేహాలను తొలుత బహానగా హైస్కూల్‌కు తరలించారు. ఈ పాఠశాలను తాత్కాలిక శవాగారంగా మార్చారు. అనంతరం మృతదేహాలను ఇక్కడి నుంచి భువనేశ్వర్ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత స్కూల్‌ను శుభ్రం చేశారు. అయితే అనేక మృతదేహాలను ఒకే చోట చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో ఆ ప్రదేశానికి వచ్చేందుకు జంకుతున్నారు. ఈ స్కూల్‌ను జూన్ 16న తిరిగి తెరవనున్నారు. అయితే పాఠశాలకు వచ్చేందుకు విద్యార్థులు ధైర్యం చేయట్లేదని, వారి తల్లిదండ్రులు చిన్నారులను పంపించేందుకు నిరాకరిస్తున్నారని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రమీలా స్వేన్ తెలిపారు. మరోవైపు 65 యేళ్ల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనం కూడా దెబ్బతిందని ఆమె అన్నారు. దీంతో ఈ స్కూల్ భవనాన్ని కూల్చాలని పాఠశాల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలోనే బాలాసోర్ జిల్లా కలెక్టర్ దత్తాత్రేయ శిందే గురువారం స్కూల్‌కు వెళ్లి పరిశీలించారు. అనంతరం కూల్చివేతకు అనుమతులు మంజూరు చేశారు. దీంతో ఈ భవనాన్ని శుక్రవారం కూల్చివేశారు. ఈ ప్రదేశంలోనే మరో కొత్త భవనాన్ని నిర్మిస్తామని, అప్పుడు విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా వస్తారని స్కూల్ యాజమాన్యం తెలిపింది.



# కఖోవ్కా డ్యాంను సందర్శించిన జెలెన్‌స్కీ

**కీవ్, జూన్9:** ఉక్రెయిన్‌లో జరిగిన నోవా కఖోవ్కా డ్యాం ప్రమాదం వల్ల ఇప్పటి వరకు అయిదుగురు మరణించారని రష్యా నియమించిన నోవా కఖోవ్కా మేయర్ లెంటీవ్ తెలిపారు. గల్లంతయిన మరో ఇద్దరి ఆచూకీని కనుగొన్నట్లు వెల్లడించారు. మరోవైపు ఉక్రెయిన్ అధీనంలో ఉన్న డ్యాం పశ్చిమ భాగాన్ని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సందర్శించారు. అక్కడి ప్రజలకు అందుతున్న సహాయాన్ని పరిశీలించానని, ఈ ప్రమాదం వల్ల పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనావేశానని ఆయన పేర్కొన్నారు. బాధితులకు నష్టపరిహారం అందించే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. డ్యాం చుట్టు పక్కల ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచి ఉందని 600 చదరపు కిలోమీటర్ల ప్రాంతం పూర్తిగా మునిగిపోయిందని స్థానిక అధికారి ఒకరు తెలిపారు. ఈ విపత్తు వల్ల సుమారు 60 వేల మంది తమ నివాసాల నుంచి తరలిపోయారన్నారు. ఈ ఘటనపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్పందించారు. ఇది ఘోరమైన దాడి అని ట్వీట్ చేశారు. తక్షణమే ఉక్రెయిన్ ప్రజలకు 5 లక్షల నీటిశుద్ధి మాత్రలు, యంత్రాలు, కిట్లను ంపపిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్ సైన్యమే కఖోవ్కా డ్యాంపై దాడికి పాల్పడిందని రష్యా మిత్రదేశం బెలారస్ ఆరోపించింది. ఆనకట్ట తెగిపోయినందున నీట ముగిని నగరంపై రష్యా బలగాలు దాడులకు తెగబబడ్డాయని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. దీంతో సహాయ కార్యక్రమాలను కొన్ని గంటలపాటు నిలిపివేయాల్సి వచ్చిందని అధ్యక్షుడు జెలెన్‌స్కీ వచ్చి వెళ్లాక ఈ దాడులు జరిగాయని వివరించారు. దాడుల కారణంగా ఎనిమిది మంది గాయపడినట్లు తెలిపారు. పోలండ్ తీసుకొచ్చిన వివాదాస్పద చట్టానికి సంబంధించి ఐరోపా సమాఖ్య చట్టపరమైన చర్యలను ప్రారంభించింది. రష్యా ప్రభావాన్ని ఎదుర్కొనేందుకే ఈ చట్టం అంటూ పోలండ్‌లోని జాతీయవాద ప్రభుత్వం చెబుతుండగా విపక్షాలను పీడించేందుకు ఉద్దేశించిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై స్పందించిన ఈయు కొత్త చట్టం ప్రజాస్వామ్య ప్రక్రియలో అనవసర జోక్యాలకు ఆస్కారం ఇస్తుంది. ప్రజాస్వామ్య సూత్రాలను, సమర్థమైన న్యాయ రక్షణ హక్కులను ఉల్లంఘిస్తుంది అని విమర్శించింది. ఈ మేరకు పోలండ్‌కు ఆ తర్వాత ఇయు నిబంధనల ప్రకారం వ్యవహరించినట్లు తేలితే భారీ జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. క్రిమియా స్వాధీన ప్రక్రియపై తమపై ఉక్రెయిన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని అంతర్జాతీయ న్యాయస్థానానికి రష్యా సూచించింది. ఆ ఆరోపణలకు ఎలాంటి చట్టబద్ధత లేదని, కనీసం ఆరోపణలకు బలం చేకూర్చే ఆధారాలు వారి వద్ద లేవని నెదర్లాండ్స్‌లో రష్యా రాయబారి ఐసిజెకు వెల్లడించారు. మరోవైపు ఐసిజెలో విచారణ ప్రారంభం కాగానే రష్యా తన దుష్ప్రచారాన్ని ప్రారంభించిందని ఉక్రెయిన్ ప్రతినిధులు వాదించారు. ఈ కేసులో వాదనలు మరో వారంలో ముగియనుండగా తీర్పు వెలువడడానికి మరికొన్ని నెలలు పట్టనుంది.



## రాహుల్ గాంధీని టార్గెట్ చేసిన స్మృతి ఇరానీ

**న్యూఢిల్లీ, జూన్ 9:** ఇటీవల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ యుఎస్ పర్యటనలో భాగంగా నిర్వహించిన మొహబ్బత్ కీ దుకాన్ కార్యక్రమంలో ప్రస్తుత ముస్లింల పరిస్థితి 80వ దశకంలో దళితులను పోలి ఉందని చేసిన వ్యాఖ్యలతో మొదలు, అదేపనిగా బిజెపి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ పర్యటనను కొనసాగిస్తున్నారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ 'నీ ప్రేమంతా రాజకీయాలు చేయడం మీదే ఉంది తప్ప దేశం మీద కొంచెమైనా లేదు..ఇదేం ప్రేమ' అంటూ ఎద్దేవా చేశారు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ. ఆమె మాట్లాడుతూ, ప్రేమతత్త్వం గురించి మాట్లాడేటప్పుడు అందులో సిక్కుల హత్యల గురించి మాట్లాడారా? ప్రేమ గురించి మాట్లాడేటప్పుడు మీ హయాంలో జరిగిన రాజస్థాన్ మహిళల కిడ్నాపుల గురించి మాట్లాడారా? హిందువుల జీవన విధానం అస్తవ్యస్తం చేయడం కూడా మీ ప్రేమలో భాగమేనా? దాని గురించి మాట్లాడరేం? భారత దేశం ఎదుగుదలను సహించలేని వారితో చేతులు కలపడం, మన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బయటవారి మద్దతు కోరడం ఇవన్నీ మీ ప్రేమలో భాగమేనా?

నీ దేశంపై కాకుండా కేవలం నీ రాజకీయ ప్రయోజనాల కోసం ఒలకబోసే ప్రేమ..ఇదేమీ ప్రేమ? అంటూ ప్రశ్నించారు. పది రోజుల యుఎస్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను టార్గెట్ చేస్తూ అనేక ప్రశ్నలు లేవనెత్తారు.



## అక్రమ బొగ్గు గని కూలి ముగ్గురి మృతి
### శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులు

**రాంచీ, జూన్9:** ఝార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న బొగ్గుగనిలో ప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గు గనిలో అక్రమంగా తవ్వకాలు కొనసాగుతుండగా ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో కనీసం ముగ్గురు మృతిచెందగా అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని అధికారులు వెల్లడించారు. భారత్ కోకింగ్‌కోల్ లిమిటెడ్‌లోని భౌరా కాలరీ ప్రాంతంలో చోటుచేసుకోగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై సింద్రీ డిఎస్పీ అభిషేక్ కుమా మాట్లాడుతూ సహాయక చర్యలు పూర్తయిన తర్వాతే ఎంతమంది మృతిచెందారు? గాయపడిన వారెందరు అనే వివరాలను చెప్పగలమన్నారు. గనిలోకి అక్రమంగా మైనింగ్ చేపడుతున్నప్పుడు స్థానిక గ్రామస్తులు అనేక మంది పనుల్లో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రమాదం అనంతరం స్థానికుల సహాయంతో ముగ్గురిని శిథిలాల నుంచి బయటకు తీసుకొచ్చామని, ఆ తర్వాత వారిని ఆసుపత్రికి తరలించగా వారు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించినట్లు తెలిపారు. భౌరా పోలీసులు ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



# మహిళల సంక్షేమానికి జగన్మోహనరెడ్డి పెద్దపీట

**జగ్గయ్యపేట, జూన్ 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టినన్ని సంక్షేమ పథకాలు దేశంలో ఏరాష్ట్రంలో ఏ



మెప్మా డ్వాక్రా గూపుల సమావేశంలో ప్రసంగిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్.

ముఖ్యమంత్రి అమలుచేయలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 5వ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో శు క్రవారం జరిగిన డ్వాక్రా పొదుపు సంఘాల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తన వార్డు పరిధిలోని రెండు డ్వాక్రా గ్రూపులకు ఆసరా పథకం కింద రూ.19 లక్షల 70 వేలు జమ అయ్యాయనానరు. జగనన్న విద్యాదీవెన, విద్యా వసతి వంటి పథకాలు అర్హులైన అందరికి అందిస్తున్నామన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే అవసరమైన దాన్ని బట్టి ప్రాధాన్యతా క్రమంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రలకు తెలియపర్చి వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరింపజేసేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో సమైక్య సిఓ నిర్మల, ఆర్‌పిలు నాగమణి, శైలజా, డ్వాక్రా సంఘాల సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఎల్‌ఏ వెల్లంపల్లికి సన్మానం

ఎన్‌టిఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షులు, విజయవాడ పశ్చిమ ఎంఎల్‌ఏ వెల్లంపల్లి శ్రీనివాసరావు శుక్రవారం జగ్గయ్యపేటకు విచ్చేసిన సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు శ్రీనివాసరావుకు ఆత్మీయ సన్మానంచేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు చౌడవరపు జగదీష్, సాయి, వెన్నా ప్రశాంత్, నూకల రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కాకాణికి డాక్టరేట్



మంత్రిని అభినందిస్తున్న కలెక్టర్

**వెంకటాచలం(నెల్లూరు) జూన్ 9 ప్రభాతవార్త** శాసన సభలో తమ వాగ్దాటిని వినిపించడంలో ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో ఎప్పుడు తనకు ఎవ్వరు సాటిరావు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటి చెర్మన్‌గా మంత్రిగా,శాసన సభ్యుడుగా జిల్లా పరిషత్ చెర్మన్‌గా జిల్లా పార్టీ అధ్యక్షుడుగా పనిచేసి ప్రజలు మనస్సులో ప్రథమ స్దానంలో నిలిచారు. రాజకీయాలోనేగాక విద్యలో కూడ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మొదటి స్దానంలో నిలిచి డాక్టర్ కాకాణి అయ్యారు. మూడు సంవత్సరాలు క్రితం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోపిహెచ్,డికి దరఖాస్తు చేసుకున్నారు. కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పిహెచ్,డి రిసెర్చ్‌లో భాగంగా పంచాయతీరాజ్ వ్యవస్దలో మార్పులు, చోటు చేసుకున్న పరిణామాలపై అధ్యయనం తుదిమెట్టుకు చేరింది. దీంతో శుక్రవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పిహెచ్డీ నివేదిక (వైవా)ను యూనివర్శిటి అధ్యాపకులు కమిటి సభ్యులు సమక్షంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రజేంటేషన్ ద్వారా సమర్పించారు.ఇప్పటికే రిటన్ టెస్ట్ ధీసిస్ మూడు రాష్ట్రాల ప్రొఫెసర్లకు పంపగా ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. విజయవంతంగా పంచాయతీరాజ్ వ్యవస్దలో వచ్చిన మార్పులను చోటుచేసుకున్న పరిణామాలపై క్షుణ్ణంగా అద్యయనం చేసి నివేదికను విఎస్‌యూ అదికారులకు అందజయడంతో కమిటి సభ్యులు డాక్టరేట్‌కు సిపార్సు చేశారు. దీంతో యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య సుందరవల్లి,వైవా కమిటి చెర్మన్ నాగేశ్వరరావు సమక్షంలో డాక్టరేట్‌ను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అందజేశారు. పిహెచ్,డి కోర్సు పూర్తి చేసినందుకు తనుకు సహకరించి అందరికి యానివర్శిటి అధ్యాపకులు శిబ్బందికి గైడ్‌గా వ్యవహరించి,సుజానాయర్,మదుమతి,చెంచురెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఉన్నత స్థాయికి చేరేందుకు నిర్దిష్టమైన లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

## - విద్యార్థులకు అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి కుమారి రజిని పిలుపు



**తిరుపతి (క్రీడా),జూన్ 9 ప్రభాతవార్త :** విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్ధానాలకు చేరేందుకు విద్యార్థి దశలోనే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, విజయం సాధించేదాకా విరామం ఇవ్వరాదని అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి కుమారి రజని విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. అనంతరం కుమారి రజని ఎస్‌వి ఆర్ట్స్ కాలేజ్ శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఇంటరాక్షన్ విత్ రజని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమారి రజని మాట్లాడుతూ తాను తిరుపతి లోనే చదివి నిరంతర శ్రమతో అనేక పరాజయాల నడుమ అంతర్జాతీయ క్రీడాకారిణిగా విజయం సాధించానని చెప్పారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దయతో తాను ఈ రోజు ఈ స్ధాయికి చేరుకోగలగానన్నారు. జీవితంలో సమస్యలు ఎన్ని వచ్చినా వెనుకంజవేయకుండా లక్ష్యసాధన దిశగా దూసుకుపోవాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు మానసికంగా అత్యంత ధైర్యంగా ఉండి సమస్యలను ఎదిరించాలని చెప్పారు. తన జీవితంలో ఉన్నత స్ధాయికి ఎదిగిన విధానాన్ని హాకీలోని మెలకువలను, క్రీడలు వల్ల లభించే కీర్తి ప్రతిష్టలను, ఉద్యోగ ఉన్నత అవకాశాలను గురించి వివరించారు. డిఈఓ డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిరంతరం గుర్తు పెట్టుకోవాలని, జీవితంలో ఎన్ని ఇబ్బందులు వచ్చిన నిరాశ చెందకూడదని చెప్పారు. అకుంఠిత దీక్ష, శ్రమతో ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కోవచ్చున్నారు. విద్యార్థులకు టిటిడి అందించే సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత స్ధాయికి ఎదగాలన్నారు. ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ ప్రసంగిస్తూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలన్నారు. అప్పుడే శారీరకంగా, మానసింకంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు శ్రీ ధ్యాన్ చంద్ తాను ఉద్యోగం చేస్తూనే భారతదేశ హాకీ జట్టుకు పాతినిధ్య వహించి దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చాడన్నారు. ఆ విధంగా విద్యార్థులు కూడా చదువుతో పాటు క్రీడల్లోనూ ఉన్నత స్ధాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి, ఎస్వీ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మస్తాక్ అహ్మద్, అధ్యాపకులు డా. భాస్కర్, డా. భీమన్న, కిరణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, విజయశ్రీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాంసం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిన తెలంగాణ

## కుల వృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం

## గొర్రెల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** మాంసాన్ని దిగుమతి చేసుకునే స్థాయిలో ఉన్న తెలంగాణ నేడు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని, నల్లగొండ పొట్టేలు మాంసానికి మంచి డిమాండ్ ఉందని, తెలంగాణలో కులవృత్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని టేకుమట్ల గ్రామంలో శుక్రవారం రెండవ విడత గొర్రెల పంపిణీ చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాంసం ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందన్నారు. మాంసానికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని గొర్రెలను పెంచగలిగితే గొర్రెల కాపరులు ఆర్థికంగా బలపడతారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం కూడా అదే అన్నారు. గొర్రెల పంపిణీపై కొందరు చేస్తున్న విమర్శలు సరైంది కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని నేతలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా నేడు విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. రానున్న రోజుల్లో గొర్రెల పెంపకం రాష్ట్రానికి పెద్ద పెట్టుబడిగా మారనుందన్నారు. గొర్రెల పెంపకానికి అనుబంధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసే వెసులుబాటు ఉందన్నారు. ప్రతి లబ్దిదారుడికి గొర్రెలు పంపిణీ చేస్తామన్నారు. కలెక్టర్ ఎస్. వె ంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసి భిక్షం, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రజారంజక పాలన అందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణలో రైతుబంధు, దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గృహాలు, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతాంగానికి ఉచితంగా విద్యుత్ సరఫరా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. గత పాలకుల పాలనలో విద్యుత్ రంగం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. 2014 తరువాత జిల్లాలో రూ. 34 వేల కోట్లతో ఎనో న్న సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ నుండి రూ. 5 లక్షల నిధులతో సూపర్ మార్కెట్ ఏర్పాటుకు, చికెన్, మటన్ సెంటర్లతో పాటు టిఫిన్ సెంటర్లు పెట్టుకునేందుకు గాను ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన 215 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.

# పక్కా మోసగాడు జగన్ - కడప ఉక్కు ఫ్యాక్టరి ఏమైంది?

## కడప అభివృద్ధిపై జగన్ సిద్ధమా? సాగనిస్తే పాదయాత్ర.. అడ్డుకొంటే దండయాత్రే

## 100 సంక్షేమ పథకాలు రద్దు చేసిన చరిత్ర వైఎస్సార్సీపీది

## దమ్ముంటే జగన్ స్టిక్కర్ కరెంటు బిల్లుపై అతికించాలి సిద్ధవటం బహిరంగ సభలో నారా లోకేష్ ధ్వజం




శుక్రవారం రాత్రి బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్ రాజంపేట నియోజకవర్గ నేత పక్కనే చమర్తి జగన్‌రాజు, నరహరి

**రాజంపేట అర్బన్, జూన్ 9 ప్రభాత వార్త** ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పక్కా మోసగాడని... 10 రూపా యలు బటన్ నొక్కి జనం ఖాతాలో వేసి 100 రూపాయలు దోచుకుంటున్న దగాకోర్ అని... దమ్ముంటే ప్రజల ఇళ్లపై కాదు... నెల నెలా కరెంటు బిల్లుపై స్టిక్కర్ వేసే దమ్ము ఉందా అని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్దవటం మండలంలో లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి సిద్దవటంలో జరిగిన రోడ్‌షోలో లోకేష్ మాట్లాడుతూ జగన్‌పై విరుచుకుపడ్డారు. ఉమ్మడి కడప జిల్లాలో ముఖ్యమంత్రి అయ్యాక జగన్ ఏమి అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. జగన్ కడప బిడ్డ కాదని కడపజిల్లాకు పట్టిన శని ధ్వజమెత్తారు. కడప ఉక్కు ఫ్యాక్టరి ఏమైందని ప్రశ్నించారు. దేశంలో 100 సంక్షేమ పథకాలు రద్దుచేసిన ఘనత ఆంధ్రా సిఎం జగన్ దక్కుతుందని ఎద్దేవా చేశారు. సొంత బాబాయి హత్యను కూడా రాజకీయ లబ్ది కోసం వాడిన ఘన చరిత్ర ఆయనదేనన్నారు. ఉద్యోగులను మోసగించిన పచ్చి మోసగాడు అన్నారు. అధికారంలోకి వస్తే పాత పింఛను పథకాన్ని పునరుద్ధరిస్తామని చెప్పి జిపిఎస్ ప్రకటించి దగా చేశారని మండి పడ్డారు. పాదయాత్రను అడ్డుకునేందుకు అడుగడుగునా పన్నాగాలు పన్నుతున్నారన్నారు. అందులో భాగమే ప్రొద్దుటూరులో కోడిగుడ్డు దాడి అని పేర్కొన్నారు. ప్రతిరోజు వందల మందితో సెల్ఫీలు తీసుకునే తాను సెల్ఫీ ఇవ్వలేదని కోడిగుడ్డు విసిరారని పోలీసు అధికారితో జగన్ చర్చించడం సిగ్గుచేటు అన్నారు. కోడిగుడ్డు వేయించి ఎక్కడికి పారిపోతావో జగన్ అంటూ లండన్‌కు పారిపోయినా కోడిగుడ్డుతో సన్మానం ఖాయమని ఎద్దేవా చేశారు. నా దారి రహదారి అని అడ్డువస్తే అడ్రస్ లేకుండా చేస్తానని వ్యాఖ్యానించారు. సాగనిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే దండయాత్రేనని హెచ్చరించారు. బెంగుళూరులో ప్యాలెస్, హైదరాబాదులో ప్యాలెస్, తాడేపల్లెలో ప్యాలెస్, ఇడుపులపాయలో ప్యాలెస్, వైజాగ్‌లో తాజాగా మరో ప్యాలెస్ కడుతున్న జగన్ తాను పేదవాడినని చెప్పుకోవడం ఎంత నాటకమో... ఎంత మోసగాడో పేర్కొన్నారు. జగన్ కటింగ్ అండ్ పిటింగ్ మాస్టర్ అని వ్యాఖ్యానించారు. జగన్ దగ్గర 2 బటన్‌లు ఉంటాయని బ్లూ బటన్ నొక్కితే జనం ఖాతాలో 10 రూపాయలు పడుతుందని, రెడ్ బటన్ నొక్కగానే అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుందని అన్నారు. ఎలా అంటే విద్యుత్తు ఛార్జ్ లు ఎన్నిసార్లు బాదాయన్నారు. ఆర్‌టిసి ఛార్జీలు 3 సార్లు, ఇంటిపను ్న, చెత్తపన్నులతో ప్రజలను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్‌కు దమ్ము ఉంటే కరెంట్ బిల్లుకు బస్సు టిక్కెట్ మీద పెట్రోల్ డీజిల్ మీద, కరెట్ బిల్లు మీద స్టిక్కర్ వేసుకునే దమ్ము ఉందా అని హెచ్చరించారు. రాజంపేట నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇద్దరు నందలూరు, రాజంపేట మండలాల్లో వందల ఎకరాల భూములు కబ్జా చేశారని ధ్వజమెత్తారు. కలెక్టర్ భూముల కబ్జాపై ఆర్‌డిఒపై చర్యలు తీసుకున్నారు తప్ప భూములు కొట్టేసిన వారిపై చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి జగన్‌ను ఆదర్శంగా తీసుకుని ఆకేపాడులో ప్రభుత్వభూమిని ఆక్రమించి ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి చిన్నాన్న వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించాడని పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం వీరిద్దరు రాజంపేట జిల్లా కాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. ఇసుకను దోచేస్తున్నారని ధ్వజమెత్తారు. 100 కోట్లు రాజంపేట మున్సిపాలిటికి నిధులు ఇస్తామని చెప్పిన సిఎం హామీ ఏమైందని ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 18 నెలలు కావస్తున్నా ఒక్క ఇళ్లు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అనా ్నరు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే రాజంపేట నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లోకేష్ వెంట పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి, రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌రాజు, రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి గంటా నరహరి, అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు తదితరులతో పాటు పాదయాత్రకు బహిరంగ సభకు పెద్దఎత్తున ప్రజలు వేలాదిగా తరలివచ్చారు.

# అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రగతిపథంలో పయనిస్తోంది

## -ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, జూన్ 9, ప్రభాతవార్త :** ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సారధ్యంతో అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా ఆంధ్రప్రదేశ్ ప్రగతిపథంలో పయనిస్తోందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో కనసాగుతున్న ఊరచెర్వు సుందరీకరణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎక్కడా రాజీపడే ప్రసక్తేలేదని, ప్రజలకు మేలు చేయటమే లక్ష్యంగా పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. సిఎం జగనన్న పరిపాలనపట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందని, దీంతో ప్రతిపక్షపార్టీలు ఓర్వలేక అర్థంలేని ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రూ.5 కోట్లతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మాదిరిగా, ఖమ్మంలోని లకారం పార్కు మాదిరిగా వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, బోటు షికారు, విద్యుదీకరణ తదితర హంగులతో సుందర నందన వనంలా తీర్చిదిద్దుతున్నామన్నారు. రానున్న రోజుల్లో జగ్గయ్యపేటను జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా సుందరీకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు సాధుపాటి రాజు, తన్నీరు నాగేంద్ర, దువ్వల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 14 నుంచి పోలీసు కొలువుల భర్తీ ప్రక్రియ

## ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు కొలువుల భర్తీ తుది అంకానికి చేరుకుంది. గత మార్చి, ఏప్రిల్ నెలలో జరిగిన తుది రాత పరీక్షలో అర్హత సాధించిన లక్షా 9906 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను ఈ నెల 14వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 18 కేంద్రాలను ఎ ంపిక చేశారు. ఆయా ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు ఆయా ప్రాంతాలలోని కేంద్రాలలో హాజరయ్యే విధంగా పోలీసు నియామక మండలి ఏర్పాట్లు చేసింది. ఇందు కోసం ఆదిలాబాద్‌లో ఎస్‌పి కార్యాలయంలో గల ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో మొదటి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 4918 మందికి సర్టిఫికేట్లను పరిశీలించనున్నా రు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ సిటిసి గ్రౌండ్స్‌లో రెండవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 8509 మంది సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. హైదరాబాద్‌లోని గో షామహల్‌లో గల శివకుమార్‌లాల్ స్టేడియంలో మూడవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7459 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. కరీంనగర్‌లో పోలీసు జిల్లా కేంద్రంలో నాలుగవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5814 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు.

ఖమ్మం జిల్లాలో సాయుధ బలగం కేంద్రంలో ఐదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5814 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. కొత్తగూడెం జిల్లా పోలీసు కేంద్రంలో ఆరవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ నాలుగు వేల మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీసు కేంద్రంలో ఏడవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7034 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా సాయుధ బలగం కేంద్రంలో ఎనిమిదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 4896 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. నాగర్‌కర్నూలు జిల్లా పోలీసు కేంద్రంలో తొమ్మిదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 3865 మంది అ భ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. గద్వాల్ జిల్లా పోలీసు కేంద్రంలో పదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 4967 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలిం చనున్నారు. నల్లగొండ జిల్లా పోలీసు కేంద్రంలో 11వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7480 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు.

నిజామాబాద్ జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో 12వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5313 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. రాచకొండ కమిషనరేట్ వరకు వస్తే అంబర్‌పేట్‌లోని సాయుధ బలగం కేంద్రంలో 13వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7737 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో 14వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 6341 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు.

సంగారెడ్డి జిల్లా సాయుధ బలగం కేంద్రం లో 15వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7065 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. సిద్దిపేట్ పోలీసు కమిషనరేట్‌లో 16వ కేంద్రాన్ని ఏర్పాటు చే యగా ఇక్కడ 4409 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. సూర్యాపేట్ జిల్లా పోలీసు కేంద్రంలో 17వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5968 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. వరంగల్ జిల్లా పోలీసు కమిషనరేట్‌లో 18 కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7706 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీ లించనున్నారు. కాగా సర్టిఫికేట్ల పరిశీలన నిమిత్తం హాజరయ్యే అభ్యర్థులు ఇందుకు సంబంధించిన లెటర్‌ను పోలీసు వెబ్‌సైట్ నుంచి ఈ నెల 11వ తేదీ ఉదయం ఎని మిది గంటల నుంఇచ 13వ తేదీ రాత్రి ఎనిమిది గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పోలీసు నియామక మండలి తెలిపింది.

సర్టిఫికేట్ల పరిశీలన నిమిత్తం వచ్చే అ భ్యర్థులు ఉదయం తొమ్మిది గంటలకు తమకు కేటాయించిన కేంద్రాల వద్దకు హాజరు కావాల్సి వుంటుంది. ఇదే సమయంలో తమ విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు కుల ధృవీకరణ పత్రాలు, ఇతర సర్టిపికేట్లను ఒరిజినల్ తేవాల్సి వుంటుంది.

# ప్రపంచ కాలుష్య దేశాల్లో భారత్‌కు రెండోర్యాంక్

## మొదటి స్వచ్ఛ దేశంగా డెన్మార్క్

**న్యూఢిల్లీ, జూన్ 7:** పర్యావరణ పరిరక్షణ పనితీరు సూచీలోభారత్ అధ్వాన్నంగా ఉంది. యేల్ అండ్ కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన సర్వేలో ప్రపంచవ్యాస్తంగా సుస్థిర పర్యావరణం ఉన్న దేశాలపరంగా భారత్ చివరిలో ఉంది. మొత్తం 180 దేశాల్లో వాతావరణ మార్పులు, పర్యావరణపరంగా ప్రజారోగ్యం, జీవవైవిధ్యం వంటిఅంశాలపై చేసిన పరిశోధనల్లో 40 పనితీరు అంశాలను పరిగణనలోనికి తీసుకున్నారు. ఆప్రకారం పర్యావరణ పరిరక్షణ పరంగా 180 దేశాలకు ర్యాంకులు ఇచ్చారు. మొత్తంగాచూస్తే భారత్ 18.9 స్కోరుతో ఉంది. డెన్మార్క్ ప్రపంచంలోనే అత్యుత్తమ సుస్థిర పర్యావరణదేశంగా నిలిచింది. అమెరికా మొత్తం 22 సంపన్నదేశాల్లో 20వ ర్యాంకుతో ఉంది.మొత్తంప్రపంచ వ్యాప్తంగాచూస్తే 43వ ర్యాంకుతో ఉంది. ఈ సర్వేలో భారత్, నైజీరియా దేశాలు పర్యావరణ పనితీరుసూచీపరంగా అధ్వాన్న ర్యాంకులతో ఉన్నాయి.

చివరినుంచి రెండుర్యాంకులతో ఉన్నాయి. కేవలం కొన్ని దేశాలు డెన్మార్క్, యునైటెడ్ కింగ్‌డమ్‌వంటి దేశాలు కర్బన ఉద్గారాల లక్ష్యాలను ఛేదించే స్థాయిలో ఉన్నాయి. 2050 నాటికి ఈ దేశాలు పూర్తిస్థాయిలో కాలుష్య ఉద్గారాలను తప్పించుకోగలవని తెలుస్తోంది. హరితవాయు ఉద్గారాలపరంగాచూస్తే చైనా, భారత్; రష్యా దేశాలు లోపభూయిష్టంగా ఉన్నట్లు తేలింది. పర్యావరణ పనితీరుసూచీ (ఇపిఐ)పరంగా చైనా, భారత్; అమెరికా, రష్యా దేశాలో ప్రపంచంలోని కలుషితవాయు ఉద్గారాల్లో 50శాతం వాటాతో ఉన్నాయి.

# సీనియర్ జర్నలిస్ట్ పుల్లలరేవు రామచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి

**అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త బ్యూరో** సీనియర్ జర్నలిస్టు వాచ్ ఆన్ మీడియా మేనేజింగ్ డైరెక్టర్ పుల్లలరేవు రామచంద్రారెడ్డి (63) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ, ఈ నెల 8వ తేది ్ ్ ా ్ హైదరాబాదులోని నివాసంలో మరణించారు. ఆయన అంత్యక్రియలను శుక్రవారం సాయంత్రం అనంతపురం జిల్లా కంబదూరు మండలం కదిరిదేవరపల్లి స్వగ్రామంలో నిర్వహించారు.



రామచంద్రారెడ్డికి భార్య విజయలక్ష్మి, కుమార్తెలు తనాలిక, మణిక, కుమారుడు దీరజ్‌రెడ్డి ఉన్నారు. ఆయన కొంత కాలం ఆర్డిటి సంస్థ హార్టికల్చర్ విభాగంలో పని చేశారు. అనంతరం కంబదూరు మండల రిపోర్టర్‌గా కొంత కాలం పని చేసిన అనంతరం, హైదరాబాద్‌లో పలు పత్రికల్లో పని చేశారు. అనంతరం సొంతంగా మీడియా సంస్థను ఏర్పాటు చేసారు. దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో కొంత కాలం మీడియా సలహాదారుగా పని చేసి, 2008 నుంచి 2014 వరకు బ్రాహ్మణి స్టీల్ ఇండస్ట్రీస్‌లో మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్‌రెడ్డి దగ్గర పనిచేశారు.

# పంచాయతీరాజ్ ఉపాధ్యాయ ప్రధాన సంపాదకుడుగా ఇన్నారెడ్డి

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాత వార్త:** ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంఘంకు సంబంధించిన అధికార మాసపత్రిక పంచా యతీరాజ్ ఉపాధ్యాయ ప్రధాన సంపాదకుడుగా తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి నియమితులయ్యారు. హైదరా బాద్‌లోని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో జరిగిన తీర్మానం మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావులు శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. 30వేల పత్రికలతో అత్యధిక సర్క్యులేషన్ కలిగిన మాసపత్రికగా పంచాయతీరాజ్ ఉపాధ్యాయ పత్రికకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మాస పత్రిక ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి విషయాన్ని ఉపాధ్యాయులకు తెలిసేలా చేయనున్నట్టు చెప్పారు. పత్రిక ప్రధాన సంపాదకులుగా ఎన్నికైన ఇన్నారెడ్డి ప్రస్తుతం మంచిర్యాల జిల్లా పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్నారని సంఘం నాయకులు తెలిపారు. నియామకానికి సహక రించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి ఇతరులకు ఇన్నారెడ్డి కృతజ్ఞ తలు తెలిపారు.

# కాంగ్రెస్ నేతలపై కల్వకుంట్ల కవిత ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ వాస్తవాలను ఎప్పటికీ గమనించలేదని విమర్శించారు. ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ ఆమె ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నేతలు 'టూరిస్టులు' అని చురకలంటించారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలోని ప్రభుత్వ పరిపాలన మోడల్‌ని... ఏ పార్టీకి విమర్శించే నైతికత లేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను,కల్పిస్తున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ప్రతి పౌరుడు 'టూరిస్టులు' ప్రశంసించిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తించుకుంటే మంచిదని కవిత హితవు పలికారు.



మంత్రి గంగుల కమలాకర్‌ను చెరువును సురక్షితంగా తీసుకువస్తున్న దృశ్యం

## ఊర చెరువు పండగలో అపశ్రుతి

### అదుపుతప్పిన మంత్రి గంగుల నాటుపడవ

### బావుపేట చెరువు నీళ్లలో పడిన మంత్రి

### అప్రమత్తమై రక్షించిన పోలీసులు

**కరీంనగర్, ప్రభాతవార్త :** ఊర చెరువు పండుగలో అపశ్రుతి చోటుచేసుకుంది. రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోని ఊరి చెరువు వద్ద వేడుకలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. పదేళ్ల పండుగ సందర్భంగా 20 రోజుల పాటు ఘనంగా వేడుకలు చేపట్టి గ్రామాల్లో నూతనోత్సాహం నింపాలని సీఎం నిర్ణయించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా 20 రోజులు పాటు ఏమెం చేయాలో షెడ్యూల్ తయారు చేసి పార్టీ శ్రేణులకు అప్పగించారు. ఇందులో భాగంగా గురువారం ఊర చెరువు పండుగలు నిర్వహించాల్సి ఉండగా కరీంనగర్ నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి గుంగుల కమలాకర్ బావుపేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ ఊర చెరువు పండుగకు హాజరై ఆ తరువాత స్థానిక కార్యకర్తల మాట మేరకు నాటు పడవలో బోటింగ్ చేసే ప్రయత్నం చేశారు. దీంతో నాటు పడవ నీటిలో ఓ వైపుకు వంగిపోవడంతో మంత్రి గంగుల కూడా నీటిలో పడిపోతున్న క్రమంలో అక్కడే ఉన్న పోలీసులు మంత్రి సురక్షితంగా కాపాడారు. కాగా ఈ చెరువులో నీరు అంతగా లేకున్నప్పటికి బురద నీటిలో కూరుకుపోగా నష్టం చవి చూడాల్సి వచ్చేదని, స్థానికులు అంటున్నారు. ఏది ఏమైనా మంత్రి గంగుల కమలాకర్ సేఫ్ కావడం మాత్రం పార్టీ వర్గీయుల్లో ఆనందాన్ని నింపింది.

## పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగించాలి

### ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎండల తీవ్రత ఇంకా తగ్గలేదని కాబట్టి ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులను మరో వారం పాటు పొడిగించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత ఎక్కువ ఉండటం వల్ల పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగించాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రతకు పిల్లలు వడదెబ్బ బారినపడే ప్రమాదం ఉందన్నారు. తీవ్ర వడగాల్పులకు బయటకు వెళ్లే పరిస్థితి లేదని.. వెంటనే ప్రభుత్వం వేసవి సెలవుల పొడిగింపునకు సమాలోచనలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే.



మీడియాతో మాట్లాడుతున్న ప్రొ॥ కోదండరాం

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### రుణ మాఫీ చేయాలి: టిజెఎస్ చీఫ్ ప్రొ॥ కోదండరాం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అకాల వర్షాలు, వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని..ప్రభుత్వం ఇప్పటీ వరకు రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందివ్వలేదని తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ప్రొ॥ కోదండరాం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలలో బిజీగా ఉందని మీ పండగలు పక్కనపెట్టి నష్టపోయిన రైతులను అదుకోవాలన్నారు. రాష్టంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇంకా ధాన్యం అలాగే ఉందని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాల సంతోషంలో పడి రైతులను విస్మరించొద్దన్నారు. ఇప్పటికే నైరుతి వపనాలు వస్తున్నాయని వాతావరణ శాఖ చెబుతుందని అవి తెలంగాణకు తాకి వర్షాలు పడితే రైతులు మరింత నష్టపోతారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో మిగిలిపోయిన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి వెంటనే రైతులకు న్యాయం చేయాలన్నారు. లారీల కొరత ఇరత ఇబ్బందుల వలన ధాన్యం కొనుగోళ్ల వేగంగా జరగడం లేదన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలన్నారు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేసిన రైతులకు ఈ యేడు అకాల వర్షాలు మూలంగా అప్పులే మిగిలాయన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేసి ప్రభుత్వం అదుకోవాలన్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల మాదిరగా సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు అందించే విధంగా చూడాలన్నారు. సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా కో-కన్వీనర్ అనిల్‌రెడ్డి, నీరుడు స్వామి, రమేష్, కీసర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భవించింది బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికే

### ఎస్సీ సెల్ కార్యవర్గంచేత ప్రమాణ స్వీకారం

### చేయించిన సామ భూపాల్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** తెలుగుదేశం పార్టీ పుట్టింది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమేనని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామభూపాల్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు పాలనలో ఈ వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, ఇప్పుడు వీరంతా తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీఆర్ భవన్‌లో టిటిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోలంపల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సామ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం చేపట్టాలన్నది తెలుగుదేశం మూల సిద్దాంతమన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. అదే పంథాలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పాలన కొనసాగించారని గుర్తు చేశారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతున్నారని అన్నారు. భూములు పంచుతామని చెప్పి ప్రకృతి వనాలు-స్మశాన వాటికల పేరుతో దళితులకు గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను కెసిఆర్ ప్రభుత్వం గుంజుకున్నదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్య ఆరోపించారు. టిటిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రాజకీయ,ఆర్థిక స్వాతంత్ర్యం లభించిందన్నారు. టిటిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీలో పది మంది ఉపాధ్యక్షులు, ఆరుగురు ప్రధాన కార్యదర్శులు,ఇద్దరు అధికార ప్రతినిధులు, 10మంది కార్యనిర్వాహక కార్యదర్శులు, 10 మంది కార్యదర్శులను నియామకం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై పెరిగిన విశ్వాసం

### దానిని నిలబెట్టుకునేలా చర్యలు తీసుకోవాలి

### వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు మంత్రి హరీశ్‌రావు ఆదేశం

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చెప్పారు. ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ వైద్య, విధాన పరిషత్ పరిధిలోని ఆసుపత్రుల పనితీరుపై నెలవారీ సమీక్షను మంత్రి హరీశ్‌రావు నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, తెలంగాణ వైద్య, విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు పాల్గొన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు పూర్తి ఉచితంగా అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ బడ్జెట్‌లో రూ. 12,364 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. ఉన్న ఆసుపత్రుల మరమ్మతులు, పెద్ద సంఖ్యలో కొత్త హాస్పిటల్స్ నిర్మాణం, అవ సరమైన వైద్య సిబ్బంది నియామకం, అధునాతనమైన వైద్య పరికరాల కొనుగోలు మందుల కొరత లేకుండా చూడటం వంటి చర్యలకు వైద్య, ఆరోగ్య శాఖ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

9 ఏళ్లల్లో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. వైద్య సేవలు అందించడంతోపాటు పేషంట్లతో ఆప్యాయంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంగా శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ సిబ్బంది, పేషంట్ అటెండర్లతో గౌరవంగా ఉండాలని వారి మెప్పు పొందేలా సేవలందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కిడ్నీ బాధితులకు అండగా నిలిచేందుకు సీఎం కేసీఆర్ ప్రారంభించిన డయాలసిస్ సెంటర్లు వరంగా మారాయన్నారు. బాధితులకు బాసటగా నిలుస్తున్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటు కంటే ముందు 3 డయాలసిస్ కేంద్రాలు ఉండగా.. ఇప్పటి 102 కేంద్రాలకు పెంచుకున్నామన్నారు. అన్ని డయాలసిస్ సెంటర్లలో సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పేషంట్లకు మరింత నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు కొత్త డైట్ పాలసీ తెచ్చి అమలు చేస్తున్నామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మందులకు బయటికి రాయకూడదన్నారు.

డిశ్చార్జ్ అయిన రోగులకు ముందులు ఇచ్చి పంపించాలని మంత్రి హరీష్ అధికారులను ఆదేశం చారు. చరిత్రలో నిలిచిపోయేలా సీఎం కేసీఆర్ పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర అవతర దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 9 ఏండ్ల కాలంలో రాష్ట్రం సాధించిన అద్భుతమైన ప్రగతిని శాఖల వారీగా ప్రజల ముందు ఆవిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే ఈ నెల 14న తెలంగాణ వైద్య, ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించుకోబోతున్నామని అందరూ భాగస్వాములై ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## సబ్బండ వర్ణాల సంక్షేమానికే సర్కారు పథకాలు

### వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త:** సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ రకాల పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తు వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఐడివోసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్షేమ దినోత్సవం వేడుకలకు జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని మంత్రి అన్నారు. వృద్ధాప్య పెన్షన్‌లు 16,867 మందికి గాను రూ.340.04 లక్షలు, వితంతు పెన్షన్లు 15,718 మందికి గాను రూ.316.87 లక్షలు , వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు వంటి వివిధ రకాల పెన్షన్‌లకు సంబంధించి జిల్లాలో మొత్తం 41,422 మందికి గాను రూ.902.21 లక్షలు ప్రతి నెల ఖర్చు చేస్తున్నదని కొత్తగా 24,570 మందికి గాను రూ.581.56 కోట్ల పెన్షన్‌లు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్త్రీ నిధి పథకం ద్వారా 110 స్వయం సహాయక సంఘాలకు రూ.1 కోటి 85 లక్షల చెక్కులను పంపిణీ చేసినట్లు, పీఎంఎఫ్ఎంఈ ద్వారా 19 మందికి రూ.76 లక్షల 15వేల చెక్కులు అందించినట్లు మంత్రి తెలిపారు. ఎస్‌సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలో 9.0 పాయింట్స్ పైన ఉత్తీర్ణత సాధించిన 7 మంది విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేసినట్లు తెలిపారు. అంతకుముందు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. 6 యూనిట్లకు సంబంధించిన 120 గొర్రెలను, 6 పొట్టేళ్లను పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. దళితబంధు పథకం ద్వారా రవాణా, డైరీ యూనిట్లు పౌల్ట్రీ, ట్రాక్టర్లు , వాహనాలు, కార్ ట్రాలీ, రిటైల్ షాపులు, సర్వీస్ సెక్టార్ విభాగాలలో మొత్తం 199 యూనిట్లకు ఒక్కొక్కటి రూ.10 లక్షల చొప్పున 19 కోట్ల 90 లక్షలు గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా 6 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రూ.6 లక్షలు రుణాలను అందించినట్లు తెలిపారు. ఏ కారణం చేత అయిన రైతు మరణించినట్లయితే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలని, ఒక్కో విద్యార్థి మీద ఏటా ప్రభుత్వం రూ.1.20లక్షలు ఖర్చు పెడుతూ లక్షల మంది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నదని ఆయన అన్నారు. 600 పడకల ఆసుపత్రి నిర్మించుకున్నట్లు ప్రతి రెండు మూడు గ్రామాలకు ఒక పల్లె దవాఖాన ఏర్పాటు చేయడం, డయాలసిస్ కోసం వనపర్తిలోనే ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి , కేసీఆర్ కిట్, రైతుబంధు, రైతు భీమా, దళితబంధు, ఆసరా వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , గొర్రెల కాపరి సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, లబ్ధిదారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్త్రీ నిధి ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## హెల్త్ స్కీమ్ కోసం ఉద్యోగుల నుంచి ఒకేసారి రూ. 500 వసూలుపై సమీక్షించాలి

### మంత్రి హరీశ్‌రావు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కోసం ఉద్యోగుల నుంచి ఒకే స్లాబ్‌లో రూ. 500 ప్రీమియం వసూలు చేయడంపై పునఃసమీక్ష చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు లేఖ రాశారు. ఉద్యోగులు 3 కేటగిరీల్లో ఉంటారని.. 4వ తరగతి ఉద్యోగులు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, గెజిటెడ్ ఉద్యోగులుగా ఉంటారని గుర్తు చేశారు. వారిలో ఉద్యోగుల కేటగిరీల మేరకు బేసిక్ వేతనాలు ఉటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అందరి నుంచి ఒకేస్లాబ్ రేటులో రూ. 500 ప్రీమియం వసూలు చేయడం సమంజసం కాదని మంత్రికి రాసిన లేఖలో నర్సిరెడ్డి పేర్కొ న్నారు. ఈ ప్రీమియం కాస్త 4వ తరగతి ఉద్యోగులకు వారి బేసిక్ వేత నంలో 1.5 శాతం నుంచి 2 శాతం వరకు ఉంటుందన్నారు. అలాగే నాజ్ గెజిటెడ్ ఉద్యోగులకు వారి బేసిక్ వేతనంలో 0.75 నుంచి 1.25 వరకు ఉంటుందన్నారు. ఇక గెజిటెడ్ ఉద్యోగులకు 0.3 నుంచి 0.5 వరకు అవుతుందని తెలిపారు. కాబట్టి ఉద్యోగుల నుంచి ఈహెచ్ఎస్ కొరకు వసూలు చేసే ప్రీమియం మూడు స్లాబ్‌లలో ఉండటం మంచిందని.. చాలా మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియున పెన్షనర్లు తమకు తెలిపారన్నారు. ఉద్యోగుల నుంచి వసూలు చేసే ప్రీమియంను 3 స్లాబులుగా నిర్ణయించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో అన్నాచెల్లెలు మృతి

### మృత్యువులోనూ వీడని బంధం

**వరంగల్ క్రైం, జూన్ 9, ప్రభాతవార్త:** హైద్రాబాద్ ప్రధాన రహదారి ధర్మాసాగర్ మండలం రాంపూర్ గ్రామం ఔటర్ రింగ్ రోడ్‌పై ఢీల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అన్నాచెల్లెలు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతులు హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన అన్నాచెల్లెలు పోరెడ్డి సుజిత్ రెడ్డి, పూజలు హైద్రాబాద్ నుండి బయలుదేరి వారి స్వగ్రామానికి తిరిగి వస్తున్న సంధర్భంలో ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ముందు వెళ్తున్న లారీని వెనక నుండి ఢీకొనడంతో ఇద్దరి తలలకి శరీర బాగాలకు తీవ్రగాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఇరువురి మృత దేహాలను వరంగల్ ఎంజిఎం మార్చురీకి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మాసాగర్ పోలీసులు తెలిపారు.

## బిజెపి పాలనలో దేశం అస్తవ్యస్తం

- 15న రెజ్లర్లకు మద్దతుగా 'చలో జంతర్ మంతర్'
- ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం

**హైదరాబాద్, జూన్ 9,** ప్రభాతవార్త: బిజెపి పాలనలో దేశం అస్తవ్యస్తంగా తయారైందని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెలకాంతం విమర్శించారు. రాజ్యాంగబద్ద సంస్థలన్నింటినీ మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తమ సొంత సంస్థల్లా వాడుకుంటూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తుందని దుయ్యబట్టారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి ప్రభుత్వ వైఫల్యాలపై గజ్జెలకాంతం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తున్న రెజ్లర్ల పట్ల బిజెపి ప్రభుత్వ తీరు ఘోరమన్నారు. నిత్యం రాముడు పేరు వాడుకునే బిజెపి నేతలు రావణుడు లాంటి బ్రిజ్‌భూషణ్‌ను ఎందుకు శిక్షించడం లేదని నిలదీశారు. వీటిన్నింటి నేపథ్యంలో బిజెపి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటానికి ప్రజాసంఘాల జేఏసీ ముందుంటుందని ఇందులో భాగంగానే ఈనెల 15న రెజ్లర్లకు మద్దతుగా ఛలో జంతర్‌మంతర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**సెప్టెంబర్‌లో కెసిఆర్‌కు అభినందన సభ**

రాష్ట్రంలోని అన్ని కులాల వారికి చేయూతనందిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సెప్టెంబర్ 9న కరీంనగర్‌లో లక్షమందితో అభినందన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలిచే కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళితబంధు లాంటి అద్భుతమైన పథకాలు తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదం చేస్తున్నందునే భారీ స్థాయిలో సభను నిర్వహిస్తున్నట్లు కాంతం పేర్కొన్నారు. ఓయూ జేఏసీ నేత సంజీవ్‌నాయక్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేరుసంఘం అధ్యక్షులు మాధవ్,కోలా జనార్ధన్, గుంటి మంజుల , ముఖేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం తదితరులు

## కొత్త మెడికల్ కళాశాలలకు అనుమతి ఇవ్వడం హర్షణీయం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రానికి 12 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం అనుమతి ఇవ్వడం హర్షణీయం అని, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం సంతోషంగా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడికి, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుక్ మాండవీయకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిరద్శనం అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం విషయంలో కేంద్ర ప్రత్యేక నిధులు ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోయినా తెలంగాణ ప్రజల పట్ల మోడికి ఉన్న అభిమానంతో తెలంగాణ అభివృద్ధికిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు.

మెడికల్ కళాశాలల విషయంలో కేంద్ర సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం అబద్ధం అన్నారు. కేంద్రం నిధులతో తెలంగాణలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసేందుకు సిద్దంగా ఉన్నామని, ఈమేరకు దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ నాటి ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ స్వయంగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిని స్పందించలేదన్నారు. ఈ విషయంలో సైంధవుడిలా అడ్డుకున్న కెసిఆర్ తిరిగి కేంద్రం సహకరించడం లేదనడం సిగ్గు చేటు అన్నారు.

## తెలంగాణ సాహిత్య దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### కవులు, కళాకారులకు సమున్నత స్థానం కల్పిస్తున్న ప్రభుత్వం

**వనపర్తి ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త:** జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవాలు వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం సమీకృత కార్యాలయాల సముదాయం స్టేట్ ఛాంబర్‌లో సాహిత్య దినోత్సవం వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. కవులు కళాకారులకు సమున్నత సహకారం అందిస్తు వారి సేవలను గుర్తించడం జరిగిందన్నారు. అందువల్ల సాహిత్య దినోత్సవ వేడుకలు ఇంతకు ముందు అనుకున్నట్లు నూతన ఆడిటోరియంలో కాకుండా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయాన్నే 9:30 గంటలకు బతుకమ్మలు, కోలాటం, డప్పు వాయిద్యాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభం అయి 10 గంటలకు కవి సమ్మేళనం ఉంటుందన్నారు. మధ్య మధ్యలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలన్నారు. అన్ని ఏరానపట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ... సాహిత్య దినోత్సవం నిర్వహణకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి సాహిత్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాహిత్య అభిమానులు, కవులు, కళాకారులుసాహిత్య దినోత్సవం రోజున సమీకృత కార్యాలయాల సముదాయానికి విచ్చేసి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, డా.కె.వీరయ్య, బైరోజు చంద్రశేఖర్, నాగవరం బలరాం, అమరనాథ్, వాకిటి శ్రీధర్, పోతుల రాము, డిఇఒ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మచ్చ ప్రభాకర్‌రావు, కమర్తపు మురళి తదితరులు

## 'చేనేత బంధు' ప్రకటించి ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలి

### తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** చేనేత వృత్తిలో బతుకుబండిని భారంగా లాగిస్తున్న వారికి -చేనేత వృత్తిని కోల్పోవడం వల్ల ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలను ఎన్నుకుని జీవన పోరాటం చేస్తున్న చేనేత కుటుంబాలకు చేనేత బంధు ప్రకటించి వారికి రూ.10లక్షల ఆర్థిక సాయం అందజేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్‌రావు సిఎం కెసిఆర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులకు గుర్తించి లక్షలాది రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించం హర్షణీయమన్నారు. సుమారు 30 లక్షల పద్మశాలీల జనాభాలో చేనేత కార్మికులు కేవలం ఐదుశాతం మందికి మాత్రమే వివిధ పథకాలు అందుతున్నాయని 95శాతం మందికి ఎలాంటి సాయం అందడం లేదన్నారు. ఇప్పటికైనా అర్హులైన వారిని గుర్తించి పథకాలు అందించాలని కోరారు.

ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 260 చేనేత సహకార సంఘాలు ఉన్నాయని, వీరిని గుర్తించి సాయం అందించాలన్నారు. సహకార సంఘాలకు ప్రొడక్షన్ ప్రోగ్రాం నిర్ణయించడం ద్వారా వారికి భరోసా చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంఘం మీడియా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, భారత చేనేత విభాగం అధ్యక్షులు దుస్స యాదగిరి, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీ విద్యార్థుల మార్కుల విధానంలో మార్పులు

### ఇకపై పరీక్షల్లో వచ్చిన మార్కులతోనే పాస్ కాదు

### వాటితోపాటు అసెస్‌మెంట్ ఆధారంగా తుది ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీ విద్యార్థులకు ఇకపై పరీక్షల్లో వచ్చిన మార్కులతోనే ఫైనల్ రిజల్ట్‌ను ఇవ్వరు. విద్యార్థులకు సంబంధించి అసెస్‌మెంట్ చేసిన తరువాత వారికి ఇచ్చే మార్కులను కలుపుకొని ఫైనల్ రిజల్ట్స్‌ను ప్రకటిస్తారు. ఈ విధానాన్ని ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం జరిగిన వీసీల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాష్ట్రంలోని సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న విశ్వవిద్యాలయాల ఉపకులపతులతోపాటు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ) ప్రతినిధులతో ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్య శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్‌తోపాటు వీసీలు ప్రొఫెసర్ డి రవీందర్, సీహెచ్ గోపాల్‌రెడ్డి, రమేష్ కుమార్, మల్లేషం, రవీందర్ గుప్తా, విజ్జులత, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఐఎస్‌బీ వారు ఉన్నత విద్య యొక్క అసెస్‌మెంట్ ఎవాల్యుయేషన్ సిస్టమ్‌పై అధ్యయనం చేసి ఇచ్చిన నివేదికను సమావేశంలో చర్చించి వీసీలు చెప్పిన సూచనలు, సలహాలతో కలిపి ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో సెక్టర్ స్కిల్ కోర్సులను ఎక్కువ మంది విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. అందుగకుగాను ఎక్కువ డిగ్రీ కాలేజీల్లో ఈ కోర్సును ఈ ఏడాది నుంచే అమలు చేయనున్నట్టు తెలి పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి బీఎస్సీ(హానర్స్) కంప్యూటర్‌సైన్స్ కోర్సును కూడా ప్రారంభించడానికి కావల్సిన విధి విధానాలను రూపొందించడం జరిగిందని తెలిపారు.

డిగ్రీ చదివే ప్రతి విద్యార్థికి వ్యాల్యూ అడిషన్‌లో భాగంగా 4 క్రెడిట్ల సైబర్ సెక్యూరిటీ కోర్సును ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుపుకుంటున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా ఉన్నత విద్య తరపున కూడా ఈనెల 20న నిర్వహించే చదువుల సండుగను అత్యంత వైభవంగా జరపాలని సూచించారు.

# ముగిసిన టీమిండియా తొలి ఇన్నింగ్స్

## 296 పరుగులకు ఆలౌట్




**లండన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్ పోరాటం ముగిసింది. ఐదు వికెట్ల నష్టానికి 151 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మూడోరోజు ఆటను కొనసాగించిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 296 పరుగులకే కుప్పకూలింది. అజింక్యా రహానె 129 బంతుల్లో 11 ఫోర్లు సిక్స్‌తో 89 పరుగులుచేసాడు. శార్దూల్ ఠాకూర్ 109 బంతుల్లో ఆరుఫోర్లతో 51పరుగులుచేసిఅర్ధసెంచరీలతో జట్టును ఆదుకోగా రవీంద్రజడేజా 51 బంతుల్లో ఏడుఫోర్లు, సిక్స్‌తో 48 విలువైన పరుగులుచేసాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో ప్యాట్‌కమిన్స్ మూడు వికెట్లు తీయగా మిచెల్‌స్టార్క్, స్కాట్ బోలాండ్, కామెరూన్‌గ్రీన్ రెండేసి వికెట్లుతీసాడు. నాథన్ లయన్ ఒక వికెట్‌తీసాడు. మూడో రోజు ఆట రెండో బంతికే ఓవర్‌నైట్ బ్యాటర్‌కెఎస్‌భరత్ ఐదు పరుగుకే ఔట్ అయ్యాడు. బోలాండ్ వేసిన బంతికి భరత్‌క్రీజులో నిలబడలేక క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.

అనంతరం క్రీజులోకి వచ్చిన శార్దూల్‌ఠాకూర్‌తోకలిసి అజింక్యా రహానె ఇన్నింగ్స్ ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో ఆతను 92 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేసు కున్నాడు. రో ఎండ్‌లో శార్దూల్‌ఠాకూర్ కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో టీమిండియా 260/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కువెళ్లింది. రెండో సెషన్‌ప్రారంభంలోనే రహానెను కామెరూన్‌గ్రీన్ స్టన్నింగ్ క్యాచ్‌సాయంతో కమిన్స్ పెవిలియన్‌కు చేర్చాడు. దాంతో ఏడో వికెట్‌కు నమోదయిన 109 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత క్రీజులోకి వచ్చిన ఉమేస్ యాదవ్‌ను ఐదు పరుగులతోనే కమిన్స్ బౌల్డ్‌చేయగా మహ్మద్ షమీ సాయంతో శార్దూల్‌ఠాకూర్ 108 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు.




## టీమిండియా ఆపద్బాంధవుడు రహానె

**లండన్:** టీమిండియా స్టార్ అజింక్యా రహానె టెస్టు పునరాగమనం ఘనంగా చాటాడు. సుమారు 512 రోజుల తర్వాత నేరుగా డబ్ల్యుటిసి ఫైనల్‌ద్వారా టెస్టు ఆడుతున్న రహానె అద్భుత ఇన్నింగ్స్‌తో మెరిసాడు. ఆస్ట్రేలియాతో డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా కష్టకాలం ఎదుర్కొంటున్న సమయంలో రహానె ఆపద్భాందవుడి పాత్రపోషిస్తూ సూపర్‌ఫిఫ్టీతో మెరిసాడు. ఆసీస్ పేసర్ల ధాటికి బ్యాటింగ్‌చేయడానికి ప్రతికూలంగా ఉన్న పరిస్థితుల్లో రహానె 92 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్‌సాధించాడు. రహానె టెస్టు కెరీర్‌లో ఇది 26వ అర్ధశతకం. ఈక్రమంలోనే అజింక్యా రహానె టీమిండియా తరపున డబ్ల్యుటిసి ఫైనల్‌లో అర్ధసెంచరీ నమోదుచేసిన తొలి ఆటగాడిగానిలిచాడు. 2021లో టీమిండియా కివీస్‌తో తొలి డబ్ల్యుటిసి ఫైనల్ ఆడినప్పటికీ ఆ మ్యాచ్‌లో ఒక్కభారత్ బ్యాటర్‌కూడా అర్ధసెంచరీ అందుకోలేకపోయాడు. అప్పటి మ్యాచ్‌లోనూ రహానె 49 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలవడం విశేషం. తాజాగా ఆసీస్‌తో జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లోనూ టీమిండియా బ్యాటింగ్ లైనప్ కుదేలయినా రహానె ఒక్కడే ఒంటరిపోరాటంచేస్తూ టీమిండియాకు రక్షణగా నిలిచాడు. ఐపిఎల్‌లో సిఎస్కేతరపున మంచి ప్రదర్శనతో ఆకట్టుకున్న రహానె అదే ఫామ్‌ను ఇక్కడా కంటిన్యూచేస్తున్నాడు. టి20ల్లో తన వేగవంతమైన ఆటతో అలరించిన రహానె టెస్టులకు వచ్చేసరికి తనలోని టెస్టు స్పెషలిస్టును బైటికి తీసాడు. అలాగే టెస్ట్ మ్యాచ్‌ల్లో ఐదువేల పరుగులుతీసిన క్రికెటర్‌గా అజింక్యా రికార్డుసాధించాడు. తన కెరీర్‌లో 83వ టెస్టు ఆడుతున్న రహానె 49.70 సగటుతో 5020 పరుగులుచేసాడు. ఈ ఘనతసాధించిన 13వ భారత క్రికెటర్ అజింక్య రహానె.టెస్టుల్లో 12 సెంచరీలు చేయగా సెంచరీచేసిన ఏ టెస్టులోనూ భారత్ ఓడిపోలేదని తెలుస్తోంది.

## లబుషేన్ మత్తు వదిలించిన సిరాజ్



**లండన్:** టీమిండియా, ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో లబుషేన్‌కు నిద్రమత్తు వదిలించాడు మన పేసర్ మహ్మద్‌సిరాజ్. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌కు 173 పరుగులు ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లోనే ఫీల్డింగ్‌చేసి అలిసిపోయిన లబుషేన్ డ్రెస్సింగ్‌రూమ్‌లో కునుకు తీసాడు. కూర్చున్న కుర్చీలోనే రిలాక్స్ అయ్యాడు. కళ్లుమూసుకు పోతుండటంతో చిన్నకునుకు తీసాడు. కానీ సిరాజ్ లబుషేన్ మత్తును వదిలించాడు. మైదానంలో సిరాజ్ డేవిడ్ వార్నర్‌ను ఔట్‌చేసాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్ సిరాజ్ వేసాడు. ఆ ఓవర్‌మూడో బంతిని వార్నర్ ఫ్లిక్‌చేసే క్రమంలో బ్యాట్ ఎడ్జ్ తాకి కీపర్‌భరత్‌చేతుల్లోపడింది. నిద్రకళ్లతోనే చూసిన లబుషేన్ వార్నర్ ఔట్ అయ్యాడని తెలియ గానే ఉలిక్కిపడి లేచాడు. మంచిగా రెస్టుతీసుకుందామనుకుంటే సిరాజ్ మొత్తం మత్తు వదిలించాడు. వార్నర్ తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్ నిద్రమత్తును సిరాజ్ తన బౌలింగ్‌తో పూర్తిగా వదిలించాడు. అదే ఓవర్‌లో ఐదో బంతిని సిరాజ్ బౌన్సర్ వేసాడు. లబుషేన్ ఫ్రంట్‌ఫుట్ వచ్చి షాట్ ఆడే క్రమంలో విఫలం అయ్యాడు. అంతే బంతి వేగంగావచ్చి వేలుకు బలంగాతాకింది. ఆదెబ్బకు బ్యాట్ వదిలేసి లబుషేన్ నొప్పితో విలవిల్లాడాడు. కొన్ని సెకన్లముందు ఉన్న నిద్రమత్తును సిరాజ్‌పూర్తిగా వదిలించాడని నెటిజన్లు జోకులు పేల్చారు.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో ఫైనల్‌కు ముకోవా



పారిస్: చెక్‌రిపబ్లిక్‌కు చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారిణి కరోలినా ముకోవా ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఫైనల్‌లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ తొలతి సెమీఫైనల్‌లో ప్రపంచ 43వ ర్యాంకర్ ముకోవా 7-6(7-5),6-7(5/7),7-5 స్కోరుతో ప్రపంచ రెండో ర్యాంకర్ రెండో సీడ్ బెలారస్ క్రీడాకారిని సబలెంకాపై సంచలన విజయం సాధించింది. తన కెరీర్‌లో 17వ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతునన 26 ఏళ్ల ముకోవా తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఫైనల్ బెర్త్‌ను ఖరారుచేసుకుంది. సబలెంకాతో మూడు గంటల 13 నిమిషాలపాటు సెమీఫైనల్ పోరులో నిర్ణాయక మూడోసెట్‌లో ముకోవా 2-5 స్కోరువద్ద తన సీరిస్‌లో 30-40 పాయింట్లవద్ద ఓటమి ముంగిట నిలతిచింది. ఈ కీలక తరుణంలో ముకోవా ఫోర్‌హ్యాండ్ విన్నర్‌తో 40-40తో సమం చేసింది. అనంతరం సబలెంకా రెండు అనవసర తప్పిదాలుచేయడంతోముకోవా తన సర్వీస్‌ను నిలబెట్టుకుంది. అనంతరం సబలెంకా తన సర్వీస్‌ను బ్రేక్‌చేసింది. ముకోవా తన సర్వీస్‌ను కాపాడుకు 5-5 స్కోరుతో సమంచేసింది. 11వ గేమ్‌లో సబలెంకా సర్వీస్‌ను మళ్లీబ్రేక్‌చేసిన ముకోవా 12వ గేమ్‌లో తన సర్వీస్‌ను నిలబెట్టుకుని సెట్‌తోపాటు చిరస్మరణీయ విజయం దక్కించుకుంది. రెండో సెమీఫైనల్‌లో డిఫెండింగ్ చాంపియన్ టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్‌తో, 14వ సీడ్‌బీత్రిజ్ హదాద్‌మయా బ్రెజిల్‌క్రీడాకాటిణిపై గెలిచి మూడోసారి ఫైనల్‌లోకి ప్రవేశించింది. 2020, 2022లలో విజేతగా నిలిచిన స్వియాటెక్ శనివారం జరిగే ఫైనల్‌లోముకోవాతో తలపడుతుంది.



## ఇంటివాడైన యువపేసర్ ప్రసిద్‌కృష్ణ

**బెంగళూరు:** టీమిండియా యువపేసర్ ప్రసిద్‌కృష్ణ ఇంటివాడయ్యాడు. ఇరుకుటుంబాల సభ్యులు, పరిమితఅతిథుల మధ్య దక్షిణాది సాంప్రదాయం ప్రకారం వివాహంచేసుకున్నాడు. తన స్నేహితురాలు రచనాకృష్ణను ప్రసిద్ వివాహంచేసుకున్నాడు. ఇటీవలే హల్దీ వేడుకను ఈ జంట ఘనంగా జరుపుకుంది. ప్రసిద్ భార్య పేరు రచనాకృష్ణ. ఈమె సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్‌మేనేజర్‌గా అమెరికాలోపనిచేస్తున్నట్లు సమాచారం. ఈ వివాహ వేడుకకు పలువురు భారత క్రికెటర్లు హాజరయ్యారు. జస్ప్రీత్‌బుమ్రా, శ్రేయస్ అయ్యర్, మయాంక్ అగర్వాల్, కృష్ణప్పగౌతమ్‌సహా పలువురు ఆటగాళ్లు ప్రసిద్‌పెళ్లికి హాజరయ్యారు. కర్ణాటకకు చెందిన 27 ఏళ్ల ప్రసిద్‌కృష్ణ. 2021లో టీమిండియా తరపున వన్డేల్లో అరంగేట్రంచేసాడు. ఇప్పటివరకూ 14 మ్యాచ్‌లు ఆడి 5.32 సగటుతో 25 వికెట్లు తీసాడు. దేశవాళీ సీజన్లఓ అద్భుత ప్రదర్శన చూపించిన ఈపేసర్ ఐపిఎల్‌లోనూ రాణించాడు. 2018లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ తరపున లీగ్‌లోకి అడుగుపెట్టాడు. ముంబయి ఇండియన్స్‌తోజరిగిన ఆ మ్యాచ్‌లో నాలుగుఓవర్లువేసి వికెట్‌లు ఏమీ తీయకుండా 39 పరుగులు ఇచ్చాడు. ఐపిఎల్‌లోప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఐపిఎల్ 2023 సీజన్‌కు గాయం కారణంగా దూరం అయ్యాడు. ఐపిఎల్‌లోమొత్తంగా 51 మ్యాచ్‌లాడిన ప్రసిద్ 49 వికెట్లు తీసాడు.

## ఐసిసి టోర్నీల్లో భారత్‌కు లోపించిన ధైర్యం: హర్భజన్‌సింగ్

**లండన్:** టీమిండియాలో ఐసిసి టోర్నీలను సాధించే ధైర్యం లోపించిందని టర్బోనేటర్ హర్భజన్‌సింగ్ అన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్స్‌కు నలుగురుపేసర్లతో బరిలోకి దిగడం కొంచెం ఎక్కువచేసినట్లయిందన్నాడు. నైపుణ్యం లేకపోవడం అనేప్రశ్నేలేదు. ఎన్నికీలక మ్యాచ్‌లు ఆడితే అంతగా మెరుగవుతారు. ఈ పెద్దమ్యాచ్‌ల్లో మరింత స్వేచ్ఛగా ఆడాలని భావిస్తున్నా. భారత్‌జట్టు ఒత్తిడికి గురైందని, పలితం కోసం ఆలోచించకుండా మన ఆటగాళ్లు స్వేచ్ఛగా ఆడాలని సూచించాడు. ప్రస్తుతం హర్భజన్ డబ్ల్యుటిసి ఫైనల్స్‌లో వాఖ్యాతగా ఉన్నాడు. 2013 తర్వాత ఐసిసిట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌ల్లో విజయం అందుకోలేకపోతున్న భారత్ ఈమ్యాచ్‌లో మొదటినుంచే రక్షణలో పడింది. అత్యంత నాణ్యమైన పేసర్లధాటికి భారత్ టాపార్డర్ కుప్పకూలడంతో మ్యాచ్‌పై ఆసీస్‌కు బలమైన పట్టు లభించింది. ఆస్ట్రేలియాకు 469 పరుగులభారీ స్కోరు ఇచ్చిన భారత్ అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో రెండోరోజు ఆట చివరికి 151/5తోనే నిలిచింది. టాపార్డర్ వైఫల్యంతో ఒకదశలో పీకల్లోతు కష్టాల్లోపట్ట జట్టును జడేజా రహానె,శార్థూల్ ఠాకూర్‌లు ఆదుకున్నారు.

# టాప్ ఎగ్జిక్యూటివ్‌ల జీతాల పెంపు

**ముంబై, జూన్ 9:** దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీల్లో పనిచేస్తున్న అనేక మంది ఉద్యోగులు జీతాల పెంపు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దిగ్గజ సంస్థ టిసిఎస్ కంపెనీలోని టాప్ ఎగ్జిక్యూటివ్‌ల కోసం జీతం స్కేల్ వివరాలను స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. ఒకపక్క ఐటి కంపెనీలకు కీలకమైన అమెరికా, యూరప్ మార్కెట్లలోని ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్న తరుణంలో ఈ సంవత్సరం జీతాల పెంపులు సాధారణం కంటే తక్కువగా ఉండొచ్చని పరిశ్రమ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే మరోపక్క కంపెనీలో పెద్ద స్థానాల్లో పనిచేసే ఉద్యోగులకు మాత్రం టిసిఎస్ యాజమాన్యం వేతనాలను భారీగా పెంచిందని వెల్లడైంది. ఇన్ఫోసిస్ ఇటీవల విడుదల చేసిన వార్షిక నివేదికలో ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పారిఖ్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో తన వార్షిక వేతనాన్ని 21శాతం తగ్గించి రూ.56.4 కోట్లకు తగ్గించారు. 2022 ఆర్థిక సంవత్సరంలో సలీల్ పారిఖ్ 71 కోట్ల రూపాయల వేతనం పొందడం విశేషం. ఇటీవల టిసిఎస్ మాజీ సిఇఒ రాజేష్ గోపీనాథన్ మార్చి మధ్యలో తన రాజీనామాను ప్రకటించారు. ఆయన స్థానంలో కె కార్తివాసన్ జూన్ 1 నుంచి బాధ్యతలు చేపట్టారు. అయితే గత సిఇఒ రాజేష్ గోపీనాథన్ 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.30 కోట్ల వేతనాన్ని అందుకున్నారు. ఇది అంతకు ముందు యేడాది జీతం రూ.25.76 కోట్లతో పోలిస్తే దాదాపు 13 శాతం అధికం. గోపీనాథన్ జీతం రూ.1.73 కోట్లు, అలవెన్సులు ఇతరాలు రూ.2.43 కోట్లు, కమీషన్ రూపంలో దాదాపు రూ.25 కోట్లను అందుకున్నారు. వీటన్నింటితో కలిపి వార్షిక వేతనం రూ.30 కోట్ల ప్యాకేజీని పొందారు. అలాగే టిసిఎస్‌కు ఎన్ గణపతి సుబ్రమణ్యం 2023లో రూ.24 కోట్లను జీతంగా పొందుతున్నారు. ఇది గతంలో ఆయన పొందిన వేతనం కంటే ఎక్కువ కాగా దీనిని దాదాపు 19.50 కోట్లను కమిషన్ రూపంలో అందుకుంటున్నారు. 2017లో రాజేష్ గోపీనాథన్ వేతనం కేవలం రూ.13.37కోట్లు మాత్రమే. చివరిగా ఆయన 120 శాతం అధిక వేతనాన్ని పొందారు.




## నిధుల కోసం ఎస్‌బిఐ మెగా వేట..

**న్యూఢిల్లీ, జూన్ 9:** గత యేడాదిగా రిజర్వ్ బ్యాంకు దేశంలో వడ్డీ రేట్లను పెంచడం బ్యాంకులకు కొంత మేర ఇబ్బందులను కలిగిస్తోంది. ఈ చర్య వారి వద్ద ఉండే లిక్విడిటీని దెబ్బతీసింది. ఈ క్రమంలో అనేక బ్యాంకులు తమ మూల ధన అవసరాల కోసం నిధుల వేటలోపడ్డాయి. అప్రమత్తమైన దేశీయ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు తన అవసరాల కోసం నిధుల సమీకరణకు ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలో 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో డెట్ ఇన్‌స్ట్రుమెంట్ల జారీ ద్వారా రూ.50వేల కోట్ల వరకు నిధుల సమీకరించాలని నిర్ణయించింది. తాజాగా బ్యాంకు బోర్డ్ కూడా ఇందుకు ఆమోదం తెలిపింది. అయితే ఇవి భారత ప్రభుత్వ ఆమోదానికి లోబడి ఉంటుందని స్టాక్ ఎక్ఛేంజీకి అందించిన వివరాల్లో వెల్లడించింది. శుక్రవారం ఎస్‌బిఐ స్టాక్ ఎన్ఎస్ఇలో 1.69 శాతం తగ్గి రూ.578.55 వద్ద ట్రేడవుతోంది. గత నెలలో దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ రుణదాత అయిన ఎస్‌బిఐ తన విదేశీ వ్యాపార వృద్ధికి నిధులు సమకూర్చడానికి 10 బిలియన్ డాలర్ల గ్లోబల్ మీడియం నోట్ ప్రోగ్రామ్ కింద 750 మిలియన్ డాలర్లను సేకరించింది. గ్లోబల్ ఇన్వెస్టర్ల నుంచి గాంధీనగర్ లోని ఐఎన్ఎక్స్ గ్లోబల్ సెక్యూరిటీస్ మార్కెట్ (జిఎస్ఎం), జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి) వద్ద ఈ ఫండ్ సేకరించబడింది. ఆఫ్‌షోర్ వ్యాపార వృద్ధికి నిధులు సమకూర్చడానికి ఎస్‌బిఐ తన లండన్ బ్రాంచ్ ద్వారా బాండ్‌లను జారీ చేసింది. ఇది ఇండియాలోని అతిపెద్ద బ్యాంకుపై బలమైన పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ప్రదర్శించింది. ఇది ఈ యేడాది చేపట్టే విదేశీ కరెన్సీ బాండ్ జారీకి బలమైన పైప్‌లైన్‌కు మార్గం సుగమం చేస్తుందని బ్యాంకు భావిస్తోంది.




## విడుదలకు రెడీ అవుతున్న మారుతి 'ఎంపివి'

**ముంబై, జూన్ 9:** రోజు రోజుకి దేశీయ మార్కెట్లో విడుదలవుతున్న కొత్త వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇటీవల జిమ్నీ ఆఫ్-రోడర్ విడుదల చేసిన మారుతి సుజుకి వచ్చే నెలలో మరో ఎంపివి విడుదల చేయడానికి సన్నద్ధమవుతోంది. మారుతి సుజుకి 2023 జులై 5న విడుదల చేయనున్న సరికొత్త ఎంపివి పేరు 'ఎంగేజ్'. ఇది ఇప్పటికే ప్రజాదరణ పొందుతున్న టయోటా ఇన్నోవా హైక్రాస్ మాదిరిగానే తప్పకుండా మంచి అమ్మకాలు పొందే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇది జులై చివరి నాటికి నెక్సా డీలర్‌షిప్‌ల ద్వారా అమ్మకానికి రానున్నట్లు తెలిసింది. మారుతి సుజుకి విడుదల చేయనున్న ఎంగేజ్ భిన్నమైన డిజైన్ కలిగి చూడగానే ఆకర్శించే విధంగా ఉంటుంది. ఈ ఎంపివి ముందు భాగంలో హానీ కూంబ్ మెష్ గ్రిల్, గ్రిల్ మధ్యలో క్రోమ్ బార్‌లు, ఇరువైపులా హెడ్‌ల్యాంప్‌లు ఉండనున్నాయి. ఫ్రంట్ బంపర్ ట్వీక్‌చేసిన విధంగా కనిపిస్తుంది. స్కిడ్ ప్లేట్ మాదిరిగా కనిపించేలా చేయడానికి ఫాక్స్ బ్రష్ అల్యూమినియం ఫినిషింగ్ పొందుతుంది. కంపెనీ దీనికి సంబంధించిన చాలా వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. మారుతి సుజుకి కొత్త ఎంపివి టిఎన్‌జిఎ-సి ఆర్కిటెక్చర్ ఆధారంగా తయారవుతుంది. కావున ఇన్నోవా హైక్రాస్‌లో కనిపించే నాచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ అండ్ స్ట్రాంగ్-హైబ్రిడ్ పెట్రోల్ ఇంజిన్‌లు ఇందులో ఉండే అవకాశం ఉంటుంది. పెర్ఫామెన్స్ కూడా ఉత్తమంగా ఉంటుందని భావిస్తున్నాం.



# యూరోజోన్‌లో మాంద్యం..


## వాణిజ్యం

**యూరోజోన్, జూన్ 9:** మొన్నటి వరకు అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను వణికించగా, ఇప్పుడు ఐరోపా వల్ల ఆందోళనలు మొదలయ్యాయి. తాజాగా యూరోపియన్ జోన్‌లోని 20 దేశాలు మాంద్యంలోకి జారుకున్నాయి. ఐరోపా ఆర్థిక వ్యవస్థ జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో దాదాపు 0.1శాతం క్షీణించటం ఇప్పుడు ప్రపంచ దేశాలను కుదిపేస్తోంది. ఇదే సమయంలో అక్కడ ద్రవ్యోల్బణం కారణంగా పెరుగుతున్న ధరలతో ప్రజలు తన డబ్బు ఖర్చు చేయడాన్ని తగ్గించారని తెలుస్తోంది. ఇది రానున్న కాలంలో మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. వరుసగా రెండో త్రైమాసికంలో ఆర్థిక తిరోగమనం ఇబ్బందులను సూచిస్తోందని వారు అంటున్నారు. ప్రధానంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ప్రపంచ బ్యాంకింగ్ సంక్షోభం, భారీగా పెరిగిన ద్రవ్యోల్బణం, పెరిగిన ఇంధన వ్యయాలు వంటి అంశాలు యూరోపియన్ దేశాలకు అతిపెద్ద సవాళ్లను తెచ్చిపెట్టాయి. ఇవి వారి ఆర్థిక వ్యవస్థను భారీగా దెబ్బతీస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, యూరోపియన్ దేశ్శాల మాంద్యం ప్రభావం భారత్‌పై కూడా ఉండడం. యూరోజోన్‌లో డిమాండ్ తగ్గితే దేశ ఎగుమతులు కూడా తగ్గుతాయి. దీని ప్రభావం ఉపాధి కల్పనపై కూడా కనిపిస్తుంది. యూరోపియన్ మాంద్యం వల్ల దేశంలోని కాన్పూర్ లెదర్ ఉత్పత్తులకు డిమాండ్ రెండు నెలలుగా దాదాపు 25శాతం పడిపోయింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.7వేల కోట్ల విలువైన లెదర్ ఎగుమతులు జరిగాయి. ఇదే క్రమంలో ఇంజినీరింగ్, ప్లాస్టిక్, టెక్స్‌టైల్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు కూడా 20శాతం మేర క్షీణించాయి. అలాగే మీరట్ నుంచి ఎగుమతయ్యే చేనేత, హస్తకళ మరియు క్రీడా వస్తువుల ఎగుమతులు 25-30శాతం మేర ప్రభావితమ య్యాయి. అలాగే సహరాన్ పూర్ చెక్క బొమ్మల వ్యాపారం 25శాతం, మొరాబాద్ హస్తకళల వ్యాపారం 30 శాతం, ఆగ్రా రాతి హస్తకళల వ్యాపారం 30శాతం, జార్ఖండ్ నుంచి జరిగే వస్త్ర పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతి 5-8శాతం మేర ప్రభావితం అయ్యాయి. వీటన్నింటితో పాటు ప్రధానంగా భారత ఐటి పరిశ్రమ ఎక్కువ శాతం ఎగుమతులను యూరోపియన్ మార్కెట్లకు అందిస్తుంది. ఐటి ఎగుమతుల్లో 90శాతం అమెరికా, యూరప్ దేశాలకు ఉన్నందున ఇప్పుడు అక్కడి ఆర్థిక వ్యవస్థలు దిగజారడం ఇక్కడి వారిని ఆందోళనలకు గురిచేస్తోంది. ఇప్పటికే గడ్డుకాలం ఎదుర్కొంటున్న టెక్కీలు రానున్న కాలంలో మరిన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుందని అంచనాలు చెబుతున్నాయి.




## వారాంతంలో స్టాక్ సూచీలకు నష్టాలే

**ముంబై, జూన్ 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య మార్కెట్లు లాభాలతో ప్రారంభమయ్యాయి. కానీ కాసేపటికే ఊగిసలాట ధోరణిలోకి జారుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు ఎక్కువవడంతో పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 223.01 పాయింట్లు క్షీణించి 62,625.63 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 71.15 పాయింట్లు నష్టపోయి 18,563.40 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎల్అండ్‌టి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్‌సిమెంట్స్, టాటామోటార్స్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. టాటాస్టీల్, ఎస్‌బిఐ, హిందుస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్,ఐటిసి, ఏసియన్‌పెయింట్స్, టిసిఎస్, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు క్షీణించాయి. తమిళనాడులో కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు గ్రీన్‌ల్యామ్ ప్రకటించింది. పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకుంటే ఇక్కడ యేటా రూ.400కోట్ల ఆదాయం సమకూరుతుందని పేర్కొంది. కంపెనీ షేరు శుక్రవారం 20శాతం పెరిగి రూ.482.45 వద్ద నిలిచింది.



## రిటర్న్ టు ఆఫీస్.. గూగుల్ వార్నింగ్

**న్యూఢిల్లీ, జూన్ 9:** వారానికి మూడు రోజులు ఆఫీసులకు వచ్చి తీరాల్సిందే అంటూ సెర్చ్ఇంజన్ దిగ్గజం గూగుల్ ఉద్యోగులకు ఆదేశాలు జారీచేసిన విషయం విదితమే. అయితే ఈ ఆదేశాల పట్ల ఉద్యోగులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఉద్యోగులు ఒక ప్రకటన విడుదల చేశారు. రాత్రికి రాత్రే ఉద్యోగుల పనితీరు వృత్తి నైపుణ్యాన్ని అవమానపరిచేలా అస్పష్టమైన అటెండెన్స్ ట్రాకింగ్ పద్ధతులకు అనుకూలంగా మారిపోవడం విచారకరం అంటూ గూగుల్ ఉద్యోగి క్రిస్ ష్మిత్ పేర్కొన్నారు. గూగుల్ మాతృ సంస్థ అల్ఫాబెట్‌కు చెందిన కొంతమంది కాంట్రాక్ట్, ప్రత్యక్ష ఉద్యోగుల తరపున ఆయన ఈ ప్రకటన జారీచేశారు. వారానికి కనీసం మూడు రోజులు ఆఫీసులో భౌతికంగా హాజరయ్యేలా మార్చిలో గూగుల్ తన హైబ్రిడ్ వర్క్ పాలసీకి అప్‌డేట్ చేసింది. తాజాగా వారానికి మూడు రోజులు ఆఫీస్‌కు రాకుంటే చర్యలు తప్పవని గూగుల్ ఇటీవల ఉద్యోగులకు గూగుల్ హెచ్చరించింది. అంతే కాకుండా రిటన్ టూ ఆఫీస్ పాలసీకి విరుద్ధంగా వ్యవహరించే ఉద్యోగులకు పేలవమైన పెర్ఫామెన్స్ రివ్యూ ఇవ్వనున్నామని, హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అనుసరించని ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని అల్టిమేటం జారీ చేసింది.




## 2వేల నోట్ల మార్పిడికి గడువు పెంచలేం..

**ముంబై, జూన్ 9:** రూ.2వేల నోట్లపై ఆర్‌బిఐ మరోసారి కీలక ప్రకటన చేసింది. 50 శాతం రూ.2వేల నోట్లు వెనక్కి వచ్చాయని తెలిపింది. 85శాతం డిపాజిట్ల రూపంలో, 15 శాతం క్యాష్ బదలీ రూపంలో వెనక్కి వచ్చాయని పేర్కొంది. మార్పిడికి గడువు పెంచే అవకాశాలు లేవని మరోసారి స్పష్టం చేసింది. కేవలం ఎన్ఆర్ఐలకు మాత్రమే వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా రెండు వేల రూపాయల నోట్లను మార్కెట్ చలామణీ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించాక, పింక్ నోట్ డిపాజిట్లు బ్యాంకులను ముంచెత్తాయి. మార్చుకోవడానికి ఈ యేడాది సెప్టెంబరు 30వ తేదీ వరకు ఆర్‌బిఐ గడువు ఇచ్చింది. అయితే ఇటీవల గడువు పెంచే అవకాశాలు ఉన్నాయని పలు మీడియా ఛానళ్లలో వార్తలు ప్రచురితం అవుతుండడంతో ఆర్‌బిఐ స్పందించి ఎట్టి పరిస్థితుల్లో గడువు పెంచే అవకాశం లేదని తేల్చి చెప్పింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14